

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 251 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం,డిసెంబర్, 13 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## అక్రమమని తెలిసి కూడా

# అనుమతులు ఎలా ఇస్తారు..?

### అధికారుల తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం..!



**హైదరాబాద్,డిసెంబర్,12 , తెలంగాణ పత్రిక :** అక్రమమని తెలిసి కూడా అనుమతులు ఇచ్చి.. ఆ తర్వాత అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేయడం ఏంటని తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటప్పు డు ఆఅనుమతులు ఇచ్చిన అధికారులే నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఇకపై అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో వాటికి అనుమతులు ఇచ్చిన అధికారుల ఆస్తులజప్తుకు ఆదేశించాల్సి ఉంటుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని మంగర్షి కుంట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలను తొలగించాలంటూ ఇరిగేషన్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులను సవాల్ చేస్తూ సచిన్ జైస్వాల్‌తో పాటు మరో ఇద్దరు హైకోర్టులో పిటిషన్ వేశారు.

ఈ పిటిషన్‌పై బుధవారం జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. అనుమతులు తీసుకుని నిర్మించుకున్న రేకుల ఇళ్లను కూల్చివేయడానికి ప్రయత్నిస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు.

ఈ మేరకు నీటిపారుదల శాఖ అధికారిఈనెల 4న గోడకు నోటీసులు అతికించినట్లు తెలిపారు. ఏడు రోజుల్లోగా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలను తొలగించాలని అందులో పేర్కొన్నారన్నారు. తమ నిర్మాణాల విషయంలో అధికారులు జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని న్యాయవాది కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. అనుమతులతో నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేస్తామంటే ఎలాగని నిలదీశారు. ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీ అధికారులు జీఓ 168 ప్రకారం అనుమతులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.

## 'వన్ నేషన్ - వన్ ఎలెక్షన్'కు

# కేంద్ర కేబినెట్ ఆమోదం

### మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం
### జమిలికి ఆమోదముద్ర వేసిన కేబినెట్



**న్యూఢిల్లీ,డిసెంబర్,12 :** జమిలి ఎన్నికల(వన్ నేషన్ - వన్ ఎలెక్షన్)కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జమిలికి ఆమోదముద్ర వేసింది. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. దేశంలో వేర్వేరుగా ఎన్నికలు జరుగుతుండటం... దేశ ప్రగతికి ఆటంకంగా పరిణమిస్తోందని ఎన్డీయే ప్రభుత్వం తొలి నుంచి వాదిస్తున్న సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో అత్యున్నత స్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 18,626 పేజీల నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసింది. తొలి దశలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని... ఆ తరువాత 100 రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది..



### రైతుకు బేడీలు వేసిన ఘటనను హైకోర్టు సుమోటోగా తీసుకోవాలి: కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్,12,తెలంగాణ పత్రిక :** లగచర్ల గిరిజన రైతుకు బేడీలు వేసిన ఘటనను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా తీసుకొని విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జైపూర్‌లో విందులు, వినోదాలతో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారని... ఇక్కడ రైతులకు బేడీలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల కేసులో నిందితుడు, రైతు ఈర్యా నాయక్‌ను ఛాతినొప్పి రావడంతో అతనిని సంగారెడ్డి జైలు నుంచి ఆసుపత్రికి తరలించారు. ఈ సమయంలో అతని చేతికి బేడీలు వేశారు.

ఈ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన రైతులు జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి నిజంగానే హృదయం ఉంటే, గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే రైతులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు బేడీలు వేయడమంటే రేవంత్ రెడ్డి క్రూరమనస్తత్వానికి నిదర్శనమన్నారు.

## సోరస్, అదానీ అంశాలపై పార్లమెంట్‌లో

# గందరగోళం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 :** లోక్‌సభలో గురువారం కూడా గందరగోళం నెలకొన్నది. సభ ప్రారంభమైన క్షణం నుంచి అధికార, విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. దీంతో సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత మరోసారి 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి లింకు ఉన్నట్లు బీజేపీ ఆరోపించగా, అదానీ అంశం పై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరు వైపుల సభ్యుల నినాదాలతో సభ హోరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తర్వాత.. జీరో అవర్‌లో ప్రతిష్టంభన మొదలైంది. ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బీజేపీకి లింకు లు ఉన్నట్లు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డు ల్లో చేర్చడం లేదని ప్రభుత్వం తెలిపింది. దీంతో విపక్ష సభ్యులు ఆందోళన ఉధృతం చేశారు. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్‌కు లింకులు ఉన్నట్లు బీజేపీ నేత నిశీకాంత్ దూబే ఆరోపించారు. ఇండియాను నిర్వీర్యం చేసేందుకు సోరస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తోం దని విమర్శించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## లగచర్ల రైతుకు బేడీపై

# సీఎం సీరియస్

**హైదరాబాద్,డిసెంబర్,12,తెలంగాణ పత్రిక :** లగచర్ల దాడి కేసులో నిందితుడు ఈర్యా నాయక్‌కు ఛాతీ నొప్పి రాగా... అతనిని జైలు నుంచి ఆసుపత్రికి తరలించే సమయంలో చేతికి బేడీలు వేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈర్యా నాయక్ సంగారెడ్డి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. జైల్లో వైద్య పరీక్షల సమయంలో అతనికి ఛాతిలో నొప్పి వచ్చింది. దీంతో అతనిని తొలుత సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ రైతుకు గుండెపోటు రావడంతో పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించారు. నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో అతనికి చికిత్స అందిస్తున్నారు. ఈర్యా నాయక్‌కు బేడీలు వేసి తీసుకుపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆరా తీశారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఈర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.



## కేసీఆర్ నాయకత్వంలోనే

# బయ్యారం ఉద్యమం

### అక్కడ పరిశ్రమను ఏర్పాటు చేస్తే స్థానికులకు ఉపాధి : ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,డిసెంబర్ 12 :** బయ్యా రం ఉక్కు-తెలంగాణ హక్కు అంటూ తెలంగాణ ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తున్నాం ఎమ్మెల్సీ కవిత అన్నారు. 2013లోనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కేసీఆర్ లేఖ రాశారని గుర్తుచేశారు. బయ్యారంలో లక్షా 41 వేలకు పైగా ఎకరాల్లో 300 మిలియన్ టన్నులకుపైగా ఐరన్ ఓర్ నిల్వలు ఉన్నాయని చెనప్పారు. ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు పెరుగుతాయి అన్నది కేసీఆర్ ఆలోచన అని తెలిపారు.



## రేవంత్ కు జర గుర్తు

# జేయుండ్రి..!!

- -సీఎంకి పొద్దుగాల చాయి ఇచ్చేవారు ఆయన హామీలను గుర్తు చేయండి
- -అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ మీ పక్షాన నిలబడుతాం
- -సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య న్యాయమంది
- -గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో బీఆర్ఎస్ ను గెలిపించుకుందాం
- -మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట, డిసెంబర్ 12:** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తా అన్నాడని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలో పాల్గొని, వారికి సంఘీభావం ప్రకటించిన సిద్దిపేట శాసన సభ్యులు హరీష్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గతంలో ప్రతివ క్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తా అన్నాడని, కెసిఆర్ ను అధికారం నుంచి దించడానికి ఒక గంట ఎక్స్ట్రా పని చేయాలని మిమ్మల్ని అడిగిన రేవంత్ రెడ్డి..అధికారం లోకి వచ్చిన నెలలో సెక్రటేరి యట్లో కూర్చొని చాయ్ తాగుతూ సమస్య పరిష్కరించుకుంటా మన్నావు కదా.. రేవంత్ రెడ్డి కి ఇంకా నెల కాలేదా..బీ ఆర్ ఎస్ ను గెలిపించుకుందామని అన్నారు. ఈనెల 16వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశం జరగనుంది. అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ మీ పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలదీస్తామని, సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.



## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### 236 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ - 93 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

**ముంబయి, డిసెంబర్,12 :** దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలను మూటకట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మన మార్కెట్లు ఒడిదుడుకులకు గురయ్యాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 236 పాయింట్లు నష్టపోయి 81,289కి పడిపోయింది. నిఫ్టీ 93 పాయింట్లు కోల్పోయి 24,548 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్: టెక్ మహీంద్రా (1.67%), భారతి ఎయిర్ టెల్ (1.56%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (1.31%), ఇన్ఫోసిస్ (0.92%), అదానీ పోర్ట్స్ (0.90%). టాప్ లూజర్స్: ఎన్టీపీసీ (-2.76%), హిందుస్థాన్ యూనిలీవర్ (-2.42%), టాటా మోటార్స్ (-1.59%), మారుతి (-1.42%), ఎల్ అండ్ టీ (-1.26%).

# ఈనెల 14న గురుకుల హాస్టళ్ల లో ప్రత్యేక కార్యక్రమం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)** హనుమకొండ జిల్లాలోని అన్ని గురుకుల హాస్టళ్లలో ఈనెల 14వ తేదీన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200% పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈనెల 14వ తేదీ నుండి అమలయ్యే నూతన డైట్, కాస్మోటిక్ చార్జీల పై జిల్లాలోని ప్రతి గురుకుల హాస్టల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. సంబంధిత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు. పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలను తెలిపేలా బ్యానర్లను ప్రతి గురుకుల హాస్టల్ లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గురుకుల విద్యాసంస్థ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఈవో వాసంతి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సా ం గ్వాన్






తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12:ఈ నెల 15,16 తేదీల్లో జరుగనున్న గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిపార్ మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంతవరకు జరిగిన గ్రూప్స్ పరీక్షలను విజయవంతం చేయడం జరిగాయని, ప్రస్తుతం జరుగనున్న గ్రూప్ 2 పరీక్షలను కూడా జాగ్రత్తగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థులను వేగవంతంగా నిశితంగా పరిశీలన చేసి పరీక్ష హాలులోకి పంపించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు కేటాయించిన సిబ్బందిని వారి విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. శిక్షణ సమయంలో తెలిపిన వివరాలను క్షుణ్ణంగా తెలుసుకొని విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్.సి. ఒ. డాక్టర్ విజయ్ కుమార్, అడిషనల్ ఆర్.సి.ఒ. శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడు

## ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగని నాగన్న గౌడ్

## న్యూ లైఫ్ సిలోయం చర్చి ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 12**పాపులను రక్షించడానికి ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రగాని నాగన్న గౌడ్ అన్నారు.హుజూర్నగర్ నియోజకవర్గ పాస్టర్స్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుక ఘనంగా జరిగింది ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి డాక్టర్ యరగాని నాగన్న గౌడ్ హాజరై మాట్లాడుతూ క్రైస్తవుల క్షేమాభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వము మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి క్రిస్టియన్ సోదరుల యొక్క అభివృద్ధి కొరకు 75 లక్షల రూపాయలతో బరియల్ గ్రౌండ్ ఏర్పాటు చేయటం నిదర్శనమని, ఇంకా వారి సంక్షేమం కోసం మునుముందు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మంత్రి ద్వారా ప్రయత్నం చేస్తానని నాగన్న తెలిపినారు, రాబోయే రోజులలో క్రైస్తవుల యొక్క సమస్యల పరిష్కారమునకు కృషి చేస్తానని హామి ఇచ్చి ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వాక్యోపదేశకులుగా రెవ డాక్టర్ మామిడి సంసోను హాజరైనారు. కార్యక్రమ అనంతరం ఎరగాని నాగన్న గౌడ్ ను పాస్టర్లు అందరు కలిసి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ జి డేవిడ్ రాజు నియోజకవర్గ అధ్యక్షుడు పాస్టర్ కె కృపానందం చైర్మన్ పాస్టర్ టి సుధాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ ఇమ్మానియేల్ సెక్రటరీ పాస్టర్ దేవదానం వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ యాకోబు ట్రెజరర్ పాస్టర్ నాగేశ్వరరావు జాయింట్ సెక్రటరీ మరియు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు మండలాల అధ్యక్షులు కమిటీ సభ్యులు సుమారుగా 80 మంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల రెగ్యులైజేషన్ కొరకు కృషి చేస్తాను



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12:**కామారెడ్డి జిల్లా కేంద్రం లో ఉమ్మడి జల్లాల స్వతంత్ర అభ్యర్థిగా నాంతాబాద్ జనార్ధన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీచేస్తున్న సందర్భంగా కామారెడ్డి లో పలువురిని కలిసి త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు పట్టభద్రులు ఓటు వేసి ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గురువారం కామారెడ్డి జిల్లా మున్సిపల్ ఆఫీసు ఎదురుగా ధర్నా చేస్తున్న తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్షణ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగులకి రెగ్యులైజేషన్ చేయించాడనికి కృషి చేస్తానని వాగ్దానం చేశారు. పట్టభద్రులతో కలిసి ఆయన ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 19600 ఉద్యోగుల కు తన పూర్తి మద్దతు ఉంటుందని నాంతాబాద్ జనార్దన్ అన్నారు. సమస్యల పరిష్కారానికి యువనాయకునిగా తనని పట్టభద్రుల ఎమ్మెల్సీ గా మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎల్లవేళలా మీకు తోడుగా ఉండి సమస్యలపై పోరాడుతానని అన్నారు.కామారెడ్డి లో తనకు మద్దతు తెలుపుతున్న పట్టభద్రుల కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కాలేజీ గ్రౌండ్లో జరిగిన 'సి ఏం' కప్ ముగింపు వేడుకలు

## వేడుకలకు హాజరైన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు,



**కోరుట్ల (తెలంగాణ పత్రిక )డిసెంబర్ 12.**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని స్థానిక కాలేజ్ గ్రౌండ్ లో జరిగిన సి ఏంకప్ వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల కాంగ్రెస్ పార్టీఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మాట్లాడుతూ విద్యార్థులు పౌరులు క్రీడల్లో రాణించి మన రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలపాలని కోరారు. కోరుట్ల మండలం అర్బన్ మరియు రూరల్ నుంచి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని కబడ్డీ, వాలీబాల్, కోకో మరియు అథ్లెటిక్స్ లో వారి సత్తా చాటారు. గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపబడును. ఈ కార్యక్రమంలో అన్నం అనిల్, కౌన్సిలర్లు తిరుమల గంగాధర్, జిందం లక్ష్మీనారాయణ ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిరుపతి మండల విద్యాధికారి గంగుల నరేశం పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, విజయ్ కుమార్, మహిపాల్, గీత,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులు డ్రాప్ ఔట్ అయిన వారిని గుర్తించి తిరిగి కళాశాలల్లో చేర్పించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12:**గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మధ్యలో కళాశాల మానివేసిన డ్రాప్ ఔట్ విద్యార్థులను మళ్ళీ తరగతి గదిలో కూర్చోబెట్టలనీ తెలిపారు. కళాశాలల విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కళాశాలకు దగ్గరలో ఉన్న మత్తు, డ్రగ్స్ దుకాణములు ఉన్నట్లయితే పోలీసు అధికారులకు తెలియజేసి మూసి వేయించాలని సూచించారు. మానసికంగా బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి టేలీమానస్ నెంబర్ 14416 కు తెలియజేసి కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. ఆత్మహత్యల నిరోధానికి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉదయం పూట మెడిటేషన్, యోగా వంటి కార్యక్రమాలను కళాశాలల్లో నిర్వహించాలని తెలిపారు. వార్షిక పరీక్షల రుసుములను విద్యార్థులు చెల్లించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి షేక్ సలాం, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో లబ్ధిదారుల సమాచారాన్ని పక్కగా సేకరించి యాప్ లో పొందుపరచాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12:**గురువారం కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయాలని, అవసరమైన భూమి పత్రాలు, ఆహార భద్రత కార్డు, ఇంటి యజమానురాలు ఫోటో లను సేకరించాలని, తద్వారా యాప్ లో పొందుపరాచాలని తెలిపారు. సర్వేకు ఒకరోజు ముందు ఆ గ్రామంలో చాటింపు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మిన్ పూర్ లో ఉచిత పశు వైద్య శిబిరం



**తెలంగాణ పత్రిక ఉమ్మడి పుల్కల్ మండలం డిసెంబర్12** మండలంలోని మిన్పూర్ గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ పశు సంవార్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు పశు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ పాడి పశువులకు గర్భకోశ సాధారణ చికిత్సలు లేదా దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు 95% ఆడదూడలు పుట్టే విధంగా కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో శాస్త్రవేత్తలు వీర్య మాలికలు లింగ నిర్ధారణను కనుగొన్నారని తెలిపారు గోపాలమిత్ర పర్యవేక్షకులు అర్జున్ అయ్యా మాట్లాడుతూ గోపాలమిత్ర సేవలను రైతులు వినియోగించుకోవాలన్నారు లేక దూడలు పుట్టిన పది రోజులకు ఐదు మాసాల కొమరు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు తాగించాలని సూచించారు నేటి లేక దూడలే రేపటి పాడి పశువులు అవుతాయన్నారు ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు డి మాణిక్యం ఆర్ శంకరయ్య సిబ్బంది కే రాజు ఆంజనేయులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లి నూతన కూరగాయ మార్కెట్లలో షట్టర్ల కేటాయింపులో అవకతవకలు



**బెల్లంపల్లి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక**బెల్లంపల్లి పట్టణంలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ భవనంలో ఎన్నో ఏళ్ల నుంచి వ్యాపారం చేస్తున్న తమను కాదని కొత్త వ్యక్తులకు గదులు కేటాయిస్తున్నారని పలువురు వ్యాపారులు ఆరోపించారు. గురువారం వారు మాట్లాడుతూ కరోనా సమయంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అప్పటి కమిషనర్ వెంకటేశ్వర్లు తమకు నూతనంగా నిర్మించబోయే కూరగాయల మార్కెట్లో గదులు కేటాయిస్తామని చెప్పి మార్కెట్ నుండి తమ షాపులు తీసి వేయించారని అన్నారు. మార్కెట్ ప్రారంభం అయ్యాక విడుదలైన లిస్టులో తమ పేర్లు లేవని, గదులు కేటాయించే సమయంలో తమకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని మున్సిపల్ అధికారులు గతంలో చెప్పినప్పటికీ, మొదటినుండి వ్యాపారం చేస్తున్న తమకు కాకుండా డబ్బులు ఇస్తున్న వారికి షాపులను అమ్ముకుంటున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే వినోద్, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లు స్పందించి షాపులు కోల్పోయిన తమకు మార్కెట్లో గదులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# చౌటాకుర్ ఎంఈఓ గా బాలయ్య

## బి బాలయ్యను సన్మానిస్తున్న టి పి టి ఎస్ నాయకులు



**తెలంగాణ పత్రిక ఉమ్మడి పుల్కల్ మండల%శీ% డిసెంబర్ 12** చౌటాకుర్ మండల విద్యాశాఖ అధికారిగా బి బాలయ్య నియమితులయ్యారు ఇటీవల వరకు ఎంఈఓ గా విధులు నిర్వహించినా చౌటాకు జెడ్పిహెచ్ఎస్ వెజిటేడ్ హెచ్ఎం జి కృష్ణారెడ్డి పదవి విరమణ పొందారు మండలంలోని సుల్తాన్పూర్ జెడ్ పి హెచ్ ఎస్ గజిటెడ్ హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్న బి బాలయ్యను ఎంఈఓ గా నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు ఈ మేరకు గురువారం నాడు ఆయన బాధ్యతలు స్వీకరించారు ఎంఈఓ బాధ్యతలు స్వీకరించిన బాలయ్యను టి పి టి ఎస్ రాష్ట్ర నాయకులు సుభాష్ బాబు మండల అధ్యక్షులు కార్యదర్శులు గోపికృష్ణ శ్రీకాంత్ గౌడ్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు

# తెలంగాణ పత్రిక సీఈఓ కు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ పత్రిక విలేకరులు



**సిరిసిల్ల, డిసెంబర్ 12. (తెలంగాణ పత్రిక):**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో గురువారం రోజున తెలంగాణ పత్రిక సీఈఓ వెంకటేశం, దంపతులకు పెళ్లి రోజు సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గూడ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక సీఈవో కు ప్రెస్ క్లబ్ లో కేక్ కట్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రమేష్ రెడ్డి, బోయినిపల్లి మండల రిపోర్టర్ మైలారం మహేష్ , ముస్తాబాద్ రిపోర్టర్ సంతోష్, తంగళ్ళపల్లి రిపోర్టర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# సంపాదకీయం

## అదానీ అవినీతి..!

మోడీకి అత్యంత ప్రియతముడు, అచిర కాలంలోనే అపర కుబేరుడైన గౌతమ్ అదానీ వ్యాపార సామ్రాజ్యాన్ని ఒక భారీ సంక్షోభం చుట్టుముట్టింది. అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (సెక్)లు సివిల్ సెక్యూరిటీల మోసంపై మోపబడిన అభియోగాలపై చేసిన విచారణలో సోలార్ కాంట్రాక్ట్‌ల కోసం ప్రభుత్వ అధికారులకు రూ. 2,200 కోట్లకు పైగా చెల్లించినట్టు తేలింది. ఇరవైయేండ్లలో రూ. 15వేల కోట్ల పన్ను అనంతర లాభాలను ఆర్జిస్తుందని అంచనా వేయబడిన రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టులను పొందేందుకు ఈ పథకం ఉద్దేశించబడిందని ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ నేరారోపణలో భారత ప్రభుత్వ అధికారులకు రూ. 2,200 కోట్లకు పైగా లంచాలు చెల్లించడం, పెట్టుబడిదారులకు, బ్యాంకులకు అబద్ధాలు చెప్పి అనేక బిలియన్ల డాలర్లను సమీకరించడం, న్యాయాన్ని అడ్డుకోవడం వంటి ఆరోపణలు న్యాయని డిప్యూటీ అసిస్టెంట్ అటార్నీ జనరల్ లిసా మిల్లర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లంచం కేసును క్లుప్తంగా ఇలా వివరించవచ్చు%"% అదానీ గ్రూప్‌కు చెందిన గ్రీన్ ఎనర్జీ కంపెనీ అమెరికన్ స్టాక్ మార్కెట్లలో లిస్టు అయిన మారిషస్‌కు చెందిన అజూర్ పవర్ అనే కంపెనీతో భాగస్వామిగా ఉంది. భారతదేశంలో సోలార్ ఎనర్జీ ప్రాజెక్టులను నిర్మించాలనే ప్రణాళికతో అమెరికన్ పెట్టుబడిదారులను పెద్ద ఎత్తున ఆకర్షించి, వారి నుండి రూ. 25వేల కోట్లు సేకరించింది. అయితే, సోలార్ విద్యుత్తు ఖరీదైనది కావటంతో ఏ ప్రభుత్వమూ దానిని కొనుగోలు చేయడానికి ఇష్టపడలేదు. దానితో భారతదేశంలో సౌరశక్తి ఒప్పందాలను పొందడంలో సమస్యలు తలెత్తాయి. ఆ సమస్యను పరిష్కరించడానికి భారతదేశంలో రాజకీయ నాయకులకు, బ్యూరోక్రాట్లకు రూ. 2,200 కోట్లు లంచంగా ఇచ్చారు. ఈ నగదు అమెరికన్ పెట్టుబడిదారుల నుండి సేకరించిన నిధుల నుండి వచ్చింది. ఇక్కడే అసలు కథ మొదలైంది. కార్పొరేట్ రంగంలో కుంభకోణాలను అరికట్టేందుకు 1977లో ఫారిన్ కరప్ట్ ప్రాక్టిసెస్ యాక్ట్ (ఎఫ్‌సిపిఏ) పేరిట అమెరికా ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం అమెరికా పెట్టుబడిదారుల ప్రమేయం వున్న, అమెరికా స్టాక్ ఎక్స్ఛేంజీలలో నమోదైన విదేశీ కంపెనీలు లంచం ఇవ్వటం, ఇస్తామని ఆశ చూపటం, ప్రభుత్వాధినేతలకు, అధికారులకు లంచం ఇవ్వటం నేరం. సోలార్ విద్యుత్తు కోసం నిధులను సేకరించిన అదానీ గ్రీన్ ఎనర్జీ, న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదైన అజూర్ పవర్ సహజంగానే ఈ చట్టం పరిధిలోకి వస్తాయి. ఈ కేసును అమెరికా ప్రభుత్వ నేరపరిశోధక సంస్థ ఎఫ్‌బిఐ, మార్కెట్ రెగ్యులేటర్ సెక్ దర్యాప్తు చేసినప్పుడు భారతదేశంలో లంచాలు ఇచ్చినట్టు, అమెరికన్ పెట్టుబడిదారులను మోసం చేసినట్టు తేలింది. దానితో అమెరికన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ కి చెందిన గ్రాండ్ జ్యూరీ గౌతమ్ అదానీకి, మరో ఏడుగురికి వ్యతిరేకంగా అభియోగాలను దాఖలు చేసి, వారెంట్‌ను జారీ చేసింది. రెండేండ్లుగా కొనసాగుతున్న ఈ దర్యాప్తులో అదానీ భారతదేశ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీని తప్పుదారి పట్టించారని కూడా వెల్లడైంది. ఈ కుంభకోణంలో భాగం ఇచ్చిన లంచంలో సింహ భాగం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రికి చేరినట్టు అమెరికన్ ప్రభుత్వ సంస్థల విచారణలో వెల్లడైంది. గౌతమ్ అదానీ జగన్‌ను స్వయంగా రెండు, మూడు సార్లు కలవడం జరిగిందని, అలా కలిసిన తర్వాత రూ. 1750 కోట్లు లంచంగా ఇవ్వటానికి అంగీకారం కుదిరాకే ఒప్పందాలు ఖరారయ్యాయని అదానీ గ్రూపు కంపెనీల అంతర్గత సందేశాలలో వివరణలు ఉన్నట్టు విచారణలో తేలింది. 2023 ప్రారంభంలో వెలువడిన హిండెన్‌బర్గ్ పరిశోధన నివేదిక కంటే తాజా సంక్షోభం ప్రభావం తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదానీ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ గురువారం అత్యంత ముఖ్యమైన నష్టాన్ని చవిచూసింది. మార్కెట్ ప్రారంభమైన కొద్దిసేపటికే రూ. 61వేల కోట్లు లేదా దాని విలువలో 20 శాతం నష్టపోయింది. గ్రూప్ మొత్తం నష్టాలు రూ. 2.60 లక్షల కోట్లకు చేరుకున్నాయి. కెన్యా దేశం అదానీతో చేసుకున్న వ్యాపార ఒప్పందాలన్నీ రద్దు చేసుకుంది. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున, అదానీ గ్రూపుపై మోపబడిన నేరారోపణలకు మోడీ ప్రభుత్వం సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. అదానీ గ్రూపు యాజమాన్యంలో ఓడరేవులు, విమానాశ్రయాలు, విద్యుత్, సిమెంట్ తో సహా అనేక రంగాలు ఉన్నాయి. ఈ పరిశ్రమలకు సంబంధించిన నియంత్రణాధికారులందరూ ఇప్పుడు లేవనెత్తిన ఆరోపణలను పారదర్శకంగా, ఒక నిర్ణీత సమయంలో పరిశోధించాల్సిన అవసరం ఉంది. భారతీయ మార్కెట్లను అణగదొక్కడానికి ఇది ఒక "అంతర్జాతీయ కుట్ర"లో భాగమని బీజేపీ ప్రతినిధి చేసిన వాదన ఎవ్వరినీ ఒప్పించజాలదు. ఇటువంటి వాదన భారత ప్రజల సాధారణ జ్ఞానాన్ని అవమానించడానికే పనికివస్తుంది.

# రాజీమార్గమే రాజమార్గం

**- ఈనెల 14న జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి**
**- సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి**
**- కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము**
**- రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే**
**- లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది**
**- కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు**
**- జిల్లా ఎస్పీ సింధు శర్మ, ఐపీఎస్**



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబరు 12:**రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని జిల్లా ఎస్పీ సింధు శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14-12-2024 నా జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులో ఇతర రాజీ పడ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ప్రజలకు సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం చేసుకోవచ్చని యస్పి ఒక ప్రకటనలో తెలిపారు.

# భరతనాట్య కళలో

## అబ్బురపరుస్తున్నా చిన్నారి కోట సాయి మనోజ్ఞ



**బెల్లంపల్లి, డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక** బెల్లంపల్లికి చెందిన కుమారి కోట. సాయి మనోజ్ఞ సంప్రదాయ భరతనాట్య కళలో అబ్బురపరుస్తున్నారు చిన్న వయసు నుంచే నేర్చుకున్న విద్యలో విశేషంగ. ఆకట్టుకుంటున్నారు. 2021 నుంచి. కుమారి సాయి మనోజ్ఞ బెల్లంపల్లి లో నాట్య గురువు పేరాల అర్చన జయప్రకాష్ వద్ద 2021 నుండి కూచిపూడి నృత్యం నేర్చుకుంటున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్నో ప్రదర్శనలు చేసి అవార్డులు, సర్టిఫికేట్స్ పొందారు. అవార్డులు ప్రశంసలుప్రపంచ కూచిపూడి దినోత్సవం సందర్భంగా చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రదర్శన ధ్రువీకరణ పత్రం, మెడల్, షీల్డ్ పొందారు. తెలుగు యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో నంది అవార్డు అందుకున్నారు. శ్రీ కళవేదిక వారు నిర్వహించిన గిన్నీస్ రికార్డు 24 గంటలు నాన్ స్టాప్ కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికేట్ పొందారు. చదువుతో పాటు నృత్య కళలో రాణిస్తుంది. ప్రస్తుతం కాసిపేట మోడల్ స్కూల్ లో విద్యను అభ్యసిస్తుంది. చదువులోనూ వారి క్లాసుల్లో ఉత్తమ స్థానంలో నిలుస్తూ ఆయా ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంటూ మంచి మార్కులు తెచ్చుకుంటున్నారు.

# అంబులెన్స్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 12:**నల్రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సౌకర్యాలతో కనగల్ మండలానికి కేటాయించిన అంబులెన్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న అంబులెన్స్ కు భిన్నంగా సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేసి రూపొందించిన 108 అంబులెన్స్ వాహనాన్ని కనగల్ మండలానికి కేటాయించింది. ఈ వాహనాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కనగల్ మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన అధునాతన 108 అంబులెన్స్ వాహనంలో మానిటరింగ్ వ్యవస్థతోపాటు, ఎదైనా పాయిజన్ కేసు వచ్చినట్లైతే దానికి అంబులెన్సులోనే చికిత్స అందించే విధంగా సౌకర్యాలు ఈ అంబులెన్స్ లో ఉన్నాయని ,ప్రజలు ఈ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆమె సబ్ సెంటర్ వారిగా మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంపొందింపజేయాలని అన్నారు. ఆయా సబ్ సెంటర్లకు ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, జబ్బులు,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో నాణ్యత పరంగా సేవలను పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదలే వస్తారని, అందువల్ల వారికి వైద్య సేవలు అందించడంలో ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ పక్కనే నిర్మాణంలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణం పూర్తయినందున ప్రారంభానికి కావలసిన ఏర్పాట్లను చేయాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి,సి పి ఓ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ పద్మ, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల ముసాయిదా

## జాబితా అభ్యంతరాలపై మండల సమావేశం



**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 12**మఠంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులచే రెండవ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల సంధర్భంగా గ్రామ పంచాయితీల వారిగా పోలింగ్ కేంద్రాల మూసాయిదా జాబిత ప్రచురణ , అభ్యంతరాలపై ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశము ఏర్పాటు చేయటం జరిగింది, ఈ కార్యక్రమములో అన్ని రాజకీయం పార్టీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# భూముల సర్వే పై కలెక్టర్ సమీక్ష



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఇనుపరాతి గుట్ట పరిధిలో ఫారెస్ట్, పట్టా భూముల సర్వే పై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ఫారెస్ట్, పట్టాదారు భూముల సర్వే ఎంతవరకు వచ్చిందనే వివరాలను సర్వే, ఫారెస్ట్, రెవెన్యూ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వేను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఎఫ్ఓ లావణ్య, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కుడా పివో అజిత్ రెడ్డి, ఫారెస్ట్, సర్వే, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి





**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడల వల్ల మానసిక ప్రశాంతతో పాటు శారీరక దారుడ్యం ఏర్పడుతుందని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. గురువారం వర్ని మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను వెలికిదీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని,క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్,కామారెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,నాయకులు నేమాని వీరాజు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్,బారి,నారెడ్ల సాయిలు,కిషన్ శంషోద్దీన్,మారుతీ సెట్ ఎమ్మార్వో, ఎంఈఓ సాయిబాబా,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫత్రు, సయ్యద్

## జన్మదిన వేడుకలు ఘనంగా



**జహీరాబాద్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 12** మాటూర్ గ్రామ మండల మైనార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ ఫత్రు కంజమల్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సయ్యద్ పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు యువత తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వారికి ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రశాంత్ పటేల్ కంజమల్ పూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి

# ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)** ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి సందేహాలు నివృత్తి చేసేందుకు, ఫిర్యాదుల స్వీకరణకు సంబంధించిన వివరాల కోసం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1800425115 ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ అన్ని పని దినాలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందన్నారు. ఈ నెల 16వ తేదీ నుండి ఈ టోల్ ఫ్రీ నెంబర్ పనిచేస్తుందన్నారు. ఇందుకుగాను 2బి హెచ్ కె జిల్లా నోడల్ అధికారులుగా శ్రీనివాసులు, 2బి హెచ్ కె మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ రమాదేవి సందేహాలను నివృత్తి చేస్తారని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.

# రాష్ట్ర స్థాయి మాథ్స్ టాలెంట్ టెస్టుకు పవన్ సూర్య



**నూతనకల్ డిసెంబర్ 12( తెలంగాణ పత్రిక)**జిల్లా స్తాయి మాథ్స్ టాలెంట్ టెస్ట్ లో తాళ్ల సింగారం గ్రామానికి చెందిన10 వ తరగతి విద్యార్థి %వీ%. పవన్ సూర్య 2 వ స్థానం సంపాదించి స్టేట్ కు ఎన్నిక అయినాడు. ప్రధానోపాధ్యాయులు %+%. సోమయ్య,ఉపాధ్యాయులు మరియు తల్లీ తండ్రులు అభినందించారు.

# పిసిసి అధ్యక్షుల్ని కలిసిన

# బాన్సువాడ నియోజకవర్గం నాయకులు



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ మార్కెట్ కమిటీ మంత్రి అంజవ్వ గణేష్ నూతనంగా నియమించడానికి సహకరించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు యమంచిలి శ్రీనివాస్ రావు,గిరిజన విభాగ ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్,బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంత్రి గణేష్,మాజీ సొసైటీ చైర్మన్ మైలారం భాస్కర్ రెడ్డి,కమ్మ సత్యనారాయణ,అంజద్ ఖాన్ బాన్సువాడ మండల యువ నాయకులు భాను గారు కలిసి వారికి బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# అట్టహాసంగా మండల విద్యాధికారి బదిలీ వీడ్కోల సన్మానోత్సవం

**నవాబుపేట మండలంలో మీ సేవలు చిరస్థాయిగా గుర్తుంటాయి. నాగ్య నాయక్.**





**తెలంగాణ పత్రిక ప్రతినిధి 13** మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో బదిలీపై వెళ్లిన మండల విద్యాధికారి రాజు నాయక్ బదిలీ వీడ్కోలు మహెూత్సవం మండల అధికారులు హెడ్మాస్టర్లు టీచర్లు విద్యార్థి విద్యార్థినుల సమక్షంలో హర్షధ్వనులతో పిల్లల నృత్యాలతో రాజు నాయక్ పదవీ విరమణ అట్టహాసంగా నిర్వహించారు. నవాబుపేట మండలం నుండి రాజు నాయక్ బదిలీపై వెళ్లిన సందర్భంగా మండల గ్రామాల ఉపాధ్యాయులు వీడ్కోలు పలుకుతూ ఆయనను ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ మండల అధికారులు ఎంపీడీవో జయరాం నాయక్ ప్రస్తుత ఎంఈఓ నాగ్య నాయక్ జీహెచ్ఎం దశరథ్ నాయక్ ఎల్ ఎఫ్ఎల్ హెచ్ ఎం శ్రీనివాస్, సదాశివుడు, రాములు,యాదయ్య శ్యాం సుందర్ రెడ్డి అయూబ్, సుధీర్, రమేష్ నర్మధ గంగాధర్.లు రాజు నాయకుడు శాలువా పూలమానులతో సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి మండల అధికారులతో పాటు ఉపాధ్యాయులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టీచర్లు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన మహెూత్సవాన్ని అటహాసంగా నిర్వహించారు. ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినుల ప్రేమాభిమానాలు ఆప్యాయతలు చూస్తుంటే, నేను కూడా ఉపాధ్యాయ వృత్తిలో ఉండుంటే బాగుండేది అనిపించిందని ఆ వృత్తి సమాజాన్ని సన్మార్గంలో నడిపించేలా తయారు చేసే ఒక సాధనమని, భావి భారత తరాలకు ఉపాధ్యాయుడు అంటే ఒక మార్గదర్శి అని ఆ వృత్తిలో నేను రాలేకపోయాను అని ఒక రకంగా బాధ పడుతున్నానని, ఎంపీడీవో జయరామ్ నాయక్ ఈ సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిని పొగిడారు. బదిలీపై వెళుతున్న ఎంఈఓ రాజు నాయక్,ను ఆయన శాలువాతో సన్మానించి అభినందించారు. ఎంఈఓ రాజు నాయక్ మాట్లాడుతూ నవాబుపేట తో విడదీయలేని సంబంధం నాకు ఉండేదని బదిలీపై వెళుతున్నందుకు బాధగా ఉన్న నవాబుపేట ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు విద్యార్థినులు నా మనసులో నాకు ఇచ్చిన గౌరవాన్ని చిరస్థాయిగా మిమ్మల్ని అందరిని గుర్తుపెట్టుకుంటానని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవంతంగా ముగిసిన సీఎం కప్ 2024 కొడిమ్యాల

# మండల స్థాయి క్రీడలువిజేతలకు బహుమతులు ప్రధానం

**-జిల్లా స్థాయిలో విజయం సాధించాలి**

**-ఎంపిడీవో స్వరూప ,ఎస్సై సందీప్.**





**కొడిమ్యాల డిసెంబర్ 12.(తెలంగాణ పత్రిక)**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం రోజున సీఎం కప్ 2024 కొడిమ్యాల మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీల ముగింపు ,బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమానికి సభాధ్యక్షురాలుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు జిహెచ్ఎం విజయేంద్ర అధ్యక్షత వహించారు. మండల స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎంపీడీవో స్వరూప, ఎస్సై సందీప్, ఎంఈఓ శ్రీనివాస్ లు బహుమతులు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూప, ఎస్సై సందీప్ ,ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ కోడిమ్యాల మండలంలో విజయం సాధించిన జట్లు జగిత్యాల జిల్లాలో అనంతరం రాష్ట్రస్థాయిలో సీఎం కప్ సాధించాలని వారు పిలుపునిచ్చారు. పోటీలకు బహుమతులను అందించిన ఏఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డిని మండల అధికారులు అభినందించారు. క్రీడల విజయవంతానికి కృషిచేసిన అధికారులకు, ఉపాధ్యాయులకు, ప్రజాప్రతినిధులకు ఎంపీడీవో స్వరూప కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, ఎస్సై సందీప్, ఎంఈఓ ఏ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశీ వర్ధన్. జిహెచ్ఎం విజయేంద్ర, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య, తపస్ మండల శాఖ అధ్యక్షులు ఏనుగు ఆదిరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు హమీదుల్లా ఖాన్ ,మన్మథ రెడ్డి, తిరుపతిరెడ్డి,అంజయ్య ,కళ్యాణ్, క్రాంతి కుమార్ ,విమల, విజయలక్ష్మి, రమాదేవి, లక్ష్మీరాజమ్, పీడీలు బీరయ్య, శివకృష్ణ, అనుప రెడ్డి, గంగాజల ,ప్రదీప్, సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్ , తదితరులతో పాటు వివిధ క్రీడాకారులు పాల్గొన్నారు.

# సీఎం కప్పు క్రీడా పోటీలలో గెలుపొందిన

**- వారికి బహుమతుల ప్రధానోత్సవం చేసిన**

**- ప్రజా నాయకులు ప్రభుత్వ అధికారులు**



**తెలంగాణ పత్రిక డిసెంబర్ 12 తెలంగాణ** రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఏడాది పరిపాలన సుపరిచితంగా పరిపాలించిందని ఉద్దేశంతోనే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలంగాణ ప్రజలు సురక్షిత ఆరోగ్యవంతంగా ఉండాలని ఉద్దేశంతోనే మండల కేంద్రాలలో సీఎం కప్ 2024 కార్యక్రమం ద్వారా క్రీడా పోటీలను నిర్వహించాలని అనే ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రాధాకృష్ణ మెమోరియల్ హై స్కూల్ ఉన్నత పాఠశాల ఆవరణలో గత మంగళవారం నుండి గురువారం వరకు నిర్వహించినటువంటి క్రీడా పోటీలలో గెలుపొందిన జట్లకు గురువారం నాడు బహుమతులను ప్రదానోత్సవం చేసిన ప్రజా నాయకులు అధికారులు కబడి ప్రథమ స్థానంలో రెండవ స్థానంలో కైవసం చేసుకున్నాయి వాలీబాల్ మొదటి స్థానం రెండవ స్థానం గెలుచుకున్నాయి కోకో క్రీడలో మొదటి స్థానం రెండవ స్థానం కైవసం చేసుకున్నాయి క్రీడా పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మండల ప్రత్యేక అధికారి జగదీష్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసప్ప కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు తాజా మాజీ యూత్ మండల ప్రెసిడెంట్ ప్రభాకర్ . నల్లంపల్లి సొసైటీ చైర్మన్ నాగిశెట్టి పటేల్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ ప్రధానోపాధ్యాయులు పాపయ్య దీపిక దత్తరాణి కరెస్పాండెంట్ పాండు ఎంపీడీవో ఎంఎం షరీఫ్ , సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్ శ్యామ్ బహుమతులను అందజేశారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు భూమి పూజ చేసి బోరు మోటారు

**ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్**



**జహీరాబాద్ తెలంగాణ పత్రిక** డిసెంబర్ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు భూమి పూజ చేసి బోరు మోటారు ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ 12గురువారం రోజు మధ్యాహ్నం రాయికోడ్ మండల పరిధిలోని సింగీతం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు భూమి పూజ చేసి బోరు మోటారు ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , రాయికోడ్ మండల తాజా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్,పంచాయతీ కార్యదర్శి అనిల్,సీనియర్ నాయకుడు రఫిక్,శంకరయ్య స్వామి,శాదుల్, యువ నాయకులు రాహుల్,శ్రీనివాస్,రాజు, సద్దాం, ఖదీర్,ఇంతియాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు

# బాన్సువాడ నియోజకవర్గంలో బీజేపీ పార్టీలో చేరిన ఎన్ఆర్ఐ



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం ఎత్తోండ గ్రామ నివాసి ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ గురువారం జిల్లా అధ్యక్షురాలు ఆరుణతార మరియు బాన్సువాడ నియోజకవర్గం కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనత పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 010 ద్వారా వేతనాలు చెల్లించాలి

**ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డులతో నిరసన ప్రిన్సిపాల్ దీనా సుజాత**




**తెలంగాణ పత్రిక,వేములపల్లి డిసెంబర్ 12:**వేములపల్లి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు గురువారం పి.ఎమ్.టి.ఏ రాష్ట్ర కార్యవర్గ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దీన సుజాత మాట్లాడుతూ గత దశాబ్ద కాలముగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు అనేక రకాల సమస్యలతో సతమవుతమౌతూ అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోయింది మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు 010 ద్వారా వేతనాలు చెల్లించాలి తమను విద్యాశాఖలో విలీనం చేయాలి ఒకే నోటిఫికేషన్ కింద నియామకమైన మోడల్స్ ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీస్ కల్పించాలి హెల్త్ కార్డును అందించాలి మరణించిన ఉపాధ్యాయులకు కుటుంబలను కారుణ్య నియామకాలు చేపట్టాలి, ప్రమోషన్స్ కల్పించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ అంజయ్య బ్రహ్మం ఉపేందర్ కోటేష్ జయజానకి రాములు రవీందర్ మల్లేష్ కిరణ్ రవీందర్ మీనాకుమారి నయి మునిషా షాబీనా అంజుమ్ చంద్ర లక్ష్మి రాజేష్ ఖలీల్ నోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల

# కోసం ధర్మ సమాజ్ పార్టీ, రిలే నిరాహార దీక్షలు



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12:**తెలంగాణ రాష్ట్రంలో పేద,మధ్య తరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబిసి ప్రజలకు విద్య,వైద్యం, ఉపాధి,భూమి,ఇల్లు సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ లకు, మండల కేంద్రాల్లోని తాసిల్దార్ లకు గతంలో వినతిపత్రాలను ధర్మ సమాజ పార్టీ నాయకులు అందించారు. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు చేపట్టిందని కామారెడ్డి జిల్లా కన్వీనర్ బోలేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ ప్రధానమైన డిమాండ్లు, 1.ప్రజలందరికి నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి, ప్రతి గ్రామంలో అత్యాధునికమైన స్కూల్ కాలేజ్ ని నిర్మించాలి. 2.ప్రజలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యాన్ని అందించాలి.ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ ని నిర్మించాలి. 3.ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవ ప్రదమైన పనిని కల్పించాలి. 4.అర్హులైన వారి అందరికీ సాగునీటి సౌకర్యం తో ఒక ఎకరం వ్యవసాయ భూమి ని ఇవ్వాలి. 5.అర్హులైన వారి అందరికి 200గజాల స్థలంతో 4గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలి ,అని పేర్కొన్నారు. ధర్మ సమాజ్ పార్టీ. రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ , జిల్లా నాయకులు రాజు,గంగరాజు, భూపాల్, రాజు, శేఖర్, కవిన్, లింగం, శివరామకృష్ణ, రాజలింగం,తదితరులుపాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా వివిధ

# పార్టీల నాయకులతో ఎంపీడీవో సమావేశం



**గంభీరావుపేట డిసెంబర్12 (తెలంగాణ పత్రిక)**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం గంభీరావుపేట మండలం ఎంపీడీవో అధ్యక్షతన అన్ని పార్టీలతో కలసి సమావేశం నిర్వహించారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గంభీరావుపేట మండలంలోని మొత్తం 22 గ్రామపంచాయతీలు 206 వార్డులు 36,666 ఓటర్స్ ఉన్నారని రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు వైజ్ గా పోలింగ్ బూత్లను ఏర్పాటు చేయడం జరిగినదని అన్ని పార్టీల సమన్వయంతో వచ్చే ఎన్నికలలో సజావుగా నిర్వహించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గంట అశోక్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజువిర్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగదండి స్వామి బిజెపి సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ

# ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్**



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక):**–శనివారం రోజు ఇబ్రహీంపట్నంలో జరిగే వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ అన్నారు. ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ పాలకవర్గ సభ్యులతో కలిసి ఉదయం 10:30 నిమిషాలకు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,నియోజకవర్గ నాయకులు,అధికారులు విచ్చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,రైతులు తదితరులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ కోరారు.

# అవినీతికి పాల్పడ్డ సంపత్ కుమార్ కు రిమాండ్ విధించిన- కోర్టు

**తెలంగాణ పత్రిక నాగర్ కర్నూల్ జిల్లా** చారకొండ మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో టి ఏ గా విధులు నిర్వహించిన సంపత్ కుమార్ గురువారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై శంషుద్దీన్ పేర్కొన్నారు. చారకొండ లో ఉపాధి హామీ లో టి ఏ గా విధులు నిర్వహించిన సంపత్ 18-12-2020 కంటే ముందు ఉపాధి హామీ పనుల్లో రూ. 6,50,902 అక్రమాలకు పాల్పడినట్లు 11-4- 2023లో ఎంపీడీవో ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటినుంచి సంపత్ తప్పించుకొని తిరుగుతున్నాడు. అతనిని నమ్మదగ్గ సమాచారంతో అదుపులోకి తీసుకొని గురువారం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్సై వివరించారు.

## మాలల సింహగర్జన సభను విజయవంతం చేసిన

# గడ్డం వివేక్ వెంకటస్వామి కి సన్మానం...



**గంభీరావుపేట డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని మాలల జిల్లా కమిటీ బాధ్యులు మాలల సింహగర్జన సభను ఇటీవల డిసెంబర్ 1 తారీఖున రాష్ట్ర సభను అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలో మాలలను చైతన్యపరిచి ఏకతాటి మీద నడిపించి అటు కేంద్ర ప్రభుత్వాన్ని ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి మాలల యొక్క సత్తా శక్తిని ని చూపించిన మాలల ఆశాజ్యోతి పెద్దపల్లి మాజీ ఎంపీ ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ని బుధవారం హైదరాబాదులోని సోమాజిగూడలో తన నివాసంలో కలసి ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ బాధ్యులు ఎగదండి స్వామి మల్యాల రాజ్ వీర్ ఎడబోయిన రాజు రెడ్డిమల్ల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నిర్మాణాలు అక్రమమా...? సక్రమమా...?

### ఎదేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు






కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 11( తెలంగాణ పత్రిక):కేసముద్రం మండలానికి కూత వేటు దూరములో భూక్యరాం తండా కేసముద్రం విలేజ్ పంచాయతీ పరిధిలో సాగుతున్నాయి ఎలాంటి అనుమతులు లేకుం డా రాత్రికి రాత్రే నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి వాటికి అనుమతులు ఏ విధంగా వచ్చాయి అనేది అంతుచిక్కని పరిస్థితి ఇట్టి అక్రమ నిర్మాణాల వెనక పెద్దతంగమైన నడుస్తున్నదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు ప్రభుత్వ భూమి విచ్చలవిడిగా సబ్జాకు గురవుతుందని ప్రజలు బాహాటంగానే అంటున్నారు అసలు ఆ నిర్మాణాలు చేయడానికి అనుమతులు ఎవరు ఇచ్చారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులు తుంది అక్రమాలకు గురవుతున్న ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుంటే అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి

# లక్ష కేసులు పెట్టినా సరే... ఎగవేతల రెడ్డే అని పిలుస్తా..!

- ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు అలాగే పిలుస్తా
- రెగ్యులరైజేషన్ కోసం బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది
- మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక): ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు లక్ష కేసులు పెట్టినా ముఖ్యమంత్రి పేరు ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు స్పష్టం చేశారు. సిద్దిపేట కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలో గురువారం హరీశ్ రావు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తా అని చెప్పి అధికారం లోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పాడని.. అందుకే ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నారు. కెసిఆర్ ను అధికారం నుంచి దించడానికి ఒక గంట అదనంగా పని చేయాలని అధికారంలోకి వచ్చిన నెలలో సచివాలయంలో కూర్చొని చాయ్ తాగుతూ సమస్య పరిష్కరిస్తా అని చెప్పాడని తెలిపారు. అధికారం వచ్చి సంవత్సరం దాటిన సమస్య పరిష్కారానికి చూపలేదని ఆరోపించారు. మొదటి సంతకంతో రైతుల రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేశాడని విమర్శించారు. నాలుగు కోట్ల మంది ప్రజలను, మూడు కోట్ల మంది దేవుళ్లపై ఒట్టు పెట్టి రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా మోసం చేశాడని ఆరోపించారు. బాండ్ పేపర్ల మీద రాసి హామీల అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. రైతులకు రూ.15 వేలు రైతు భరోసా, రూ.4 వేల ఆసరా పెన్షన్, మహిళలకు రూ.2500లు ఇస్తామని.. అన్ని వర్గాలను మోసం మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా విద్యాహక్కు చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. వరంగల్లో ఏకశిలా పార్కు ముందు ధర్నా చేసిన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులకు సంవత్సరం కిందట సెప్టెంబర్ 13 నాడు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకు ఇంద్ర పార్క్ వద్ద ధర్నా చేస్తే అరెస్టు చేస్తున్నారని వాపోయారు. అసెంబ్లీ ముట్టడి చేస్తే అరెస్టు చేసి మహిళల అని కూడా చూడకుండా పోలీస్ స్టేషన్లో పెట్టారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని ఘనంగా చెప్పిన కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన హామీలను గుర్తు చేస్తే అరెస్టు చేయడమే ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యే లోపే సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను పిలిచి మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రి పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అని అంటే కేసు పెట్టారని చెప్పారు.



విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పెట్టే పరిస్థితి లేదు. గురుకుల పాఠశాలలో విషాహారం తిని 49 మంది విద్యార్థులు ఇప్పటివరకు చనిపోయారు అని విమర్శించారు. విద్యార్థులకు పెట్టే అన్నం మెస్ బిల్లులను విడుదల చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 15% విద్యకు బడ్జెట్ పెడతామని 7% బడ్జెట్ కూడా పెట్టలేదని తెలిపారు. విద్యా వాలంటీర్లను పూర్తిగా తొలగించారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలను ముంచి విజయోత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటని తెలిపారు. ఒక గంట కాదు.. నాలుగు గంటలు అద నంగా పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచుదామని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. ఈనెల 16వ తేదీ నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీని నిలదీస్తాం అని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు.

# సీఎం కప్ మండల స్థాయి విజేతలకు బహుమతులు అందచేత

నంగునూరు, డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరులో ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ 2024లో విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆట పోటీలను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ పోటీల ముగింపు సమావేశం గురువారం జరిగింది. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా క్రీడాకారుడని చెప్పారు. యువత చెడు సావాసాలకు దూరంగా ఉండేందుకు క్రీడలను ప్రోత్సహించే చర్యలు చేపట్టారని చెప్పారు. సీఎం రేవంత్ క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించారని తెలిపారు. క్రీడల్లో మట్టిలో మాణిక్యాలను వెతికి తీయడమే ప్రభుత్వం ధ్యేయమన్నారు. ఆటల పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన



అధికారులకు అభినందనలు చెప్పారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో రాణించాలని పిలుపు ఇచ్చారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లు, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప , ఎంపిఓ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి చంద్రకళ, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్ పునరావాస గ్రామాలకు

### మౌలిక వసతులు కల్పించాలి-జిల్లా కలెకర్ అబిలాష అబినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 12:- గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కవ్వాల్ ఫారెస్ట్ పునరావాస గ్రామాలు రాంపూర్, మైసంపేట్ ప్రజలకు కల్పిస్తున్న వసతులు, ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కవ్వాల్ టైగర్ జోన్ సంబంధించి పునరావాస గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు కవ్వాల్ అడవులను పరిరక్షించాలని సూచించారు. రహదారులు, నివాసాలకు విద్యుత్, త్రాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలన్నారు. వ్యవసాయం, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామ పాఠశాలలో పిల్లల భవిష్యత్తుకు భరోసాగా మంచి విద్య అందించాలన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించడానికి పరిశ్రమలు లేదా స్వయం ఉపాధి మార్గాలను ప్రోత్స హించాలన్నారు. ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ పక్కాగా అమలు చేయాలని సూచించారు. అటవీ భూమల రక్షణ, పర్యావరణం, ప్రకృతి



వనరుల పునరుద్ధరణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, డీఎఫ్ఓ నాగిని భాను, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, శంకరయ్య, డిటిడిఓ అంబాజీ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి సుదర్శన్, ఖానాపూర్ ఎఫ్ డి ఓ భవాని శంకర్, అటవీ శాఖ అధికారులు అరుణ్, రాజేందర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడిఓ అరుణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

### - ప్రతి గ్రామానికి / మున్సిపల్ వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి- ప్రతి 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ ద్వారా వివరాల సేకరణ:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-12 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 31 లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇండ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, తహసిల్దార్ లు, మండల ప్రత్యేక అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించుకుని సర్వే చేపట్టాలని, ప్రతి గ్రామానికి/ మున్సిపల్ వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ఆయన ద్వారా ఇందిరమ్మ యాప్ లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు



అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందుబాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చెపట్టాలి

### జర్నలిస్ట్ రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి-టీఎస్ జేయు డిమాండ్

### సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టీఎస్ జేయు బృందం

## జర్నలిస్ట్ పెన్షన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

హైదరాబాద్, తెలంగాణ పత్రిక (నిర్మల్) డిసెంబర్ 12:- ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న పాత్రికేయుల కోసం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో అమలు చేస్తున్నట్లుగా జర్నలిస్టు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని టీఎస్జేయు రాష్ట్ర కమిటీ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసింది. అలాగే 10 లక్షల రూపాయల ఉచిత జీవిత బీమా సదుపాయం కల్పించాలని టీఎస్ జేయు నాయకత్వం మంత్రిని కోరింది. అక్రిడేషన్ల కమిటీలు పున రుద్ధరణ చేసి జర్నలిస్ట్ లందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలనికోరారు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా జర్నలిస్ట్ సంక్షేమ పథకాలను జర్నలిస్టుల అందరికీ అందేలా చూడాలని కమిటీ కోరింది. రాబోయే అక్రిడేషన్ కమిటీలలో అన్ని జర్నలిస్టు సంఘాలకు భాగస్వామ్యం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజ్ పటేల్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు క్రాంతి కుమార్ అశోక్ తదితరులు ఉన్నారు.

ప్రధాన డిమాండ్లు:

1.చిన్న పత్రికలను తక్షణమే ఎమ్పానెల్మెంట్లో చేయాలి. 2.సంక్షేమ



పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా చూడాలి జర్నలిస్టుల సంక్షేమ పథకాలు నేరుగా అమలు చేయాలని, యూనియన్ల జోక్యం లేకుండా వ్యవస్థను మెరుగుపరచాలి. 3.మీడియా రంగానికి ప్రత్యేక పాలసీ రూపొందించి, జర్నలిస్టుల భద్రత, పత్రికా స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పించాలి. 4.మీడియా ఉద్యోగుల సంక్షేమం జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన బీమా, పెన్షన్, మరియు ఇతర ఆర్థిక సహాయ కార్యక్రమాలను విస్తరించాలి.

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సేవలకు గుర్తింపే జాతీయ స్థాయి అవార్డు

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)పాల్వంచ : పాల్వంచలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది రోగులకు సకాలంలో సేవలు అందిస్తున్నారని, వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఎన్క్యూఎఎస్ సర్టిఫికెట్ తో ప్రశంసించిందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో గుర్తింపు లబించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కొత్వాల నాయకత్వంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. గురువారం కాంగ్రెస్ నాయకులు ఆసుపత్రికి వెళ్ళి ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ సోమరాజు దొర, సూపరింటెండెంట్ మెడికల్ ఆఫీసర్ రాంప్రసాద్ లతో పాటు పలువురు డాక్టర్లును సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ వైద్యులు దేవుళ్లతో సమానమని, రోగుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత డాక్టర్లదేనన్నారు. వైద్య సేవలు పట్టణ ప్రాంతాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని కొత్వాల కోరారు.కొత్వాల తోపాటు పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, గంధం నర్సింహారావు, మస్నా శ్రీనివాస్, ఉండేటి శాంతివర్ధన్, ప్రసాద్, మల్లేష్, దేవా, రాము తదితరులు పాల్గొన్నారు.




# సీఎం కప్ పోటీల విజేత జట్లులకు బహుమతుల ప్రదానం



ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, డిసెంబర్ 12 మండల కేంద్రంలోనివివిధ పాఠశాలల్లో నిర్వహించిన సిఎంకప్ పోటీల్లో విజేతలకు ఏ ఎం సి చైర్మెన్ స బే రా బేగం ప్రథమ,ద్వితీయ బహుమతుల ను ప్రదానం చేశారు కోకో మహిళా విభాగములో మొదటి బహుమతి అల్మాస్పూర్ జట్టు , రెండవ బహుమతి వెంకటాపూర్ జట్టుగెలుచుకుంది. కోకో పురుషుల విభాగములో మొదటి బహుమతి బొప్పాపూర్ జట్టు , రెండవ బహుమతి బాకురుపల్లె జట్టు కైవసం చేసుకున్నాయి. కబడ్డీ మహిళా విభాగములో మొదటి బహుమతి అల్మాస్పూర్ జట్టు ,రెండవ బహుమతి బొప్పాపూర్ జట్టు గెలుచుకుంది.

కబడ్డీ పురుషుల విభాగములో మొదటి బహుమతి అల్మాస్పూర్ జట్టు , రెండవ బహుమతి గొల్లపల్లి జట్టు దక్కించుకుంది. వాలీబాల్ మహిళా విభాగములో మొదటి బహు మతి బొప్పాపూర్ జట్టు , రెండవ బహుమతి అల్మాస్పూర్ జట్టు లు సాధించాయి. వాలీబాల్ పురుషులు విభాగములోమొదటి బహుమతి బొప్పాపూర్ జట్టు , రెండవ బహుమతి హరిదాస్ నగర్ జట్టు లు గెలుచుకోగా అట్టి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్ తో పాటు మండల ప్రత్యేకాధికారి అఫ్జల్ బేగం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్తయ్య , తహసీల్దార్ బి రాం చందర్ మండల విద్యాధికారి కృష్ణ హరి ,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ , ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ పాఠశాలల పిడి మరియు పిఈటిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి షేక్ సబేర బేగం గౌస్ గారు మాట్లాడుతూ యువత క్రీడారంగంలో ముందుండాలని మానసిక ఉల్లాసానికి ఇది దోహదపడుతుందని జిల్లాస్థాయి పోటీలలో సైతం గెలుపొందాలని క్రీడాకారులను ఉద్దేశించి సూచించడం జరిగింది.

## బేగంపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహిపాల్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్12(తెలంగాణ పత్రిక):బేగంపేట నూతన ఎస్ఐగాహా పదవీ బాధ్యతలు స్వీకరించిన డి. మహిపాల్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డా. బి. అనురాధను కలసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిపాల్ రెడ్డి ని కమిషనర్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపైహా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం, త్రిబుల్ రైడింగ్‌హా తదితర అంశాల గురించి వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## సిల్వర్ జూబ్లీకి హాజరైన సింగల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి



ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, డిసెంబర్ 12: మండలం లోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన వంగల రవి లత దంపతుల సిల్వర్ జూబ్లీ అనివర్సరీ ఫంక్షన్ హైదరాబాదులోని ఫంక్షన్ హాల్ లో నిర్వహి స్తుండగా సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సాక్షిసీనియర్ రిపోర్టర్ నిమ్మ బాల్ చందర్ రెడ్డి గురువారం హాజరై శు భాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు.

## మాణిక్ ప్రభు వీధి పోచమ్మ ఆలయంలో సరస్వతి ప్రార్ధన



తెలంగాణ పత్రిక డిసెంబర్ 12 జహీరాబాద్ లో మాణిక్ ప్రభు వీధి పోచమ్మ ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణంలో భాగంగా గణపతి ప్రార్థన సరస్వతి ప్రార్థన గురుప్రార్థన హనుమాన్ ప్రార్థన హను మాన్ చాలీసా పారాయణం లింగాష్టకం శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం అష్టాదశ పీఠ స్తోస్త్రం గాయత్రి మృత్యుంజయ మహా మంత్ర పారాయణం భజన కీర్తన నేడు వార్షికోత్సవ అమ్మవారికి ప్రత్యేక పూజలు ఒడిబియ్యం సమర్పణ ఇత్యాధి నిర్వహించడం కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఆలయం నెంబరు మహిళలు శివశక్తి టీం సంగమేశ్వర్ ఎంపీ శ్యామ్ రావు నర్సింలు అంబయ్య బుచ్చయ్య కాలనీ మహిళలు పిల్లలు పాల్గొన్నారు తదుపరి ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12:కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా, తాడ్వాయి మండలం, దేనికలను గ్రామానికి చెందిన చెవిటోళ్ల బాలయ్య, ( 59 ) సంవత్సరాలు అను వ్యక్తి గురువారం మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర గంటల సమయంలో, కామారెడ్డి లో ఉన్న కోర్టు రోడ్డు నుండి రైల్వే బ్రిడ్జి వైపుకు ఎక్కుతుండగా, అదే సమయంలో నిజాంసాగర్ ఎక్స్ రోడ్ నుంచి స్టేషన్ రోడ్డు వైపు వస్తున్న ఒక క్రేన్ నడిపే వ్యక్తి, తన వాహనాన్ని అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి, నడుచుకుంటూ వెళుతున్న చెవిటోల్ల బాలయ్యకు టక్కర్ ఇవ్వగా తీవ్ర రక్త గాయాలు అయినాయి. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించి చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందాడన్న రు. ఈ విషయం తెలిసిన అతని కూతురైన సాయి ప్రసన్న పోలీస్ స్టేషన్ కామారెడ్డి టౌన్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా, క్రేన్ నడిపే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



# తెలంగాణ దివాళా తీసిన రాష్ట్రం కాదు

## - దివ్యంగా వెలుగుతున్న రాష్ట్రం- ఆర్బిఐ తేల్చి చెప్పింది ఇదే

### – మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

సిద్దిపేట, డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక): తెలంగాణ దివాళా తీసిన రాష్ట్రం కాదు.., దివ్యంగా వెలుగుతున్న రాష్ట్రమని ఆర్.బి.ఐ రిపోర్టు తేల్చి చెప్పిందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ అబద్దాల పునాదులపై ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం... అబద్ధాలనే ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నదని ఆరోపించారు. నిజాన్ని అబద్ధంగా మార్చేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తుంటారు కానీ నిజం నిప్పు లాంటిదని, కొంత ఆలస్యంగా అయినా బయటకు వస్తుందని, అందరి కళ్ళు తెరిపిస్తుందని అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదికతో పదేళ్ల తెలంగాణ అభివృద్ధిపై, ఆర్థిక వృద్ధిపై కాంగ్రెస్ మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నది దుష్ప్రచారమేనని తేలిపోయిందని వివరించారు. తెలంగాణ దివాలా అంటున్న వారికి ఆర్బీఐ రిపోర్టు చెంపపెట్టు లాంటిదని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో సంపదను సృష్టించడం, దాన్ని రెట్టింపు చేయడమెలాగో దేశానికే తెలంగాణ చూపిందన్నారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రతి రంగాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారని ఆర్బీఐ విడుదల చేసిన 'హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్-2024' నివేదికలోని గణాంకాలు కండ్లకు కట్టినట్టు చెప్తున్నాయని పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో జీఎస్డీపీ, తలసరి ఆదాయం, విద్యుత్తు, సాగు విస్తీర్ణం, వ్యవసాయం, అటవీ విస్తీర్ణం, మూలధన వ్యయం, ఉపాధి అవకాశాలు ఇలా అన్నింటా తెలంగాణ రికార్డు సృష్టించి అభివృద్ధికి అర్థమేంటో చెప్పిందని తెలిపారు. కేసీఆర్ ఘనతకు, తెలంగాణ పదేళ్ల అభివృద్ధికి ఇంతకు మించిన తార్కాణం ఏం ఉంటుందని ప్రశ్నించారు. తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రం కాదని ఆర్బీఐ రిపోర్టుతో తేలిపోయిందని, దీనిపై కాంగ్రెస్ నేతలు ఏమంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ అప్పుల కుప్ప అని రాష్ట్ర పరపతిని, పరువును దిగజార్చారని వాపోయారు. ఏడు లక్షల కోట్ల అప్పు అని దుష్ప్రచారం చేశారని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ పేద రాష్ట్రమని ప్రచారం చేశారని విమర్శించారు. అసెంబ్లీ వేదికగా రాష్ట్రంపై తప్పుగా మాట్లాడారని పేర్కొన్నారు. ఆర్.బి.ఐ రిపోర్టుతో అవన్నీ పటాపంచల య్యాయని తెలిపారు. గత డిసెంబర్‌లో కాంగ్రెస్ సర్కారు విడుదల చేసిన శ్వేతపత్రం అబద్ధాల కర పత్రమని తేట తెల్లమైందని అన్నారు. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ మొత్తం అప్పులు రూ. 7 లక్షల కోట్లకు చేరాయన్న రేవంత్ ప్రభుత్వ ప్రకటన వాస్తవదూరమని రుజువైందని తెలిపారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ. 72,658 కోట్లుగా ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,22,499.20 కోట్లకు చేరినట్టు ఆర్బీఐ వెల్లడించిందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన అప్పు రూ.3,22,499 కోట్లు మాత్రమేనని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ విషప్రచారం చేయడాన్ని మానుకోవాలని హెచ్చరించారు. అప్పుల ద్వారా కేసీఆర్ సంపద సృష్టించి పేదలకు పంచారు అని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని ఆర్బీఐ తన నివేదికలో స్పష్టంగా చెప్పింద న్నారు. తెలంగాణ రాకముందు రాష్ట్రం పరిస్థితి ఎట్లా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ఆర్బీఐ కళ్ళు తెరిపించేలా చెప్పిందని పేర్కొన్నారు. ఆర్బిఐ నివేదిక ప్రకారం తెలంగాణ జీఎస్డీపీ 2014-15 లో 4.3 లక్షల కోట్లు అయితే అయితే 2023-24 నాటికి రూ.15.01 లక్షల కోట్లు అయి,249 శాతం పెరిగిందన్నారు .తలసరి ఆదాయం (ప్రస్తుత ధరల్లో) 2014-15 లో రూ.1,03,889 కాగా 2023-24 నాటికి 243 శాతం పెరిగి రూ.3,56,564 అయ్యిందని చెప్పారు. మూలధన వ్యయం 2014-15 లో 11,583 కోట్లు కాగా 578 శాతం పెరుగుదలతో 2023-24 నాటికి 78,611 కోట్లుగా ఉందన్నారు. స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 2014-15 లో 9,470 మెగావాట్లు ఉంటే 2023-24 నాటికి 19,519 మెగావాట్లతో 106 పెరుగుదల నమోదు అయ్యిందన్నారు. తలసరి విద్యుత్తు వినియోగం 2014-15 లో 1,151 యూనిట్లు ఉంటే 2023-24 నాటికి 108 శాతం పెరుగుదలతో 2,398 యూనిట్లు ఉందని చెప్పారు. 2014-15 లో 78.18 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీటి సదుపాయం ఉండగా 2023-24 నాటికి 105 శాతం పెరిగి 1.6 కోట్ల ఎకరాలకు అందుతున్నదన్నారు. సాగు విస్తీర్ణం 2013-14 సంవత్సరంలో 1.55 కోట్ల ఎకరాలు కాగా 2022-23 నాటికి 47.74 శాతం పెరిగి 2.29 కోట్ల ఎకరాలు అయ్యిందని చెప్పారు. 2013-14 – 91 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా 2023-24 లో రెండు కోట్ల టన్నులు ఉత్పత్తి తో 119 శాతం పెరుగుదల నమోదు అయ్యింది అని చెప్పారు. నిరుద్యోగులు (ప్రతీ వెయ్యిమందికి) పట్టణ ప్రాంతాల్లో 2017-18 లో 94 మంది కాగా 2023-24 లో 73 నమోదు అయి 28.76 శాతం తగ్గినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 2017-18 లో ప్రతి 1000 మందికి 65 మంది నిరుద్యోగులు ఉండగా 2023-24 నాటికి 83.7 శాతం తగ్గుదలతో నిరుద్యోగులు 35 కు తగ్గారని చెప్పారు. వైద్యంపై ప్రభుత్వ ఖర్చు 2014-15 రూ. 2,650 కోట్లు కాగా 2019-20 నాటికి రూ. 7,303 కోట్లతో 175.5 శాతం పెరిగిందని చెప్పారు. ప్రతీ వెయ్యి మందికి నవజాత శిశుమరణాలు2014 -15లో 35 ఉండగా 2019-2020 66.6 శాతం తగ్గుదలతో 21 గా నమోదు అయ్యిందని చెప్పారు. మాంసం ఉత్పత్తి 2014-15 లో 5 లక్షల టన్నులు అయితే 2022-23 లో 100 శాతం పెరుగుదలతో 10 లక్షల టన్నులు అయ్యిందన్నారు. రోడ్ల పొడవు 2014-15 సంవత్సరంలో 92,215 కిలోమీటర్లు ఉండగా 2023-24 సంవత్సరంలో52.42 శాతం పెరుగుదలతో 1,40,555 కిలోమీటర్లు అయ్యిందని చెప్పారు. అటవీ విస్తీర్ణం 2014-15 లో 80,400 హెక్టార్లు ఉంటే 2022-23 సంవత్సరంలో 2,94,800




హెక్టార్లుకు పెరిగి 266 శాతం పెరుగుదల నమోదయింది అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఆస్తులు సృష్టించాం. సంపద పెంచాం. పేదలకు పం చాం అని చెప్పారు. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి లక్షల కోట్ల ఆస్తులను సమకూర్చిందనే వాస్తవాలను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే వెలుగు చూడనివ్వడం లేదని, కనీసం చర్చకు రానివ్వడం లేదు అన్నారు. "కాళేశ్వరానికి రూ.94,000 కోట్లతో లక్షల కోట్ల విలువైన ఆస్తులను సాధించాం. మిషన్ భగీరథకు రూ. 28,000 కోట్లు, పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రూ. 27,554 కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ. 8056 కోట్లు,దేవాదుల ప్రాజెక్టు రూ. 6,000 కోట్లు,సమ్మక్క సాగర్ రూ. 2,000 కోట్లు, మహబూబ్ నగర్ పెండింగ్ ప్రాజెక్టుల కోసం రూ.4,000 కోట్లు ఖర్చు చేసి ఆరున్నర లక్షల ఎకరాలకు సాగు నీరందిం చాం" అని చెప్పారు.

"తుమ్మిళ్ల, భక్త రామదాసు ప్రాజెక్టులు పూర్తి కావ చ్చాయి. ఆర్ అండ్ బీ 8,200 కిలోమీటర్లు డబుల్ లైన్, 321 కి.మీ ఫోర్ లైన్, 382 బ్రిడ్జిలను బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది"అని తెలిపారు. దేవాలయాల నిర్మాణానికి రూ.2,800 కోట్లు, రైతు బంధుకు రూ.72,972 కోట్లు, రైతు బీమా రూ.6,800 కోట్లు, రైతు రుణ మాఫీ కోసం రూ.29 వేల కోట్లు, ఉచిత కరెంట్ కు రూ.61వేల కోట్లు,గొర్రెల పంపిణీకి రూ.5 వేల కోట్లు, ఆసరా పింఛన్లకు రూ.61 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం, పటిష్టమైన భద్రత కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, జిల్లాకు ఒక నర్సింగ్ కాలేజీ, జిల్లాకు ఒక కలెక్టరేట్ జిల్లాకు ఒక ఎస్పీ కార్యాలయం, వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటు చేశామన్నారు. 68 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న వరి ఉ త్పత్తిని, 2 కోట్ల మెట్రిక్ టన్నులకు పెంచినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇంత అభివృద్ధి జరిగినా, తెలంగాణ దివాళా రాష్ట్రమని దుష్ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్రంపై ఈ దుష్ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు.

## 15న జరిగే ప్రజామహ సభకు తరలిరావాలి

### - డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్12(తెలంగాణ పత్రిక):ఈ నెల 15 సిద్దిపేట విపంచి కళా నిలయంలో గద్దర్ ఫౌండెషన్ అధ్వర్యంలో జరిగే ప్రజా మహసభలో ప్రజా యుద్ద నౌక గద్దరన్న రచించిన నాలుగు పుస్తకాలను అవిష్కరించనున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తెలిపారు. గురువారం నాడు గద్దర్ ప్రజామహసభ కరపత్రాలను దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, రాయపోల్ మండలం పెద్ద అరేపల్లి గ్రామంలో, దౌల్తాబాద్ మండల్ సూరంపల్లి గ్రామ అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ఈ నెల 15 న ఆదివారంనాడు ఉదయం పది గంటలకు సిద్దిపేట బైపాస్ రొడ్డులోని విపంచి కళా నిలలయం లో జరిగే ప్రజా మహసభ కు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ మహ సభ కు ముఖ్య అతిధి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరిష్ రావు, ప్రెస్ అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాహిత్య అకాడమి మాజి చైర్మన్ నందిని సిధారెడ్డి,కవి,గాయ



కులు ,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ సాంస్కృతిక సారధి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్,గద్దర్ ఫౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి,గద్దర్ కుమారుడు జి.వి.సూర్యకిరణ్ ,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ మహ సభ లో గద్దర్ రాసిన పుస్తకాలైన పాటల జీవకణం,తరగని గని,లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను అవిష్కరించనున్నామన్నారు. ఈ మహసభ ను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు,ప్రజా సంఘాలు దళిత, బహుజన సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టరాజు, విలేకరులు, కనుకస్వామి, శ్రీనివాస్, మాల మహనాడు నాయకులు భాస్కర్, బొల్లం రాజేష్,నాయకులు రాజు,రమేష్,లింగం తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### -రూ.3,744 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్ళు స్వాధీనం





చిన్నకోడూరు, డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చిన్నకోడూర్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఆరుగురుని అదుపులోకి తీసుకున్నామని, ఒక వ్యక్తి పారిపోయాడని తెలిపారు. అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.3,744 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, చిన్నకోడూరు పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే.. లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లకు 8712667445, 8712667446, 8712667447 సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## కీళ్ళ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి కుటుంబానికి బియ్యం వితరణ

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 12: ఎల్లారెడ్డి పేట మండలంలోని గురువారం రోజున రాచర్ల గొల్లపల్లి అంబేద్కర్ నగర్ కు చెందిన దాసరి దేవయ్యగత కొద్దిరోజులుగా కీళ్ల వ్యాది బారిన పడ్డాడు . ఏ పని చేసుకునే పరిస్థితిలో లేనందున ఆయన కుటుంభ ఆర్థిక పరిస్థితి దీనంగా మారడంతో గ్రామానికి చెందిన చైతన్య యూత్ సభ్యులు 25 కిలోల బియ్యం , రాచర్ల గొల్లపల్లి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ నాయకులు అందె సురేష్,వెంకటేష్ లు మరో25 కిలోల బియ్యం వితరణ చేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. దాసరి దేవయ్య దీన పరిస్థితిని గుర్తించి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు కోరారు. తమ కుటుంబానికి బియ్యం వితరణ చేసిన తమ ఔదార్యాన్ని చాటుకున్న యువకులకు దాసరి దేవయ్య దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.



## రైలులో అక్రమంగా తరలిస్తున్న 230 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్సై విక్రమ్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12: గురువారం మహారాష్ట్ర నుండి సికింద్రాబాద్ వెళ్తున్న దేవగిరి ఎక్స్ప్రెస్ రైలులో ఎక్కువ మోతాదులో అనుమాన స్పదంగా సంచులు కనిపించడంతో రైల్వే పోలీసుల సమాచారం మేరకు కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ తన సిబ్బంది అలాగే రైల్వే పోలీసు లతో 12 గంటల 30 నిమిషాల సమయంలో కామారెడ్డి రైల్వే స్ స్టేషన్లో నిలపడంతో రైలులో తనిఖీలు చేయగా అందులో నాటు సారా తయారీకి ఉపయోగించే 100 కిలోలనల్ల బెల్లం 130 ,కిలోల బెల్లం పట్టికను స్వాధీనం చేసుకున్నామని అలాగే బెల్లాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తులు సరుకును ఒకచోట ఉంచి మరోచోట కూర్చుని ఉంటారని స్టేషన్లో 10 నిమిషాల సమయం రైలు నిలిపి ఉం డడంతో రవాణా చేస్తున్న వ్యక్తులను పట్టుకోలేకపోయామని ఈ అక్రమ రవాణా ఎవరు చేస్తున్నారు ఎక్కడి నుండి చేస్తున్నారని దానిపై రైల్వే పోలీసులు ఎక్సైజ్ శాఖ విచారణ జరుపుతున్నామని ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ తెలియజేశారు. తనిఖీలలో రైల్వే ఎస్సై రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

## ముధోల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సంజీవ్ కుమార్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 12:- ముధోల్ నియోజకవర్గం కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్ కి ఎస్సై గా గురువారం పదవి బాధ్యతలను చేపట్టారు. నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై ముధోల్ పోలీస్ స్టేషన్ కి వచ్చారు. దింతో ముధోల్ సిఐ మల్లేష్ కి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఎస్సై సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, తన వృత్తి నియమ నిబంధనలను సక్రమంగా పాటిస్తూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి నిర్మల్ జిల్లా పోలీస్ మీ పోలీస్ అనే అంశంలో భాగంగా ప్రజలకి చేరువై సమస్య పరిష్కారం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి తన వంతుగా న్యాయం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



## నిబంధనల ప్రకారం గ్రూప్ -2 పరీక్షలుపకడ్బందీగానిర్వహించాలి





### -అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఏఎస్పీ చంద్రయ్య

సిరిసిల్ల, డిసెంబర్12.(తెలంగాణ పత్రిక):ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లాలోని అన్ని కేంద్రాల్లో గ్రూప్ -2 నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఏఎస్పీ చంద్రయ్య ఆదేశించారు. గ్రూప్ -2 పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అబ్జర్వర్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, చీఫ్ సూపర్ ఇండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, లోకల్ రూట్ ఆఫీసర్లకు గురువారం శిక్షణ ఇచ్చారు. పరీక్ష కేంద్రంలో నిర్వర్తించాల్సిన విధులపై వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, టీజీ పీఎస్సీ ఆదేశాల మేరకు జిల్లాలో 15-12-2024 ఆదివారం ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 03.00 నుంచి 05.30 వరకు, 16-12-2024 సోమవారంఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 03.00 నుంచి 05.30 వరకు పరీక్షలు నిర్వహించను న్నామని తెలిపారు. పరీక్షకు మొత్తం 7163 మంది పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని స్పష్టం చేశారు. జిల్లాలో 26 కేంద్రాలు..ఉదయం 09.30 గంటల తరువాత, మధ్యాహ్నం 02.30 గంటల తరువాత అభ్యర్థులకు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం అబ్జర్వర్స్ 26, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 26 చీఫ్ సూపర్ ఇండెంట్స్ 26 ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పరిశుభ్రత పనులు చేయించాలని, సెస్ అధికారులు కరెంట్ సరఫరాలో లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.ఒక రోజు ముందే చూసుకోవాలి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరీక్ష కేంద్ర చిరునామా సరిచూసుకోవాలని పేర్కొన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున అభ్యర్థులు పరీక్ష రోజు నిర్దేశించిన సమయాన్ని కంటే ముందే చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ గుర్తింపు కార్డులు మినహా ఏమీ వెంట తీసుకురావద్దని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపర్డెంట్లు , ఆర్డీఓ, జేఎన్టీయూ అగ్రహారం కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీలో చేరిన కోనేరు శశాంక్



కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 12.కోటగిరి మండలంలోని ఎత్తోండ క్యాంప్ చెందిన ప్రవాస భారతీయుడు (ఎన్నారై) కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు అరుణతార ఆధ్వర్యంలో బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఆయన మాట్లాడుతూ... నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయటానికి శాయా శక్తుల కృషి చేస్తానని అన్నారు. యువత నరేంద్ర మోడీ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామిగానిలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలోని బిజెపి పార్టీని బలోపేతం చేయుటకు కష్టపడతానని పాత్రికేయులతో తెలిపారు. కోనేరు శశాంక్ పేరుమీద చారి ట్రబుల్ ట్రస్ట్ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. కోటగిరి బిజెపి పార్టీ అధ్యక్షులు కోనేరు శశాంక్ పార్టీలో చేరినందుకు స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ వర్ని నసుర్లబాద్ మండలాల అధ్యక్షులు శంకర్ సున్నం సాయిలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు కోసం యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 12)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు బోయినిపల్లి రైతు వేదిక లో ఆయిల పామ్ సాగు చేసిన రైతులకు, ఆసక్తి ఉన్న రైతులకు ప్రీ యునిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఏ ఈ ఓ శ్రీదేవి, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్, వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది. ప్రీ యూనిక్ కంపనీ ప్రతినిధి శ్రీకాంత్ మాట్లాడుతూ బోయినిపల్లి మండలం లో గత సంవత్సరం నుండి ఇప్పటి వరకూ సుమారు 256 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్నారు. 2025 వ సంవత్సరంలో సుమారు 160 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట దిగుబడి మొదలవుతుంది.ఆయిల్ పామ్ సాగు చేయడానికి రైతులు అందించవలసిన డాక్యుమెంట్స్, రాయితీ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.ఆయిల్ పామ్ సాగు చేయడానికి ఆసక్తి ఉన్న రైతులు క్రింద తెలిపిన డాక్యుమెంట్లు జిరాక్స్ కాపీలను మరియు డిడి ఇచ్చి దరఖాస్తు చేసుకోవలెను. ఆధార్ కార్డు జీరాక్స్,బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్,పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీ లేదా 1-బి కాపీ జిరాక్స్, పాస్ సైజు ఫోటో-3డిడి తీయవలసిన చిరునామా:డి ఏచ్ ఎస్ ఓ రాజన్న సిరిసిల్ల .ఆయిల్ పామ్ సాగు కు ఉద్యాన శాఖ అందించు రాయితిలు:ఒక మొక్క ఖరీదు 193 రూపాయలు దానిలో రైతు చెల్లించవలసినది 20 రూ?లు మాత్రమే. మిగిలినది ప్రభుత్వం రాయితి అందిస్తుందిఎకరానికి 50 మొక్కలు.( రైతు వాటా 20 ఐ 50 = 1000 ఎకరానికి 1000 రూపాయలు ),4 సంవత్సరాల వరకు ఆయిల్ పామ్ సాగు మరియు అంతర పంటల సాగు నిర్వహణ ఖర్చు ఇవ్వబడును.( ఆయిల్ పామ్ సాగుకు రూ. 2100 ఎకరాకు మరియు అంతర పంట సాగుకు రూ.2100 ఎకరాకు.మొత్తం ఎకరానికి 4200 రూ౹ఎలు సంవత్సరానికి ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాలో వేస్తుంది)రెండవ సంవత్సరం పైన తెలిపినవిధంగా ఎకరానికి ?4200 ఇస్తుంది,మూడవ సంవత్సరం : పైన తెలిపిన విధంగా ఎకరానికి ?4200 ఇస్తుంది. నాల్గవ సంవత్సరం : పైన తెలిపిన విధంగా ఎకరానికి ? 4200 ఇస్తుందిడ్రిప్ సేద్యంద్వారానీరుఅందించుటకు 80% నుండి 100% వరకు రైతుకేటగిరినసురించి రాయితీ యివ్వబడును.తోట నాటిన 3 సంవత్సరాల తర్వాత దిగుబడి ప్రారంభమై 25 సంవత్సరాల వరకు కొనసాగును. మొదటి 3 సంవత్సరాల వరకు అన్ని రకాల కూరగాయలు, వేరుశనగ, సొయా, ప్రత్తి, పెసర, మినుములు, శనగ, కుసుమ, పసుపు, జొన్నలు, మక్కలు, సజ్జ, ఎర్ర జొన్నలు మొదలగు మెట్ట పంటలను అంతరపంటలుగా వేసుకోవచ్చు.( గమనిక: లివరి మరియు చెరుకు పంటను అంతర పంటలుగా సాగు చేయరాదు)నాలుగు సంవత్సరాల తర్వాత కూడా దుక్కి దున్నకుండా అంతర పంటలుగా కోకో, మిరియాలు, జనిజాపత్రి సాగు చేయవచ్చు.. అలాగే దేశీ కోళ్ళు, పాడి పరిశ్రమ, మేకల పెంపకం చేయవచ్చు.పది నుండి పదిహేను వేల పెట్టుబడితో ఒక ఎకరానికి 10 టన్నుల దిగుబడి మరియు ఒక 1.00 లక్ష రూపాయల ఆదాయాన్ని పొందవచ్చు అని రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఇదివరకు సాగు చేసిన రైతుల సందేహాలు నివృత్తి చేశారు, కొత్తగా ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు ముందుకు రావాలని రైతులను కోరారు. వరిలో కొయ్యకల్లు కాల్చ వద్దని, కలియ దున్నాలని, ఆఖరి దుక్కిలో జింక్ సల్ఫేట్ వాడాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆపద్బాంధవుడు సంద్రుగు శ్రీకాంత్



డిసెంబర్ 12 ( తెలంగాణా పత్రిక )చేగుంట : చెగుంట మండల్ ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చేగుంట యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ గ్రామంలో దయల లక్ష్మమ్మా మరియు దయాల బాలకృష్ణ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాకనియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్నాయకుడుసంద్రుగుశ్రీకాంత్. 50కిలోలబియ్యం. అందజేయడం జరిగింది ఇట్టి ఈకార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు,పర్ర ఆగం, ఉల్లితిమ్మెపల్లీ విలేజ్ ప్రెసిడెంట్ ఎర్ర రాజ్ కుమార్ ,సంద్రుగు వెంకటేష్ , సాయికుమార్, పంద్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ మెయిన్స్లో సత్తా చాటిన తెలంగాణ అభ్యర్థులు.. అభినందించిన సీఎం

3%ష్ర్తతీ జవీ =వఝుత్ష్ర =వ౯౯ఎ% : యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది తొలి సారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది.సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఈ ఏడాది తొలిసారిగా అమలు చేసింది. సింగరేణి సంస్థ అధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వీరికి చెక్కులు పంపిణీ చేశారు.రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ బానోతు నాగ రాజా నాయక్.

## రైతుల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### -రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



తెలంగాణ పత్రిక 13 మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తమ సమస్యలపై ధర్నా చేపట్టింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వార్ల వెంకటయ్య మాట్లాడుతూ రైతుకు చట్టబద్ధంగా ఇన్సూరెన్స్ కల్పించాలని, ఎకరాకు పంట రుణం రెండు లక్షలు ఇవ్వాలని, రైతులను మోసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు అన్నారు. తప్పుడు కొలతలు, రికార్డుల్లో తప్పులు రాసి రైతులను వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.అదేవిధంగా అసైన్మెంట్, ఆర్ ఓ ఆర్, సీలింగ్ యాక్ట్, ఆర్టిఏ చట్టాలను ధిక్కరించిన రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి భీమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ధర్నా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 12 తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా లో ధర్నా చౌక్ లో 06 వరోజు సమ్మె లో భాగంగా నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ..తమ సమస్యలు ప్రభుత్వందృష్టికి ముఖ్యమంత్రి ష్టికి తీసుకెళ్ళేందుకుగానువినూత్నమైనరీతిలోనిరసనలుతెలుపుతున్నామనా న్నరు. తక్షణమేప్రభుత్వంరెగ్యులరైజ్చేయాలనిడిమాండ్చేశారు. ఈయొక్కకార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు విజయ్, కోశాధికారి ప్రసాద్ , అంజయ్య , రమేష్ , రాజన్న ప్రభురవికిరణ్ రవిగౌడ్ ,అంబదాస్ రావు, భూపేందర్ ,యూసుఫ్ అలీ, అంబాధస్ రావు , పవిత్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## మానేపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించిన వెల్దుర్తి మండల పశు వైద్యాధికారి రేఖా రసజ్ఞ





వెల్దుర్తి మండలం డిసెంబర్ 12 తెలంగాణ పత్రికవెల్దుర్తి మండలం మన్నేపల్లి గ్రామంలో ఉచితంగా పశువులకు గర్భకోశ నివారణకు సంబంధించి ( ఫెర్టిలిటీ ) క్యాంపు ని మండల పాశువైద్యాధికారి రేఖ రసజ్ఞ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమము ను ఉద్దేశించి మండల పశువైద్య అధికారి మాట్లాడుతూ గోజాతి మరియు గీత జాతి పశువులలో గర్భకోశ వ్యాధులకు సంబంధించి వైద్యం అందించడం జరిగింది. పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు చేశారు.ఈ వ్యాధులు రావడం వలన చూలు నిలబడక, ఎదకు రాకపోవడం, తిరిగి పొర్లడం, వంటి సమస్యల గురించి రైతు సోదరులకు వివరించి అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. మొత్తంగా ఈ ఫెర్టిలిటీ క్యాంపులో 120 పశువులు కు వైద్యం అందించడం జరిగింది. పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో వి ఎల్ వో ఫజల్, గోపాల్ మిత్ర, సూపర్వైజర్ సత్యనారాయణ, గోపాల, నవీన్, రమేష్,భాస్కర్, పశు వైద్య సిబ్బంది వెంకట్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని మంత్రి తుమ్మలకు

( తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 12) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఆటో కార్మికులకు అంగన్వాడీ, ఆశ,మున్సిపల్, కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని %×చీఖజ% అధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా %×చీఖజ% ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పార్లమెంటు అధ్యక్షులు బొల్లిని నాగరాజు యాదవ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు మరియు సంక్షేమ బోర్డు ఆటోనగర్ లు ఏర్పాటు చేసి ఇండ్లు లేని ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని ,అదే విధంగా రాష్ట్రంలో అంగనవాడీ, ఆశ, మున్సిపల్, కాంట్రాక్ట్ రంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మానిఫెస్టో పొందుపరిచారని సంవత్సరం పూర్తి అయిన ఇంతవరకు వాటి విధివిధానాలు రూపొందించలేదని కావున తక్షణమే కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో %×చీఖజ% నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, జిల్లా కోశాధికారి లోటస్ బాబా నగర ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభాకర్ రూరల్ మండల అధ్యక్షులు మధుగౌడ్ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దల నగేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు యం వెంకట్ నాయుడు ,రాజు తదితరులు పాల్గొన్నారు

## పట్టాలిచ్చిన ఇండ్ల స్థలాన్ని పంపిణీ చేయాలి..

### - సిపిఎం జిల్లా నేత రాజన్న.
### -బాధితులు తహసీల్ ఎదుట ధర్నావినతి..నెల్లికుదురు



డిసెంబర్ 12(తెలంగాణ పత్రిక) ప్రభుత్వం 1998లో పేదలకు ఇండ్లస్థలాల కోసం కొనుగోలు చేసి పట్టాలు ఇచ్చిన 60 మందికి చెందిన భూమిని వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన ఇళ్ల స్థలాల పట్టాదారులు సిపిఎం ఆధ్వర్యంలో తమకు స్థలాలను పంపిణీ చేయాలని కోరుతూ గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ మేరకు తాసిల్దార్ కోని చింతల రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజన్నమాట్లాడుతూ..ఆస్థలాన్నికొందరువ్యక్తులుఆక్రమించుకుంటున్నారని చెప్పినా కన్నెత్తి చూడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని చర్యలు తీసుకుని పేదలకు పంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు నాయకులు బాబు గౌడ్ లబ్ధిదారులు నరసయ్య మైసరాములు బండి సోమయ్య సైదమ్మ జయమ్మ ప్రభాకర్ పద్మ వెంకటయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గం.. రాజమార్గం-కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు

**-జిల్లా ఎస్పీ జానకి షర్మిల**
**-ఈనెల 14న జరుగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి**



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 12:- చాలా కాలంగా కోర్టులో పెండింగ్ లో వున్న కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారన్నారు. జిల్లా ఎస్పీ. డిసెంబర్ 14వ తేదిన అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షిదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని. "రాజీ మార్గం.... రాజ మార్గమని" చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారికి సమాచారం ఇచ్చి రాజీ కి అవకాశం కల్పిస్తారని సూచించారు.మరిన్ని వివరాలను కొసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా ఎస్పి జానకీ షర్మిల తెలియజేసారు.

# విరాళంగా అందజేసిన డబ్బులు ఏమయ్యాయి..?

**-2019 లో మా అమ్మానాన్న ఫౌండేషన్" ఆధ్వర్యంలో 35వేల రూపాయలు అందజేత**
**-సంవత్సరాలు గడిచినప్పటికీ ఆ డబ్బులు వినియోగించలేదు**
**తిరిగి ఇవ్వాలని కోరితే తెలియదు అంటున్నారు**
**- ఫౌండేషన్ చైర్మన్ ఎం ఆంజనేయులు**



2019 లో 35 వేల రూపాయలు అందిస్తున్నట్లు ఉన్న ఫోటో-అందులో అధికారులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 12 మా అమ్మానాన్న ఫౌండేషన్ ఏర్పాటు చేసుకుని పేదలకు అనాధలకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు గాను నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం ధర్మవరం గ్రామానికి చెందిన ఎం ఆంజనేయులు 2019లో 35వేల రూపాయలను గ్రామస్తులకు విరాళంగా అందజేశారు ఆ డబ్బులను సేవా కార్యక్రమాల కొరకు లేదా అభివృద్ధి కార్యక్రమాల కొరకు వినియోగించాలని కోరారని తెలిపారు. కానీ గ్రామాలను పాలించే "వీడిసి అనే పెనుభూతం" అలాంటి డబ్బులను ఉంచే ప్రయత్నం చేస్తుందని భావిస్తున్నారా అంటే ఒక్కరు కూడా అవుననే సమాధానం ఇవ్వడం లేదన్నారు. తను 35 వేల రూపాయలను విరాళంగా ఇస్తున్న సమయంలో ఈవోపీఆర్బి వెంకటరమణయ్య పంచాయతీ కార్యదర్శి సురేష్ రావు గ్రామ సర్పంచ్ మంద శారద లు ఉన్నట్లు తెలిపారు. ఇప్పుడు అదే విషయమై 35,000 దీని కొరకు వినియోగించారు తెలుసుకుందామని వెళితే అసలు ఆ డబ్బులు ఎవరి దగ్గర ఉన్నాయో ఎవరు ఆ డబ్బులను వినియోగించుకున్నారు తెలియడం లేదని అటు నుంచి సమాధానం రావడంతో ఇదే విషయమై లోకేశ్వరి మండల ఎంపీడీవోను మరియు ఈవోపీఆర్డి గా విధులు నిర్వహిస్తున్న అధికారులను వివరణ కోరితే ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని వాపోయారు. ఇంత జరుగుతున్న అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం దేనికి సంకేతమో అర్థం కావడం లేదని మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం ఆంజనేయులు అప్పట్లో తను విరాళంగా ఇచ్చిన ఫోటోను "తెలంగాణ పత్రిక"కు అందివ్వడం జరిగింది. మరి తను ఇచ్చిన 35వేల రూపాయలు గ్రామాభివృద్ధి కమిటీ వారు ఖర్చు చేశారా లేక అప్పట్లో పనిచేసిన సెక్రటరీ ఈవోపీఆర్డి వారు ఖర్చు చేశారా అనే కోణంలో వివరణ కోరడానికి ఆఫీసర్ చుట్టూ తిరిగితే మాత్రం ఫలితం శూన్యం దీంతో చేసేదేమీ లేక అప్పట్లో విధులు నిర్వహించిన వారిపై ఆ డబ్బులు ఏమయ్యాయో కనుక్కునే ప్రయత్నంలో భాగంగా జిల్లా కలెక్టర్ కి సైతం ఫిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పుకొస్తున్నారు. ఒకవేళ మా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం ఆంజనేయులు ఫిర్యాదు చేసినట్లయితే అప్పటి అధికారులపై ఇప్పుడు స్పందించని అధికారులపై సైతం ఫిర్యాదు చేయాల్సి వస్తుంది.

# మీడియా మిత్రులకు రక్షణ కల్పించాలి.

**-జిపిస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదోర..**



వెంకటాపురం( తెలంగాణ పత్రిక )డిసెంబర్12ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని గురువారం విశ్రాంతి భవన ఆవరణలో పత్రిక ప్రకటన ద్వారా జిపిస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిది పై దాడి హెయమైన చర్య అన్నారు.సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిది తలపై విచక్షణరహితంగా దాడి చేసిన మోహన్ బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీడియా ద్వారా ప్రతి సమస్యలను తెలియజేసే మీడియా పై దాడి చేయడం సబబు కాదని అయన మండి పడ్డారు. ఏజెన్సీ సమస్యలు మీడియా ద్వారా నే పరిస్కారం అవుతాయని అయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర కేయులకు రక్షణ కల్పించాలని అన్నారు. సినీ నటుడు మోహన్ బాబుమీడియా ప్రతినిది పై దాడిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడి సంఘటనలు రాష్ట్రం లో మరల పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు ఏర్పాటు చేసి క్రిమినల్ కేసు పెట్టాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అర్ధరాత్రి పోలీస్ సిబ్బంది విధులను ఆకస్మిక తనిఖీ

**-జిల్లా ఎస్పీ టి ,శ్రీనివాస రావు**



డిసెంబర్, 12గద్వాల్ (తెలంగాణ పత్రిక)గద్వాల్ పట్టణ నైట్ పెట్రోలింగ్ , బ్లూ కోల్ట్స్, గస్తీ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు స్వయంగా వెళ్లి బుధవారం అర్ధ రాత్రి అకస్మిక తనిఖీలు చేశారు. అందులో భాగంగా గద్వాల్ పట్టణం లోని రాజీవ్ చౌక్, గాంధీ చౌక్, కృష్ణ వేణి చౌక్, బీరెల్లి రోడ్డు, రైల్వే స్టేషన్, న్యూ హౌసింగ్ బోర్డు ప్రాంతాలలో తిరుగుతూ అక్కడి సిబ్బంది నిర్వహిస్తున్న గస్తీ, బ్లూ కోల్ట్స్ ,పెట్రోల్లింగ్, ఫుట్ పెట్రోలింగ్ విధులను అకస్మిక తనిఖీ చేసి, వారు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారు, రాత్రి సమయాలలో తిరిగే వారిని, వాహనాలను ఏలాంటి తనిఖీలు చేపడుతున్నారు, లాడ్జి లలో ఏలాంటి తనిఖీలు చేపడుతున్నారు,అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పాపిలాన్ డివైస్ ను ఉపయోగించి ఫ్రింగర్ ప్రింట్ తీసుకునే విధానాలను, పాయింట్ బుక్స్ విజిటింగ్ ను, ఫూట్ పెట్రోలింగ్ జరిగే తీరును పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ రాత్రి సమయాల్లో రోడ్ల పై గాని, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాలలో,కాలనీలలో తిరిగే వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమానాస్పద%శీ% గా కనిపిస్తే తప్పనిసరిగా పాపిలాన్ డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్స్ తీసుకొని యాప్ లో చెక్ చెయ్యాలని సూచించారు. అలాగే రాత్రి సమయంలో ఇసుక, మోరం అక్రమ రవాణా పై దృష్టి పెట్టాలని, అనుమతి లేని వాటిని నైట్ డ్యూటీ అధికారులకు అప్పగించాలని ఆదేశించారు.రైల్వే స్టేషన్ ను సందర్శించి గస్తీ, ఫూట్ పెట్రోలింగ్ సిబ్బందిని ఆకస్మిక తనిఖీ చేశారు. రాత్రి 11 గంటల నుండి 3 గంటల సమయాల్లో ఎన్ని ట్రైన్స్ వస్తాయి, ఎంత మంది ప్రయాణికులు దిగడం, ఎక్కడం జరుగుతుంది, ట్రాక్ వెంబడి గస్తీ విధులు ఎలా నిర్వహిస్తున్నారు వంటి వివరాలు పరిశీలించి ప్రాపర్టీ నేరాల పకడ్బందీ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తల పై నైటీ డ్యూటీ ఇంచార్జి అధికారి ధరూర్ ఎస్సై షుకూర్ కు పలు సూచనలు చేశారు.అనంతరం గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను అకస్మిక తనిఖీ చేసి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని గస్తీ, బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ డ్యూటీలు నిర్వహించబడుతున్నాయి,ఎంత మంది డ్యూటిలలో అన్నారు, నైట్ వాచ్ డ్యూటీ అధికారులను తనిఖి చేసి ఎస్సై కళ్యాణ్ కుమార్ కు పలు సూచనలు చేశారు.

# సోమన్న ఆలయాన్ని సందర్శించిన ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి డిసెంబర్(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిసోమనాథుడికి,వేద పండితుల మంత్ర ఉత్సరణల మధ్య భక్తి శ్రద్ధలతో,అభిషేకాలు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమా%శీ%ల్ల ఝాన్సీ రెడ్డి. ఆలయంలోకి విచ్చేస్తున్న ఝాన్సీ రెడ్డికి పండితులు పూర్ణ కుంభలతో,స్థానిక, ప్రజలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ రెడ్డితో పాటు ఆలయ పూజారులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజంలో సామాజిక సేవలు అందించడం అభినందనీయం







**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12: గురువారం స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 25 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోటరీ వరంగల్ సెంట్రల్ క్లబ్ రోటేరియన్ జూలూరు కృష్ణమూర్తి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా దృక్పథంతో రోటరీ క్లబ్ ద్వారా విద్య, వైద్యం, పర్యావరణం వంటి అంశాలలో సమాజ చేయడం జరుగుతున్నాయని కొనియాడారు. ముున్ముందు కూడా రోటరీ క్లబ్ ద్వారా సమాజ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, రొటీరియన్ కోరే చంద్రమౌళి వరంగల్, జి.జ్ఞాన ప్రకాష్ అసిస్టెంట్ గవర్నర్,క్లబ్ సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి సబ్బని కృష్ణ హరి, సీనియర్ రోటీరియన్ శ్రీశైలం, ప్రోగ్రాం చైర్మన్ పి.సత్యం, ధనుంజయ, బాలకిషన్, నాగభూషణం, డి.వి. వెంకటరాజం, భాస్కర్, జైపాల్ రేడ్డి , చంద్రశేఖర్, హెచ్.ఎన్.రెడ్డి, శంకర్, విద్యార్థినులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలను ప్రారంభించినఅలంపూర్ఎమ్మెల్యే విజయుడు





డిసెంబర్, 12గద్వాల్/మనవపాడు (తెలంగాణ పత్రిక)జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే విజయుడు గురువారం ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడలపై శిక్షణ పొంది జిల్లా రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకునే అవకాశం ఉన్నది. కావున విద్యార్థులు క్రీడల పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల క్రీడా విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడును ఉపాధ్యాయులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు

# మారుమూల గిరిజన ప్రాంత హాస్టల్లోపూర్తిస్థాయి వసతులు కల్పించాలి.

**-విద్యార్థుల స్నానాలకు వేడి నీటి సౌకర్యం కల్పించాలి :గురజాల శ్రీధర్ డిమాండ్ చేయడం**





సిరిసిల్ల, డిసెంబర్ 12.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లాలో మండలాల వారీగా ఉన్న గిరిజన హాస్టల్ లో విద్యార్థి విద్యార్థును లకు చలికాలం వేల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు స్నానాలకు, వేడి నీటి సౌకర్యం కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలి, అలాగే విద్యార్థులకు చలిని తట్టుకునే విధంగా హాస్టల్లో దుప్పట్ల సౌకర్యం కూడా కల్పించాలని తదితర సమస్యలు ఏవైనా ఉన్న యుద్ధప్రాతిపదిగిన పరిష్కరించాలని, ముందుగా వెంటనే చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని బెషరతుగా విద్యార్థులకు వేడి నీటి సౌకర్యం కల్పించాలని విద్యాశాఖ జిల్లా అధికారులను డిఈఓ జిల్లా సిపిఎం పార్టీ పక్షాన విద్యార్థుల పక్షాన పత్రిక ముఖంగా జిల్లా కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ డిమాండ్ చేయడం జరుగుతుంది.

# డిగ్రీ కళాశాల అధ్యాపకునికి నారాయణ కు డాక్టరేట్.



జహీరాబాద్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 12 నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న జి నారాయణ కు ప్రఖ్యాత జగదీశ్ ప్రసాద్ జబర్మల్ టిబ్రేవాల యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది."తెలంగాణ రాష్ట్రంలో సూక్ష్మ విత్తం పనితీరు సంగారెడ్డి జిల్లా పై సమీక్ష," అనే అంశం పై పరిశోధన చేసినందుకు యునివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. నారాయణ ది రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామము.2013 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీపీఎస్సీ ద్వారా కేవలం 8 డిగ్రీ అధ్యాపక పోస్టులకు జరిగిన పరీక్ష లో సెలెక్ట్ అయి మొదట కర్నూల్ జిల్లాలో అపాయింట్మెంట్ అయి రాష్ట్ర విభజన తరువాత స్వరాష్ట్రం తెలంగాణ కు బదిలీ అయి ప్రస్తుతం నారాయణ ఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా ప ని చే స్తు న్నా డు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది నారాయణ ను అభినందించారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలుపరిష్కరించాలని: భారీ ర్యాలీ..

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పి డి ఎస్ యు ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో భారీ ర్యాలీ గురువారం నిర్వహించారు.అంబేద్కర్ చౌరస్తా నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగుతూ కొత్త బస్టాండ్ మీదుగా తిరిగి అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు అధ్యక్షుడు ఆర్.గౌతమ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డుపై రావాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక తన హామీని మర్చిపోయారని విమర్శించారు.ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఉద్యోగికి ఘరానామోసం



పాలకుర్తి,డిసెంబర్ 12(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న లాకావత్ ప్రతాప్ బ్యాంక్ అకౌంట్ నుండి 1,15,000 రూపాయలు ఓటీపీ లేకుండా మాయ చేసి కాజేసిన సైబర్ నేరగాళ్లు.తన అకౌంట్ నుండి డబ్బులు పెద్ద మొత్తంలో పోయేసరికి లబోదిబో అంటూ పాలకుర్తి పోలీస్ స్టేషన్ను ఆశ్రయించిన బ్యాంకు ఉద్యోగి ప్రతాప్.సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

# నిమిషం ఆలస్యమైన అనుమతి లేదు-గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

## -అభ్యర్థులు సమయపాలన పాటించాలి. -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 12:– గ్రూప్ – 2 పరీక్షల నిర్వహణకు పగడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సంబధిత అధికారులతో ఆమె గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. నిర్మల్ పట్టణంలో 24 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 8080 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. డిసెంబర్ 15న ఉదయం 10:00 నుండి 12:30, వరకు మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు, అలాగే 16వ తేదీన ఉదయం10:00 గంటల నుండి 12:30 వరకు, మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ వాచీలు వంటి వస్తువులతో రాకూడదని అన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పాటు జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని కలెక్టర్ సూచించారు. కేంద్రాలలో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పొరపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించేలా అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలపై శిక్షకులు రవికుమార్ పరీక్షల నిర్వహణపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పరీక్షల కోఆర్డినేటర్ పీజీ రెడ్డి, డిపార్ట్మెంట్ అధికారులు, గోవింద్, శ్రీనివాస్, నరసింహారెడ్డి, అంబాజీ, రమణ, కిరణ్ కుమార్, శ్రీనివాస్, సుదర్శన్, సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్స్-ఎంపిడిఒ లీడర్స్ మీట్..



( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు డిసెంబర్ 12: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు పురస్కరించుకొని పోలింగ్ స్టేషన్ల పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో బాలరాజు గురువారం ఆయన చాంబర్లో సమావేశమయ్యారు. ఆయా పార్టీల నాయకుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను యధావిధిగా కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్, సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు ఇసం పెల్లి సైదులు, బైసా స్వామి పాల్గొన్నారు.

# డా.రమ్య ను సన్మానించిన ఆర్యవైశ్యులు..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 12: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ గా విధుల్లో చేరిన ఉల్లి రమ్యను స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైశ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ కు స్వీట్లు అందజేసి మిఠాయిలు పంచుకున్నారు. పెద్ద నాగారంకు చెందిన ఉల్లి శోభ–వెంకన్న దంపతుల కూతురు నెల్లికుదురుకు వైద్యాధికారిగా రావడం పట్ల ఆర్యవైశ్యులు హర్షంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుంటూరు శ్రీను,వెన్నాకుల ఉపేందర్,మాజీ ఎంపీటీసీ దంపతులు వెన్నాకుల శ్రీను–వాణి,అన్వేష్,నాగన్న ఉపేందర్,రమేష్, బోనగిరి శ్రీను,నంగునూరు శ్రీనివాస్,బచ్చు నాగేశ్వరరావు,శంకర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన సహాయకురాలకు ఉపాధ్యాయుల ఆర్థిక సాయం



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 12) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన సహాయకురాలుగా పనిచేస్తున్న కందుకల వరలక్ష్మి కుమారుడు కందుకుల నవీన్ ఇటీవల బైక్ ఆక్సిడెంట్ ప్రమాదానికి గురై హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించాడు ఆమె ఆర్థిక పరిస్థితికి చేయూతగా మల్లారెడ్డిపేట జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం తమ వంతు సహాయంగా 10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఆర్థిక సాయం చేసిన వారిలో ప్రధానోపాధ్యాయులు జె వి నర్సింగరావు ఉపాధ్యాయులు పి శంకర్ ఎం కనకయ్య డి సత్యనారాయణ జె రజని బి లక్ష్మీనారాయణ సిహెచ్ పుష్పలత ఎల్ ప్రమీల ఎన్ స్రవంతి ఎల్ శ్రీనివాస్ జి మనోహర్ తోపాటు ఓఎస్ శ్రీనువాసు గౌడ్ తదితరులు ఉన్నారు

# పెరిగిన షెడ్యూల్డ్ కులాల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను పెంచాలి.

## -అశ్వారావుపేట నియోజకవర్గం మాల మహానాడు ఉపాధ్యక్షులు దాసరి రామారావు.



చంద్రుగొండమండలం డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక )చంద్రుగొండ మండలం నుంచి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కి ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.. భారత రాజ్యాంగం ఆర్టికల్ 341 ను కొనసాగించాలని, పెరిగిన షెడ్యూల్డ్ కులాల జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్ల సంఖ్య పెంచాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల షెడ్యూల్డ్ కులాలకు వచ్చే నష్టం, స్పష్టమైన భూ సంస్కరణ చేపట్టాలని, 30 సంవత్సరాల మాల, మాదిగ వర్గీకరణ వైరుధ్యాలను ప్రభుత్వాలు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాల మహానాడు చంద్రుగొండ మండల నాయకులు తలారి నాగరాజ్, అంబేద్కర్ యూత్ సభ్యులు ఇల్లంగి. బాలకృష్ణ భేతి.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# ..మాలల సింహగర్జన సభను విజయవంతం చేసిన గడ్డం వివేక్ వెంకటస్వామి కి సన్మానం..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 12)రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని మాలల జిల్లా కమిటీ బాధ్యులు మాలల సింహగర్జన సభను ఇటీవల డిసెంబర్ 1 తారీఖున రాష్ట్ర సభను అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలో మాలలను చైతన్యపరిచి ఏకతాటి మీద నడిపించి అటు కేంద్ర ప్రభుత్వాన్ని ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి మాలల యొక్క సత్తా శక్తిని ని చూపించిన మాలల ఆశాజ్యోతి పెద్దపల్లి మాజీ ఎంపీ ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ని బుధవారం హైదరాబాదులోని సోమాజిగూడలో తన నివాసంలో కలసి ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ బాధ్యులు ఎగదండి స్వామి మల్యాల రాజ్ వీర్ ఎడబోయిన రాజు రెడ్డిమల్ల రాజనర్సు తదితరులు ఉన్నారు

# విద్యార్థులకు ప్రభుత్వం మెస్, కాస్మెటిక్ చార్జీలు భారీగా పెంపు



గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్సీయల్ స్కూల్స్ లో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మెస్ చార్జీలు 40%, కాస్మెటిక్ చార్జీలు 200% భారీగా పెంచిన నేపథ్యంలో డిసెంబర్ 14వ తేదీన వసతి గృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఆ రోజున మండల స్థాయి అధికారులు హాస్టల్స్ లో నిర్వహించే కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆదేశించారు. ముఖ్య అతిథులు వసతి గృహాల్లో సదుపాయాలు, పరిస్థితులను తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులతో మీటింగ్ పెట్టాలన్నారు. విద్యార్థుల తల్లులను కూడా కార్యక్రమానికి ఆహ్వానించాలని చెప్పారు. వారందరికీ కార్యక్రమం రోజున మంచి భోజనం ఏర్పాట్లు కూడా చేయించాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణలో డీసీఓ లు కీలక పాత్ర పోషించాలన్నారు. సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, డీసీఓ లు, ప్రభుత్వ వసతి గృహాల ప్రిన్సిపల్స్, ఎమ్మార్వో లు, ఎంపిడివో లు, ఎంపీఓ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి



విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై రూపొందించిన వాల్ పోస్టర్ ను గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. త్వరితగతిన వారి మానసిక సమస్యలను గుర్తించి నిపుణులైన మానసిక వైద్య నిపుణుల దగ్గర కౌన్సిలింగ్ ఇప్పించాలని, వారికి అనుక్షణం ధైర్యం చెబుతూ వారు మానసికంగా ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలని సూచించారు. ఈ వాల్ పోస్టర్లను అన్ని విద్యాసంస్థల దగ్గర ఏర్పాటు చేసి పిల్లలందరికీ అవగాహన కలిగించాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అల్లె శ్రీనివాసులు, ఆర్డివో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.రామచంద్రరావు, డా. రాజేష్ రెడ్డి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీవో సమావేశం..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 12)రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం గంభీరావుపేట మండలం ఎంపీడీవో అధ్యక్షతన అన్ని పార్టీలతో కలసి సమావేశం నిర్వహించారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గంభీరావుపేట మండలంలోని మొత్తం 22 గ్రామపంచాయతీలు 206 వార్డులు 36,666 ఓటర్స్ ఉన్నారని రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు వైజ్ గా పోలింగ్ బూత్లను ఏర్పాటు చేయడం జరిగినదని అన్ని పార్టీల సమన్వయంతో వచ్చే ఎన్నికలలో సజావుగా నిర్వహించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గంట అశోక్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజువిర్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగదండి స్వామి బిజెపి సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ర్యాగింగ్ అనేది చట్టరిత్యా నేరం

గంజాయి తక్షణమే భక్త పదార్థాల కలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు.ఉత్తమ డాక్టర్లు గా ఎదిగి జిల్లా మెడికల్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి.ర్యాగింగ్ కు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వండి వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ క్రైమ్ మరియు ర్యాగింగ్ లపై విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ పి ఎస్ ,గార్లు హాజరై దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఈ విధంగా సాధించాలని ఈ సందర్భంగా అధికారులు తమ జీవితంలో సక్సెస్ అవ్వడానికి స్కూలు కళాశాల నుండి, పోటీ పరీక్షలకు ఏ విధంగా చదివారు, చదివిన విధానం ఉన్నత లక్ష్యానికి చేరడానికి పడ్డ కష్టాన్ని, కష్టపడే తత్వాన్ని, జీవితంలో సక్సెస్ అయిన విధానాన్ని వారి యొక్క జీవిత పాఠాలను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మెడికల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ర్యాగింగ్ అనేది చట్టరిత్యా నేరం, ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడినట్లైతే శిక్షార్హులు అవుతారన్నారు. కొంత మంది విద్యార్థులు ర్యాగింగ్ చేస్తూ, ఇతర విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి, ఆనందిస్తున్నారని.మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, మాదకద్రవ్యాల ఉనికి లేకుండా చేయడానికి జిల్లాలో ప్రత్యేకంగా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ ను ఏర్పాటు చేసి, విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గంజాయి, గుట్కా, సిగరెట్ వంటి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైతే, మత్తులో జీవితాలు చిత్తు అవుతాయన్నారు.

# నీటి పారుదల ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కే.ఎల్. ఐ, బీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు.కే ఎల్ ఐ ప్రాజెక్ట్ కు సంబంధించి గణపురం మండల పరిధిలోని గణపురం బ్రాంచ్ కెనాల్ కోసం 94 ఎకరాల భూమిని వెంటనే సర్వే చేయించి భూసేకరణ చేపట్టాలన్నారు. అదేవిధంగా ఘనప సముద్రం రిజర్వాయర్ కు సంబంధించి 197ఎకరాలస్ భూమి సర్వే చేయించి భూసేకరణ వేగవంతం చేయాలని ఆదేశించారు. కర్నె తాండ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో భూసేకరణకు సంబంధించి అటవీశాఖ అధికారులతో చర్చలు జరపాలన్నారు.ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో తమ సిబ్బందితో సమీక్షిస్తూ, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటు భూసేకరణ

# సోమనాథుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన ఇంచార్జి ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి డిసెంబర్ 12(తెలంగాణ పత్రిక):పాలకుర్తి పట్టణంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లోనిసోమనాథుడికి,వేద పండితుల మంత్ర మంత్ర ఉత్సరణల మధ్య భక్తి శ్రద్ధలతో,అభిషేకాలు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమా%శీ%డ్ల ఝాన్సీ రెడ్డి ఆలయంలోకి విచ్చేస్తున్న ఝాన్సీ రెడ్డికి పండితులు పూర్ణ కుంభంతో పూజారులు స్థానిక ప్రజలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డీ మాట్లాడుతూ దేవుడుని దర్శించుకోవడం సంతోషంగా వుందని తెలిపారు. దేవుడు నియోజక వర్గ ప్రజలకు మరింత రెట్టించిన ఉత్సాహంతో సేవచేసే శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని నియోజకవర్గ ప్రజలకు పాడి పంటలు సమృద్ధిగా పండి సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఝాన్సీ రెడ్డి



వెంటముఖ్య నాయకులు, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం కప్ ప్లేయర్స్ కు నీళ్లు-భోజనం లేదు..

**- ఆకలితోనే ఆటలాడిన క్రీడాకారులు..**

( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు డిసెంబర్ 2: మండల కేంద్రం నెల్లికుదురు విద్యాసంస్థల సముదాయంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల్లో 2,వ రోజు గురువారం ప్లేయర్స్ కు భోజన వసతి కల్పించకపోవడంతో ఆకలితోనే ఆటలాడారు. మంచినీళ్ల వసతి సైతం లేకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. నిర్వాహకులు పట్టించుకున్న పాపాన పోలేదని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. మొదటిరోజు బుధవారం భోజనం వసతి కల్పించడంతో రెండవ రోజు సైతం అన్నం పెడతారని భావించి క్రీడాకారులు ఇంటి నుంచి తీసుకురాలేదు. తీరా మధ్యాహ్నవేళ భోజనం లేకపోవడంతో వందల మంది క్రీడాకారులు ఆకలికి నకనకలాడారు. బయటకు వెళ్లి బిస్కెట్ల వంటి అల్పాహారాలు తీసుకొని క్రీడల్లో పాల్గొన్నామని ప్లేయర్స్ ఆవేదనతో చెప్పారు. స్థానిక గ్రామపంచాయతీ ఉద్యోగులు సిబ్బంది



సైతం మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం పట్ల క్రీడాకారులు రుసరుస లాడుతున్నారు. అధికారులు నాయకులు కన్నెత్తి చూడలేదన్నారు. మొదటి రోజు అట్టహాసంగా ప్రారంభించి తరవాతి రోజు పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వినవస్తున్నాయి.

# డివిజన్ స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో హుజూర్నగర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 12 కోదాడ మరియు హుజూర్నగర్ డివిజన్ స్థాయిల్లో నిన్న కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణిత శాస్త్ర డివిజన్ స్థాయి టాలెంట్ టెస్టులో స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఐల మౌనిక ద్వితీయ స్థానం పొంది



,మెమెంటో, మరియు 500 రూపాయల నగదు బహుమతిని ప్రధానం చేశారు . ఈ సందర్భంగా పాఠశాల గణిత ఉపాధ్యాయులను మరియు కుమారి మౌనికను ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయప్రద మరియు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు . గతంలో ఈ బాలిక మండల స్థాయిలో సైన్స్ టాలెంట్ లో టెస్ట్ లోను, మరియు గణిత టాలెంట్ టెస్ట్ లోను అందరి మన్ననలు పొందారు, ఈ సందర్భంగా విజేతకు సర్టిఫికెట్ ప్రధమ బహుమతి పొంది డివిజన్ కు ఎంపిక కావడం జరిగింది .

# వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

**- గైర్హాజరైన ఉద్యోగులపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్..**

**- పాపన్నపేట మండలం పొడచంపల్లి పి.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ..**

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12: తెలంగాణ పత్రిక: జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఉదయం పాపన్నపేట మండలం పొడచంపల్లి పి. హెచ్.సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ రోగుల ఓపి రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు.కేవలం దవాఖానలో వైద్యులు సిబ్బంది ఎందరు ఉన్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యులు వైద్య సిబ్బంది ప్రతి రోజు సమయపాలన పాటిస్తూ సకలంలో ఆసుపత్రులకు హాజరై రోగులకు



వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గైర్హాజరైన ఉద్యోగులపై సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫోన్ ద్వారా ఆరా తీశారు.నివేదికల సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని పరిసరాలు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్పు 2024 క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం





**- ప్రజా నాయకులు ప్రభుత్వ అధికారులు**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం డిసెంబర్ 12 తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఏడాది పరిపాలన సుపరిచితంగా పరిపాలించిందని ఉద్దేశంతోనే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలు సురక్షిత ఆరోగ్యవంతంగా ఉండాలని ఉద్దేశంతోనే మండల కేంద్రాలలో సీఎం కప్ 2024 కార్యక్రమం ద్వారా క్రీడా పోటీలను నిర్వహించాలని అనే ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గత మంగళవారం నుండి గురువారం వరకు నిర్వహించినటువంటి క్రీడా పోటీలలో గెలుపొందిన జట్లకు గురువారం నాడు బహుమతులను ప్రదానోత్సవం చేసిన ప్రజా నాయకులు అధికారులు కబడి ప్రథమ స్థానంలో వెల్దుర్తి గ్రామం రెండవ స్థానంలో కుక్నూర్ గ్రామం కైవసం చేసుకున్నాయి వాలీబాల్ మొదటి స్థానం మానేపల్లి రెండవ స్థానం కుకునూరు గ్రామాలు గెలుచుకున్నాయి కోకో క్రీడలో మొదటి స్థానం వెల్దుర్తి రెండవ స్థానం కుక్కునూరు కైవసం చేసుకున్నాయి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ అంగడిపేట సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ నాలా చెరువు కిష్టగౌడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య పాఠశాల సిబ్బంది ఎంపీడీవో ఉమాదేవి లు బహుమతులను అందజేశారు

# తెలంగాణ పత్రిక సీఈఓ కు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ పత్రిక విలేకరులు

సిరిసిల్ల, డిసెంబర్ 12.(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో గురువారం రోజున తెలంగాణ పత్రిక సీఈఓ వెంకటేశం, దంపతులకు పెళ్లి రోజు సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గూడ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక సీఈవో కు ప్రెస్ క్లబ్ లో కేక్ కట్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా స్టాప్ రిపోర్టర్ రమేష్ రెడ్డి, బోయినిపల్లి మండల రిపోర్టర్ మైలారం మహేష్ , ముస్తాబాద్ రిపోర్టర్ సంతోష్, తంగళ్ళపల్లి రిపోర్టర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# తెలంగాణ పత్రిక సీఈవో దంపతుల కు పెళ్లిరోజు సందర్భంగా శ్రీ సీతారామచంద్ర ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు....

చిన్నకోడూర్.( తెలంగాణ పత్రిక). డిసెంబర్ 12. సిద్దిపేట జిల్లా,చిన్నకోడూరు మండలం,రామంచ గ్రామంలో గల ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్ర ఆంజనేయ స్వామి గుడిలో. తెలంగాణ పత్రిక సీఈవో బి వెంకటేశం పుణ్య దంపతులకు ఈ రోజు పెళ్లిరోజు సందర్భంగా శ్రీ సీతారామచంద్ర ఆంజనేయ స్వామి వారి గుడిలో ప్రత్యేక పూజలు అర్చన లు నిర్వహించారు ఈ కార్యక్రమం లో తెలంగాణ పత్రిక చిన్నకోడూరు మండల జర్నలిస్ట్ జంగాపల్లి స్వామి ముదిరాజ్. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# సిఎం కప్‌లో భాగంగా సైనిక్ లో 3 కె రన్

చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 12 మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో 3 కె రన్ నిర్వహించినట్లు డైరెక్టర్ కె సి రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ సంబరాలలో భాగంగా క్రీడలను గ్రామాలలో,మండలాలలో నిర్వహిస్తున్నారు . సీఎం కప్ క్రీడలను ప్రోత్సహిస్తూ సైనిక్ స్కూల్, రుక్మాపూర్ రన్నింగ్ ట్రాక్ లో గురువారం ఉదయం 3 కె రన్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఇనాక్ పీడీ , విక్రమ్ పి ఈ టీ , ఆర్మీ స్టాఫ్, కోచ్ లు పాల్గొన్నారు. వీరిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కె సి రావు ప్రిన్సిపాల్ జి . కాళహస్తి ప్రశంశించారు.



# మాడల్ స్కూల్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 12 ఝురాసంగం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను బుధవారం నాడు ఝురాసంగం మండల కేంద్రంలో ఉన్న మాడల్ స్కూల్ ఆవరణలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి డబ్ల్యూ ఓ లలిత కుమారి మాట్లాడుతూ దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సకాల గురించి విద్యార్థులకు వివరించారు పిల్లల తల్లిదండ్రులు దివ్యాంగుల పట్ల ప్రేమతో ఉండాలని వారికి పాఠశాలలకు పంపించాలని ఆమె అన్నారు దివ్యాంగుల పట్ల ఏమాత్రం ఎవరు చిన్న చూపు చూడవద్దన్నారు. అనంతరం సీఎం కప్ క్రీడా పోటిల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్, తేనవతి ఎంపిడిఓ సుధాకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు రాయి కోటి నర్సిములు రబ్బానీ,మాడల్



స్కూల్ పిడి షారుబాయ్ , కాంగ్రెస్ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, రాజేందర్ సింగ్ డాక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేరణ స్వచ్ఛంద సంస్థ అక్షర దీపిక కార్యక్రమం ప్రారంభం

సిరిసిల్ల, డిసెంబర్ 12.(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ అందరికీ విద్య దినోత్సవం సందర్భంగా అక్షర దీపిక కార్యక్రమం ద్వారా సిరిసిల్ల పట్టణంలో ఇటుక బట్టీలలో పనిచేసే వలస కూలీల పిల్లలకు మరియు సంచార జాతుల పిల్లలకు పని ప్రదేశాల్లో పాఠశాల ఏర్పాటు చేసి చదువు నేర్పించే కార్యక్రమాన్ని సిరిసిల్ల పట్టణ ట్రాఫిక్ ఎస్సై రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై రమేష్ గారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడికి వెళ్లాలని తద్వారా వారి భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు అలాగే సిరిసిల్ల ప్రాంతంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు యెల్దండి సాయి కృష్ణ, అన్నారపు వేణుగోపాల్ బూర



సతీష్,నాంపల్లి విష్ణు, నీలిసంతోష్, అరుణ్ ,అభి, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే శరవేగంగా కొనసాగుతుంది





**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12: తెలంగాణ పత్రికపాపన్నపేట మండలంలో యూసు పేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సర్వే పారదర్శకంగా నిర్వహించాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత ఈ డిస్టిక్ మేనేజర్ ను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే శరవేగంగా సాగుతుందని. క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తిస్తున్నామన్నారు. జిల్లాలో ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన సర్వే జోరుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట తాసిల్దార్ సతీష్, ఆర్ఐ నాగరాజు, ఎంపీఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే హాజరు కావాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.
- ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మధ్యాహ్నం2 గంటల 30 నిమిషాలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేత.
- గ్రూప్-2 పరీక్షకు 16 కేంద్రాల్లో 5855 మంది అభ్యర్థులు.
- జిల్లాలో గ్రూప్ - 2 పరీక్ష నిర్వహణకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి.- అదనపు కలెక్టర్ నగేష్




మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12: తెలంగాణ పత్రిక: జిల్లాలో గ్రూప్ – 2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్, డిఆర్ఓ భుజంగరావు,మెదక్ ఆర్డీఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై. చంద్రరెడ్డి, ప్రిన్సిపల్ హుస్సేన్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ గ్రూప్ – 2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధానంపై చీఫ్ సూపరింటెండెంట్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, డిపార్టుమెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..783 గ్రూప్–2 పోస్టులకు గాను నాలుగు పేపర్ల వారీగా ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ –1 పరీక్ష, మధ్యాహ్నం3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ – 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్–3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ – 4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (5,855) మంది అభ్యర్థులు (16) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్–2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. మెదక్–11, నర్సాపూర్ – 03,అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (16), డిపార్ట్మెంటల్ అధికారులు (16), అబ్జర్వర్ లు (16),ఫ్లయింగ్ స్క్వాడ్ లు 5,బయోమెట్రిక్ అధికారులు 44, ఐడెంటిఫికేషన్ అధికారులు 58, ఐదు రూట్లలో 05 లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని పరీక్ష పేపర్లు ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా,తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు.ఇన్విజిలేటర్ లతో సమావేశాలను ఏర్పాటు చేయాలని సెంటర్ లలో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడీ కార్డును సరిగా చూడాలని, నిర్దేశించిన రూట్ లలో మాత్రమే ప్రశ్న పత్రాలు ఓఎంఆర్ పత్రాలను తీసుకొని వెళ్ళాలని పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులు, అబ్జర్వర్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ. పరీక్ష సమయానికి బిఎన్ఎస్ 160 భారతీయ న్యాయ సమితి సెక్షన్ అమల్లో ఉంటుందని, పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామన్నారు.



## అభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ కీలక సూచనలు...

అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్–2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు.పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు.హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.అంతకుముందు బయోమెట్రిక్ విధానంపై అధికారులు, ఇన్విజిలేటర్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9908696575 టోల్ ఫ్రీ నెంబరును సంప్రదించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో టీజీపీఎస్సీ రూట్ ఆఫీసర్, స్పెషల్ అబ్జర్వర్ శ్రీధర్, మెదక్ ఆర్డీవో రమాదేవి,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఇంటర్మీడియట్ ఆఫీసర్ మాధవి, మెప్మా పీడీ ఇందిరా, డిడి ట్రైబల్ వెల్ఫేర్ నీలిమ, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన అత్మ్కారి నవీన్



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 12హుజూర్ నగర్ లోని శ్రీనగర్ కాలనీ (20)వార్డు కి చెందిన ఆత్మ్కారి నవీన్ వయసు13 తండ్రి బుచ్చయ్య గురువారం ఉదయం 5 గంటల సమయంలో తల్లిదండ్రులకి చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోవడం జరిగింది.ఆచూకి తెలిసినవారు ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు.సెల్9951269034,7036850321

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్ఐ బలరాంరెడ్డి

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 12 హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కౌడన్య ఫంక్షన్ హాల్ మాదాసు బాబు పద్మ ల ప్రధమ కుమారుడు గోపి మన్విత వివాహ మహోత్సవంలో ఏఎస్ఐ బలరాం రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి పాశం రామరాజు మెళ్ళచెరువు ముక్కంటి ఎడవెల్లి వీరబాబు జడ అంజి క్రాంతి నాగేంద్రబాబు తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.



## మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన బోయినిపల్లి సెస్ డైరెక్టర్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్,12) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల సెస్ డైరెక్టర్ కొట్టేపెల్లి సుధాకర్ ఈ రోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది



## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన చైర్మన్



తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా:(డిసెంబర్ 12) వైరా మున్సిపాలిటీ పరిధిలో సాంఘిక సంక్షేమ పాఠశాలలో సిఎం కప్ క్రీడలు బుధవారం వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులతో కలిసి కబడ్డీ జట్టు తో చాలా సంతోషదాయ కానీ అన్నారు క్రీడాకారులలో ఉత్సాహంగా కలిగించారు చదువుతో పాటు క్రీడలలో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకొని రావాలని పేర్కొన్నారు. ఇటువంటి క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వేణు గురుకుల ప్రిన్సిపాల్ సమత,పిడి శ్రీదేవి,పిఈటి కృష్ణమూర్తి హెల్త్ సూపర్ వైజర్ వీరభద్రం మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



## అయ్యప్ప స్వామి అభిషేకాలు...

ముస్తాబాద్ డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం మణికంఠ సన్నిధానం వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభోగంగా అయ్యప్ప స్వామి అష్టభిషేకలను రాజు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం గణపతి హెూమం అనంతరం అయ్యప్ప స్వామికి పాలాభిషేకం, పెరిగాభిషేకం, నెయ్యాభిషేకం, గంధాభిషేకం, బస్మాభిషేకం, పన్నీర్ అభిషేకం పుష్పాభిషేకం కనిక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం గురుస్వామి, బాలాజీ స్వామి సంతోష్ స్వామి, రాజేందర్ స్వామి, కాలభైరవరాజు స్వామి , తెర్లు మద్ది రాజు స్వామి, దెబ్బెడ రాజు స్వామి, అజయ్ స్వామి, విజయ స్వామి, కూర సంతోష్ స్వామి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు దేవేందర్ కొండాపూర్ రాజు, నందకుమార్ కృష్ణమూర్తి నరసయ్య కుందన్ దేవరాజు తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధిలో అగ్రగామిగా మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్





- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్య సేవలు..
- జిల్లాలో అటవీ శాఖ పనితీరు జిల్లాలకు ఆదర్శం.

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12: తెలంగాణ పత్రిక మెదక్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు. మెదక్ నియోజకవర్గాన్ని అగ్రగామియా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. గురువారం మెదక్ జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించారు చిన్నశంకరంపేట మండల కేంద్రంలో నూతనంగా వచ్చిన అంబులెన్స్ లను శాసనసభ్యులు ప్రారంభించారు.మెదక్ పట్టణంలోని అవుసులపల్లి లోని జిల్లా అటవీశాఖ అధికారుల క్వార్టర్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్య సేవల అందాలన్నారు.చిన్న శంకరంపేటలో అంబులెన్స్ సేవలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని అన్నారు.మెదక్ అవుసులపల్లి 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అటవీశాఖ వన సంరక్షణ నివాసగృహం శాసనసభ్యులు ప్రారంభించారు. అటవీ శాఖ పనితీరు ఆదర్శనీయంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎం జోజి డీఎఫ్ఓ, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మండల విద్యాధికారి బదిలీ వీడ్కోల సన్మానోత్సవం

- నవాబుపేట మండలంలో మీ సేవలు చిరస్థాయిగా గుర్తుంటాయి. నాగ్య నాయక్.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 13 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో బదిలీపై వెళ్లిన మండల విద్యాధికారి రాజు నాయక్ బదిలీ వీడ్కోలు మహోత్సవం మండల అధికారులు హెడ్మాస్టర్లు టీచర్లు విద్యార్థి విద్యార్థినుల సమక్షంలో హర్షధ్వనులతో పిల్లల నృత్యాలతో రాజు నాయక్ పదవీ విరమణ అట్టహాసంగా నిర్వహించారు. నవాబుపేట మండలం నుండి రాజు నాయక్ బదిలీపై వెళ్లిన సందర్భంగా మండల గ్రామాల ఉపాధ్యాయులు వీడ్కోలు పలుకుతూ ఆయనను ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ మండల అధికారులు ఎంపీడీవో జయరాం నాయక్ ప్రస్తుత ఎంఈఓ నాగ్య నాయక్ జీహెచ్ఎం దశరథ్ నాయక్ ఎల్ ఎఫ్ఎల్ హెచ్ ఎం శ్రీనివాస్, సదాశివుడు, రాములు,యాదయ్య శ్యాం సుందర్ రెడ్డి అయూబ్, సుధీర్, రమేష్ నర్మధ గంగాధర్.లు రాజు నాయకుడు శాలువా పూలమానులతో సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి మండల అధికారులతో పాటు ఉపాధ్యాయులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టీచర్లు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన మహోత్సవాన్ని అటహాసంగా నిర్వహించారు. ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినుల ప్రేమాభిమానాలు ఆప్యాయతలు చూస్తుంటే, నేను కూడా ఉపాధ్యాయ వృత్తిలో ఉండుంటే బాగుండేది అనిపించిందని ఆ వృత్తి సమాజాన్ని సన్మార్గంలో నడిపించేలా తయారు చేసే ఒక సాధనమని, భావి భారత తరాలకు ఉపాధ్యాయుడు అంటే ఒక మార్గదర్శి అని ఆ వృత్తిలో నేను రాలేకపోయాను అని ఒక రకంగా బాధ పడుతున్నానని, ఎంపీడీవో జయరామ్ నాయక్ ఈ సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిని పొగిడారు. బదిలీపై వెళుతున్న ఎంఈఓ రాజు నాయక్,ను ఆయన శాలువాతో సన్మానించి అభినందించారు. ఎంఈఓ రాజు నాయక్ మాట్లాడుతూ నవాబుపేట తో విడదీయలేని సంబంధం నాకు ఉండేదని బదిలీపై వెళుతున్నందుకు బాధగా ఉన్న నవాబుపేట ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు విద్యార్థినులు నా మనసులో నాకు ఇచ్చిన గౌరవాన్ని చిరస్థాయిగా మిమ్మల్ని అందరిని గుర్తుపెట్టుకుంటానని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యా సంస్థలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు కాకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా విద్యాసంస్థలను పరిశుభ్రంగా ఉంచాలి..**
**విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు జరగాలి.**
**విద్యా సంస్థలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు కాకుండా చూడాలి.**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**







మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12: తెలంగాణ పత్రిక గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ,తో కలిసి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్ని మండలాల ఎంఈఓలు, వసతి గృహాల వార్డెన్ లు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈ నెల 14న జిల్లాలోని (80) విద్యాసంస్థల్లో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.అలాగే ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ముఖ్య అతిథిచే పాఠశాలల పర్యవేక్షణ, 12 నుంచి 12:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులతో ముఖాముఖి ఉంటుందని, 12:30 నుంచి 1 వరకు డైట్ ప్లాన్ బ్యానర్, హ్యాండ్ బుక్ ఆవిష్కరణ, ముఖ్య అతిథి స్పీచ్ అనంతరం 1 కి మధ్యాహ్న భోజనం ఉంటుందని తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లను సమన్వయంతో పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్య అతిథి స్పీచ్, బ్యానర్, హ్యాండ్ బుక్, తదితరాల పట్ల చర్యలు చేపట్టాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, కార్యక్రమాన్ని సాఫీగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తారని,ఇందుకు అనుగుణంగా ప్రజాప్రతినిధులకు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలన్నారు.పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా విద్యాసంస్థలను పరిశుభ్రంగా ఉంచాలని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నాణ్యమైన పదార్థాలతో శుచిరుచికరమైన ఆహారాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించుటకు కృషి చేస్తోందని, ప్రణాళికాబద్ధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతను సరైన విధంగా నిర్వహించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, వంట సరుకులు, వండే విధానం, వంట పదార్థాలలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని, రిజిస్టర్ ల నిర్వహణలో సిబ్బంది ఎటువంటి అలసత్వం పనికిరాదని, నూకలు, పురుగులు లేని బియ్యాన్ని వండాలని,వంట మనుషులు అప్రాన్ ధరించాలని, జుట్టుకు మాస్క్ వేసుకోవాలని, బల్లులు, బొద్దింకలు లేకుండా సరిచూసుకోవాలని,నాణ్యతతో పాటు పరిమాణం కూడా చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలలో ఫిర్యాదుల బాక్స్ లను ఏర్పాటు చేయాలి జిల్లా కలెక్టర్.సోమవారం నుంచి జిల్లాలో గల మొత్తం రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలలో ఫిర్యాదుల బాక్స్ లను ఏర్పాటు చేయాలని, పాఠశాలలు, వసతి గృహాల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ నీలిమ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జమ్మల నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, బీసీ సంక్షేమ మైనారిటీ పాఠశాలల ప్రిన్సిపాల్స్ వసతి గృహాల వార్డెన్లు, ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)**వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల) ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి గురువారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలను భద్ర పరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. ఈ తనిఖీలో నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘం తెలంగాణ సంఘం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం గురువారం రోజున హైదరాబాద్ లో గల రిజిస్టర్ ఆఫీస్ నందు మాల సంఘం తెలంగాణ సంఘం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ తెలంగాణా వ్యాప్తంగా ప్రతి జిల్లాలో,మండలం,గ్రామంలో మాల సంఘం ఏర్పాటుచేయడం, మాలల హక్కుల కోసం,మాలలు చైతన్య%శీ% చేయడం,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై పోరాటం చేయడం, బాల్యవివాహాలు నిర్మూలించడం తదితర అంశాలపై మాల సంఘం పనిచేస్తుందని, మాలలకు ప్రత్యేకంగా సంఘం లేకపోవడం వల్లనే చైతన్యం లేక వెనకబడ్డారని, ఇప్పటినుండైనా మాలల అందరు ఒక్కతాటిపైకి వచ్చి మాలల కోసం పోరాటం చేసే విధంగా కృషిచేయాలనీ అన్నారు.

# తండా బాటకు శ్రీకారం చుట్టిన

**-పాలకుర్తి కాంగ్రెస్**
**-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి**
**-పేదల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వం ధ్యేయం**
**- కంటికి రెప్పలా కాపాడుకుంటా**
**- సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలి**
**- పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**





**పాలకుర్తి డిసెంబర్ 12(తెలంగాణ పత్రిక):**రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని తండాలను అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. తండా బాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని దుబ్బ తండా ఎస్పీ గ్రామంలో నిర్వహించిన తండా బాట కార్యక్రమంలో ఝాన్సీ రెడ్డి తండావాసులను ఉద్దేశించి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్ పథకాల అమలుతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సుమారు 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. తండాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని, గిరిజనుల రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు గడపగడపకు తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాబో స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేయాలని సూచించారు. కార్యకర్తలందరిని కంటికి రెప్పల కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. తండాల్లో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి, పరిష్కరించేందుకు తండా బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. తండాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. రెండు లక్షలకు పై ఉన్న రైతులకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు ఆందోళన చెందరాదని, రైతులను రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, దేవస్థాన మాజీ డైరెక్టర్ లోనే శ్రీనివాస్, మాజీ సర్పంచులు వీరమనేని యాకాంతరావు,భూక్య యాకూబ్ నాయక్, ఉప సర్పంచ్ మారం శ్రీనివాస్, బానోతు కిషన్ నాయక్, తొర్రూర్ సొసైటీ వైస్ చైర్మన్ బానోతు రామ్ ధన్ నాయక్, నాయకులు భూక్య రాజన్న నాయక్, గుగులోతు నరసింహ నాయక్, ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసులాది యాకయ్య, నాయకులు ఏలూరి యాకన్న, కసిర బోయిన కృష్ణమూర్తి, గుగులోతు బాలు, తండా పెద్దలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరబ్యాసం



**నూతనకల్,డిసెంబర్12 (తెలంగాణ పత్రిక)**నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామమంలో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరబ్యాసం చేయంచడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య, ఉపాధ్యాయనిలు భాగ్యమ్మ, ప్రసన్న, అంగన్వాడీ టీచర్ రేణుక,ఆయమ్మ పాల్గొన్నారు

## పరిశ్రమల ఎగుమతులు,స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రోత్సాహం

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 12:**నల్గొండ జిల్లాలో ఎగుమతులకు అనువైన ఉత్పత్తుల పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎగుమతుల విధానంపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎగుమతులకు అనువైన ఉత్పత్తులు,క్లస్టర్ల అభివృద్ధికి కావాల్సిన పరిస్థితులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు .అలాగే ఎగుమతులకు అవసరమయ్యే ఉత్పత్తుల విషయంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రోత్సాహం ఇస్తామని ,ఎస్ హెచ్ జి మహిళా సంఘాలు,ఉత్పత్తుల ఏర్పాటుపై ముందుకు వచ్చినట్లయితే వారికి అవసరమైన భూమిని తక్కువ రేటుకు ఇస్తామని ఆయన తెలిపారు. ఎఫ్ఐఈఓ కులకర్ణి మాట్లాడుతూ ఎగుమతులకు అనువైన పరిశ్రమల ఏర్పాటు గురించి, వాటి విధానం గురించి వివరించారు.ఐ టి ఆర్ సి టి ఎస్ ఐ ఐ సి అధికారి క్లస్టర్ ఏర్పాటు చేసుకునే విధానం, క్లస్టర్ల గురించి తెలిపారు.ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ ,హార్టికల్చర్ డిడి సాయిబాబా, నాబార్డ్ , డిఆర్డిఓ అధికారులు ,టి ఎస్ ఐ ఐ సి అధికారులు, కట్టంగూరు ఎఫ్ టి ఓ అధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి, రైస్ మిల్లర్ల అధ్యక్షులు, రైస్ మిల్లర్లు, పవర్లూమ్ అసోసియేషన్ అధ్యక్షులు, స్వయం సహాయక మహిళా సంఘాల కోఆర్డినేటర్లు తదితరులు హాజరయ్యారు.

## సీఎం కప్ పోటీలు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్





**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల పరిధిలోని జెడ్పి హెచ్ స్కూల్ లో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సీఎం కప్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి పోటీలు చాలా ఉపయోగపడతాయని అన్నారు గ్రామ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం రేవంత్ రెడ్డి తనవంతు కృషి చేస్తున్నారని అన్నారు బాన్సువాడ నియోజకవర్గంలో ఇటువంటి క్రీడలను ప్రోత్సహించడానికి శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి మరియు తాను ఎల్లప్పుడూ ముందుంటానని బాలరాజు అన్నారు అంతకు ముందు ఆయన వివిధ గ్రామాల నుంచి క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీఓ,ఎంఈ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సురేష్,బాబా,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్రశేఖర్,మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్,మాజీ జెడ్పిటిసి నరోజి గంగారాం,పత్తి రాము,లక్ష్మణ్,ఎంపీటీసీ గౌస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్,ఖలేఖ్,చిన్నారెడ్డి,షోయెబ్,నితిన్,కిషన్ తదితరులు నాయకులూ స్థానిక నాయకులు ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి షి టీం పై అవాహన కార్యక్రమం

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12:**కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లో పోలీసు కళాబృందం ప్రోగ్రాం నిర్వహించరు. ఈ కార్యక్రమములో షీటీం, సైబర్ క్రైమ్, ఏ హెచ్ టి యు గురించి అవగాహన కల్పించరు. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 108, 1930, 181 లకు ఫోన్ చేసి వివరాలు తెలపాలన్నారు . ప్రతి మహిళ ఫోన్ నందు టి – సేఫ్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఇది మహిళలకు చాలా అత్యవసరమైనదన్నారు. మారకద్రవ్యాల వినియోగాన్ని అందరూ మానుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో షి టీం సభ్యులు ప్రవీన్, దేవునిపల్లి పి.ఎస్ సిబ్బంది, కళాబృందం సభ్యులు, ప్రభాకర్, శేషారావు, సాయిలు, విద్యార్థిని విద్యార్టులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్య కళ్యాణం

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 12**లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు గురువారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో దాసరి నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## నూతనంగా ఏర్పడిన స్వీట్ హౌస్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్- గడ్డం ఇందుప్రియ ప్రియ చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12:కామారెడ్డి పట్టణంలోని గురువారం ఇంద్ర చాక్ దగ్గర్లో నూతనంగా ఏర్పడిన రాజ్ కమల్ సీట్ హౌస్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు. సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్మేకల కుమార్



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): తొర్రూర్ మండలంలోని కంటాయపాలెం గ్రామంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్లె అంజయ్య సునీత గార్ల కుమారుడు బాల్లె భరత్ ప్రవళికల విహావా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ మాజీ కార్యదర్శి మందపూరి చంద్రమౌళి, గ్రామపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగదారి యాకాంబరం, మాజీ వార్డ్ మెంబర్ వేర్పుల మహేందర్, పస్తం కృష్ణ, పానుగంటి మధుకర్ రెడ్డి, ఎండి షరీఫ్, బండి శేఖర్,పల్లె సురేష్,బాల్లె శ్రీనివాస్, నాళ్ళం బాలరాజు, మందపూరి ప్రశాంత్, బోర శ్రీకాంత్, చిలక సుదీప్ సలావుద్దీన్, నాళ్ళం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతులు అందించిన ఎంపీడీవో రవీందర్ రెడ్డి







దమ్మపేట మండలం డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక)సీఎం కప్ 2024 క్రీడలలో భాగంగా మండల పరిధిలో గెలుపొందిన విజేతలకు మండలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి బహుమతి ప్రధానోత్సవం చేశారు ఈ సందర్భంగా పలు ఆటలలో గెలుపొందిన క్రీడా విజేతలను ఆయన అభినందించారు విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో కూడా రాణించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు అనంతరం గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి తో పాటు మండల పంచాయతీ అధికారి రామారావు, డిప్యూటీ తహసీల్దార్ వాణి, విద్యాధికారిణి కేసరి లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రూప్ -2 పరీక్ష కేంద్రాల వద్ద పగడ్బందీగా విధులు నిర్వహించాలి

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక) గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ విధులకు కేటాయించిన అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 15,16 తేదీల్లో జరగనున్న గ్రూప్ -2 పరీక్షల నిర్వహణపై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రూప్ -2 పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల హాల్ టికెట్, ఫోటో గుర్తింపును క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద నిర్వర్తించాల్సిన విధుల సంబంధించిన నియమ నిబంధనలు , మార్గదర్శకాలను అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవి, పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్లు ప్రొఫెసర్ సదానందం, ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షేమిం అక్తర్ కు వినతి పత్రం అందజేసినమాదిగ సంక్షేమ సంఘం, రామవరం అంబేద్కర్ భవన్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు ఈరోజు తేదీ డిసెంబర్ 12, 2024న ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ షేమిం అక్తర్ కు సుప్రీంకోర్టు ఆగస్టు 01,2024 న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్ ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా ఎస్సీ జనాభా నిష్పత్తి ప్రాతిపదికన ఎస్సీ లోని 59 కులాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్లు కల్పించుటకు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా ఇచ్చిన తీర్పునే ఏకీభవిస్తూ వినతి పత్రం అందజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం రామవరం మాదిగ సంక్షేమ సంఘం అంబేద్కర్ భవన్ జిల్లా అధ్యక్షుడు కోయడ వెంకన్న, చాట్ల హనుమంతరావు, కొత్తూరి



మదనయ్య,సావిటి స్వామి, చెనిగారపు కుమారస్వామి, ఇండిగపల్లి శంకర్, సందీప్, బి.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ సర్వే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం కలెక్టరేట్ : ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వే ను నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ మరియు నూతన డైట్ మెనూ పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన లతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తు నమోదు చేపట్టాలని, నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు ఒకచోట నివసిస్తూ ఉండి వారికి వేరొక ప్రదేశంలో స్థలం ఉన్నచో అటువంటి దరఖాస్తులను తీసుకొని వివరణలో తగిన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తులు యాప్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా మండల మరియు గ్రామస్థాయిలో ఎన్ని దరఖాస్తులు ఉన్నవి నివేదికలు తయారు చేసుకొని ఎక్కువ దరఖాస్తులు ఉన్నచోట సర్వేకు అదనపు సిబ్బందిని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం మరియు కొత్తగూడెం ఆర్డీవోలు ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణం కోసం స్థలం గుర్తించి త్వరితగతిన మోడల్ హౌస్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 15,16 తేదీలలో గ్రూప్ టు పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు.ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (13465) మంది అభ్యర్థులు (38) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (38), డిపార్ట్మెంటల్ అధికారులు (38), అబ్జర్వర్ లు (40), ఫ్లయింగ్ స్క్వాడ్ లు (12), బయోమెట్రిక్ అధికారులు (43), ఐడెంటిఫికేషన్ అధికారులు (134),




ఆరు రూట్లలో ఆరుగురు లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు పంచాయతీ అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్ ఆశ్రమ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు అన్ని రకాల పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. 40% డైట్ చార్జీలు పెంచినందున పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతుందని దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం జరగాలని, ఆ రోజు విద్యార్థులకు స్పెషల్ ఆహారం అందించాలని, ప్రతి విద్యా సంస్థలు మెన్యు కు సంబంధించి వివరాల ఫ్లెక్సీ ప్రచురణ చేయాలని అన్నారు.

## కుటుంబ సమస్యలతో యువకుడు
# కాలువలో దూకి ఆత్మహత్యయత్నం

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 12:కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్యాయత్నం. వివరాల ప్రకారం గురువారం ఉదయం 10 గంటల సమయంలో దామచర్ల మండలానికి చెందిన బుల్లికుంట తండానివాసి లావూరి శివ(24) తండ్రి భాష కులం: లంబాడ అను వ్యక్తి కుటుంబ విషయంలో మనస్థాపం చెంది ఆటోలో వేములపల్లి బస్టాండ్ దగ్గర దిగి నడుచుకుంటూ ఎన్ఎస్పి పెద్దకాలవ వద్దకు వెళ్లి 12.00 గంటల సమయంలో కాలువలో దూకాడు.ఆ సమయంలో నల్లగొండ నుండి మిర్యాలగూడ వైపు వెళుతున్న మరొక ఆటోడ్రైవర్ చాపల మనోజ్ గమనించి పోలీస్ స్టేషన్ ను వచ్చి సమాచారం



అందించాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది కాలువ వెంట బాధితుని కోసంగాలింపు చర్యలు చేపట్టారు.

## కామన్ డైట్ లాంచ్ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి

**- పిల్లల తల్లిదండ్రులను కామన్ డైట్ లాంచ్ కార్యక్రమానికి ఆహ్వానించాలి**

**- పౌష్టికరమైన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-12 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 14న కామన్ డైట్ లాంచ్ కార్యక్రమానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవి, మాడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ అమలు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,డిసెంబర్ 14న ప్రభుత్వ ఆదేశాల మేరకు కామన్ మెనూ కార్యక్రమం లంచ్ ఉంటుందని, విద్యార్థులకు కామన్ డైట్ ప్లాన్ డిసెంబర్ 14 నుంచి అమలులోకి వస్తుందని అన్నారు. కామన్ డైట్ ప్లాన్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించి లాంచ్ కార్యక్రమం చేయాలని కలెక్టర్ సూచించారు. హాస్టల్స్ లో కామన్ డైట్ వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి హాస్టల్ లో ఒకే రకమైన ఆహారం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. కిచెన్ %ఽ% డైనింగ్ ఎరియా నిర్వహణ మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిసెంబర్ 14న ఉదయం 11 గంటలకు విఐపి రెసిడెన్షియల్ పాఠశాలలకు చేరుకుంటారని, 11 నుంచి 12 గంటల వరకు పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారని, 12 నుంచి 12.30 గంటల వరకు పిల్లలతో ఇంటరాక్షన్, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. అనంతరం కామన్ డైట్ ప్లాన్ సంబంధించిన బ్యానర్ ముఖ్య అతిథి చే ఆవిష్కరించి ప్రసంగిస్తారని, అనంతరం 1 గంటలకు ముఖ్య అతిథి, పిల్లలు పిల్లలు తల్లి దండ్రులతో పాటు భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు.శనివారం నాడు కామన్ డైట్ లాంచ్ కార్యక్రమం ఉన్నందున ఆరోజు నాన్ వెజ్ ఆదివారం మెనూ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మెటిక్ చార్జీలను 16 సంవత్సరాల




తర్వాత 200 శాతం పెంచినట్లు, పాఠశాలలో చదివి విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం గురించి తల్లిదండ్రులకు కామన్ డైట్ లంచ్ సందర్భంగా తెలియజేయాలని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఒకే డైట్ ప్లాన్ అమలు అవుతుందని, పిల్లలకు పౌష్టికరమైన రుచికరమైన ఆహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పాఠశాలలకు సరుకులు ఏ విధంగా వస్తున్నాయి కిచెన్ లో ఏ విధంగా భద్రపరచాలి, విద్యార్థులకు రుచికరమైన ఆహారం తీసుకోవాల్సిన చర్యలు అంశాల పై సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కిచెన్, డైనింగ్ ఏరియా లను శుభ్రం చేయాలని, ఆ ప్రాంతాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే రంగారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్ ను పరామర్శించిన ఎం.ఏ. హకీమ్



పోతంగల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 12.పోతాంగల్ మండలంలోని హంగర్గ ఫారం మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.ఆయనకు మండల మాజీ కోప్షన్ మెంబర్ డాక్టర్ ఏం.ఏ. హకీమ్ పరామర్శించారు. ఆయనతో మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పిస్తూ గ్రామ ప్రజలతో మమేకమై గ్రామ సమస్యలపై దృష్టి సారిస్తూ ఉండాలని సూచించారు. అనంతరం ఆయనకు పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట జల్లాపల్లి ఫారం షేరు దేవిసింగ్ హంగర్గ ఫారం మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## రోడ్ల మీద దుమ్ము తో శ్వాస కోశవ్యాధులు...



వెంకటాపురం,డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక) ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ముత్తవానిగూడెం గ్రామ పరిధిలో ఉన్న ప్రధాన రహదారి అధ్వానంగా మారిందని ప్రజలు వాపోయారు. గ్రామం మధ్యలో రోడ్డు రిపేర్ వర్క్ జరిగి పూర్తి చేయకపోవడంతో రోడ్డు పైన వాహనాలు తిరగడం వలన దుమ్ము, ధూళి, ఇళ్లలో వచ్చి ప్రజలు తీవ్రంగా అనారోగ్యం పాలో అవుతున్నారని ప్రజలు తెలిపారు.ప్రధాన రహదారిపై చిప్స్ మెటల్ పోసి వదిలేసారని ప్రజలు అన్నారు.ప్రధానంగా ముత్తవాని గూడెం గ్రామంలో రోడ్డు పక్కన అంగన్వాడి పాఠశాల, ప్రాథమిక పాఠశాల,ఉన్నందువలన వాహనాలురోడ్ల పై తిరగడంతో పాఠశాలలో దుమ్ము, ధూళి వెళ్లి విద్యార్థులు శ్వాసకోశ వ్యాధులతో తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని ప్రజలు తెలిపారు. దుమ్ము, ధూళి కారణంగా కళ్ళు ఎర్రబడటం, చర్మ సంబంధ వ్యాధులు, ఊపిరితిత్తులు పాడవడం వంటి వ్యాధులు వస్తున్నాయని విద్యార్థులు,తల్లిదండ్రులు,ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు రోడ్డు పనులు పూర్తిచేయాలని కోరారు. ప్రధాన రహదారిపై రోడ్డు వేసే వరకైనా వాటర్ ట్యాంక్ తో రోడ్డు తడపాలని సంబంధిత అధికారులను కోరారు.

## ఎం.ఎల్ సి.కల్వకుంట్ల కవితక్క ని మర్యాద పూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గనాయకులు భూక్య జంపన్న



తెలంగాణ పత్రిక దిశంబర్ 12,(ములుగు జిల్లా ప్రతినిధి )హైదరాబాద్లోని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కని తన స్వగృహంలో పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన భూక్య జంపన్న అనంతరం కవితక్క తో మాట్లాడుతూ జాగృతి పునర్నిర్మాణ బలోపేతానికి కృషి చేస్తున్న కవితక్క కి కృతజ్ఞతలు తెలిపారు..జాగృతి బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా మా వంతు కృషి చేస్తామని అలాగే ములుగు జిల్లా నియోజకవర్గ స్థాయిలో జాగృతిని గ్రామ గ్రామాలలో బలపడేలా కృషి చేస్తామ అని భూక్య జంపన్న అన్నారు.కవితక్క స్పందిస్తూ జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మీరు చేసే కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చూస్తున్నానని, చాలా బాగున్నాయని, మీరు ఇలాగే ముందుకు సాగాలని కొనియాడారు..ఈ కార్యక్రమంలో భూక్య జంపన్న తో పాటు రాష్ట్ర జాగృతి నాయకులు నల మాస శ్రీకాంత్ గౌడ్, గుండారపు రాజు, ,బాదావత్ రాజ్ కుమార్ . సంతోష్ కుమార్ . రాజేందర్ యాదగిరి నరసింహ రెడ్డి , అఫ్జల్ పాషా గణేష్ గౌడ్ నవీన్ యాదవ్ , రామి రెడ్డి కన్యబోయిన విక్రమ్ యాదవ్ గారు,శ్రీనివాస్ రెడ్డి , ఎంపల్లి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

హన్మకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా కాకతీయ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ వి ఎస్ కళాశాలలో పోలీస్ కళా జాగృతి బృందం కళాశాల విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ ఫ్రాడ్స్, ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు ప్రలోభం కాకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తులో ఉన్నత స్థాయి లో ఎదగడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని కె యు సి సి ఐ రవి కుమార్ తెలిపారు.



# నాలుగు రోజులు ధరణి బంద్

తెలంగాణ బ్యూరో: రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజుల పాటు ధరణి పోర్టల్ సేవలు బంద్ కానున్నాయి. డేటా బేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కార్యక్రమం నేపథ్యంలో నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి అప్ గ్రెడేషన్ స్టార్ట్ కానున్నది. సోమవారం అంటే 16వ తేదీ వరకు నడుస్తుంది. ఈ మధ్య కాలంలో ధరణి పోర్టల్ సేవలు అందుబాటులో ఉండవు. మూడు రోజుల నుంచి సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. బుధవారం నుంచే ధరణి ఓటీపీలు కూడా రావడం లేదని మీ సేవా నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. అంతకు ముందు రెండు రోజులు ధరణి పోర్టల్ ద్వారా ఓన్లీ సేల్ డీడ్ మాత్రమే అయ్యాయి. టీఎం 33, గిఫ్ట్ డీడ్స్ వంటి మాడ్యూల్స్ పని చేయలేదు. మధ్య మధ్యలో సైట్ లోడింగ్ అని చూపించింది. టెర్రాసిస్ సృష్టించిన సాఫ్ట్ వేర్, పోర్టల్ ని యథాతథంగా వాడడం ద్వారా అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలోనే ధరణి పోర్టల్ ని బంగాళాఖాతంలో కలిపేస్తామన్నది. అధికారంలోకి రాగానే ఆ పని చేసేస్తాం అన్నారు. పైగా ధరణి పోర్టల్ 35 మాడ్యూళ్లతో గందరగోళం నెలకొన్నది. దీన్ని సరళీకృతం చేసే పనిని ఎంతగా చేపట్టినా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని సమాచారం. తక్కువ మాడ్యూల్స్ తోనే రైతులకు సేవలందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏ సమస్య ఉన్నా ఒక్క మాడ్యూల్ కిందనే దరఖాస్తు చేసుకునే వెసులుబాటును తీసుకురానున్నారు. ఐతే టెర్రాసిస్ రూపొందించిన సాఫ్ట్ వేర్ తో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ధరణి పోర్టల్ నిర్వహణను చేపట్టిన ఎన్ఐసీకి కూడా తలనొప్పిగా మారిందన్న వార్తలు వినిపిస్తున్నాయి.

## ట్రాఫిక్ నియమాలు పాటించకుంటే కఠిన చర్యలు

### - మద్యం త్రాగి వాహనాలు నడపవద్దు - ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్



సుల్తానాబాద్, డిసెంబర్-12 (తెలంగాణ పత్రిక):మద్యం త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్ అన్నారు. గురువారం సాయంత్రం సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ సిఐ అనీల్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని,రాంగ్ రూట్ లో ప్రయాణం నేరమని, వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడిపితే ఇటీవల కోర్టులో ప్రవేశపెట్టగా జైలు శిక్ష విధించారని ఎస్ఐ పేర్కొన్నారు. వాహనాలను నడిపేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలని అతివేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడి కుటుంబ పరంగా, ఆర్థికపరంగా నష్టపోతారని సూచించారు. వాహనాలను జాగ్రత్తగా నడిపి క్షేమంగా గమ్యం చేరాలని వాహనదారులకు ఎస్ఐ సూచించారు. ఎస్సై రవికాంత్ సిబ్బంది సంజీవ్, మహేష్ తదితరులు ఉన్నారు

## ములుగు జిల్లా టి న్యూస్ రిపోర్టర్ పోలోజు రామ్మూర్తి కి ఇటీవల భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదం జరుగగా, స్వగ్రామం లక్ష్మీదేవిపేటలో రామ్మూర్తి నిపరామర్శించిన జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,



తెలంగాణ పత్రిక దిశంబర్ 12,(ములుగు జిల్లా ప్రతినిధి )ములుగు జిల్లా లక్ష్మిదేవి పేట గ్రామాన్ని కి చెందిన టి న్యూస్ రిపోర్ట్ భూపాలపల్లి జిల్లా కేద్రంలో రోడ్డు ప్రమాదం జరిగినది,రామ్మూర్తి స్వగ్రామం లక్ష్మిదేవిపేటవెల్లి మాజీ గ్రాంథలాయల చైర్మన్ పోరికి గోవింద్. నాయక్,పరామర్శించి,ప్రమాదం జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు భారాస మండల అధ్యక్షులు పాలెపు శ్రీను,భారాస నాయకులు సాని కొమ్ము ఆదిరెడ్డి,అనుముల సురేష్, బాబు,అంతటి రాము పాల్గొన్నారు,.

## ఇటీవల మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:12( తెలంగాణ దినపత్రిక )శివంపేట్ మండల్ చండీ గ్రామంలో చాకలి పార్వతమ్మ కుటుంబనికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంరెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు, బి ఆర్ ఎస్ నాయకులు నర్సారెడ్డి, చాకలి మల్లయ్య, చాకలి బిక్షపతి, రాములు, మీయ్యడి అనిల్ తదితరులు పాల్గొన్నారు

## పోతంగల్ లో ఇసుక డంప్ సీజ్

పోతంగల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 12.పోతాంగల్ మండలంలోని మంజీరా నంది రెండవ బీర్జ్ వద్ద ఇసుక క్వారీకి వెళ్లే దారిలో 20 ట్రిప్పుల అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్ ను తహసీల్దార్ మల్లయ్య సీజ్ చేశారు. గ్రామంలోని గృహ నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులు డిడి కటినచో వారికి ఇసుక అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ యజమానుల పై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## పాత్రపురం గ్రామం లో తుడుం దెబ్బ మండల కమిటీ ఎన్నిక...

నూగూర్ వెంకటాపురం డిసెంబర్ తెలంగాణ పత్రిక12- ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని పాత్ర పురం గ్రామంలో గురువారం ఉదయం చింత సోమరాజు అధ్యక్షతన ఒకే కార్యకర్త సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జాతీయ కో కన్వీనర్ పొడెం రత్నం ఆదివాసులు కొన్ని వందల సంవత్సరాలుగా భూమి,నీరు, అడవి, సహజ వనరులపై,హక్కులు పొందుటకు పీరోచిత పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులు, చట్టాలు, అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు.

ఆదివాసులు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు, పోడు భూములకు, పూర్తిస్థాయిలో పట్టాలు పాలక ప్రభుత్వాలు ఇవ్వలేదని అన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అందని ద్రాక్ష గానే మిగిలాయని విద్య ఉద్యోగ ఉపాధి అవకాశా లు ఆదివాసులకు దక్కే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగపరమైన ఆదివాసుల హక్కులు చట్టాలు అమలు చేసుకుంటూ కు పోరాటం చేయవలసిన అవసరం ఉన్నదని ఆదివాసులకు పిలుపుని చ్చారు. అనంతరం ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్,



వెంకటాపురం మండలం "తుడుం దెబ్బ "కమిటీని ఎన్నిక చేశారు. గౌరవ అధ్యక్షులు బొగ్గుల బిక్షపతి, అధ్యక్షులు బాడిస కిషోర్, కంటి ప్రశాంత్, పాయల వెంకటేశ్వర్లు, ఏక నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం కిరణ్, సహాయ కార్యదర్శి తాటి నాగేందర్, తుర్స నాగేష్, సోడు రమేష్, ప్రచార కార్యదర్శి పాయల శ్రీను, కోశాధికారి బొగ్గుల రాజు ,తదితరులు ఎన్నుకోవడం జరిగింది.

## నర్సాపూర్ లో జాతీయ లోక్ అదాలత్

నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:12:( తెలంగాణ దినపత్రిక )-కక్షిదారులు రాజీ చేయదగ్గ కేసులలో రాజీ కుదుర్చుకోవచ్చు- జూనియర్ సివిల్ జడ్జ్ కంచైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్- న్యాయమూర్తి ఆర్.సిరి సౌజన్య రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం నర్సాపూర్ కోర్టు ఆవరణలో జాతీయలోక్ అదాలత్ నిర్వహించబడిందని జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సిరి సౌజన్య అన్నారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు,భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు,ఎక్సైజ్ కేసులు,బ్యాంక్ కేసులు ఇతర కేసులు రాజకీయ దగ్గర కేసులతో ఇరు వర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్నచిన్న తగాదాలతో కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరిగి తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా




కోర్టులో తమపై ఉన్నటువంటి కేసులను రాజి చేసుకొని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు. లోక్ అదాలత్ సమావేశంలో పోలీస్,ఎక్సైజ్ అధికారులు,కోర్టు కానిస్టేబుల్స్, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించిన ఎంఈఓ



**కొండపాక, డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక)**:సమగ్ర శిక్ష అభియాన్ కింద పనిచేసే పొరుగు సేవల ఉద్యోగులతో పాటు కేజీబీవీ సిబ్బంది సమ్మెబాటలో ఉన్న కారణంగా పలు పాఠశాలల్లో అధ్యాపకులు పాఠ్యాంశాలు బోధించడానికి దూరంగా ఉన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కొండపాక మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి కేజీబీవీ పాఠశాలను గురువారం సందర్శించి పలు తరగతులకు పాఠ్యాంశాలు బోధించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న వేళ విద్యార్థులు రివిజన్ చేయాలని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## రాజ్యసభ సభ్యులుగా ఆర్ కృష్ణయ్య ఎన్నిక



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక):** బీసీల ఆశాజ్యోతి టైగర్ ఆర్ కృష్ణయ్య గురువారం రాజ్యసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్, బీరకాయల యాదగిరి తదితరులు కలిసి శాలువాతో సన్మానించారు. రాబోయే సర్పంచ్, కౌన్సిలర్, ఎంపిటిసి స్థానిక ఎన్నికలలో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని వారు కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కుకునూరుపల్లి, డిసెంబర్ 12,(తెలంగాణ పత్రిక)**:కుకునూరుపల్లి మండల పరిధిలోని మెదినీపూర్ గ్రామానికి చెందిన తాడెం సాయిలు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. మనం నిబ్బరంతో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## పాత్రికేయులపై మోహన్ బాబు దాడి హేయం



నంగునూరు, డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక): సినీ నటుడు మోహన్ బాబు పాత్రికేయులపై దాడి చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తప్పట శంకర్, ఉపాధ్యక్షుడు శివ ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, కాంగ్రెస్ నాయకులు గౌరబోయిన సంపత్ కుమార్, జంగిటి శ్రీనివాస్, రాగుల కృష్ణ, రాగుల కనకయ్య , దేవులపల్లి చింటూ, శ్రీకాంత్ తదితరులు గురువారం నంగునూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సినీ నటుడు మోహన్ బాబు పాత్రికేయునిపై చేసిన దాడిని ఖండించారు. మండల కాంగ్రెస్ తరపున పూర్తి మద్దతును తెలియజేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించే మీడియాను దూషించడం మోహన్ బాబుకు తగదు అని మండిపడ్డారు. తక్షణమే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్తు బంద్



తెలంగాణ పత్రిక ఖమ్మం:వైరా (డిసెంబర్ 12)వైరా సబ్ స్టేషన్, ఆసిస్టెంట్ ఇంజనీర్ సుందర్ కుమార్,11కెవిలో లక్ష్మీపురం ఫీడర్ లో మరమ్మతుల కారణంగా లక్ష్మీపురం, గండగులపాడు, స్టేజి పినపాక, కేజీ సిరిపురం, పుసలపాడు, ముసలమడుగు, కొండాకొడిమ,

ఖానాపురం పరిసర ప్రాంతంలో ఉదయం 08.30నుండి 10.30వరకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య రైతులు మరియు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరిచగలరు మనవి

## పెంపుడు జంతువుల పూర్తి బాధ్యత యజమానులదే

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక):పెంపుడు జంతువుల పూర్తి సంరక్షణ బాధ్యత యజమానులదేనని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య పేర్కొన్నారు. గురువారంవిలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఎవరికైనా పెంపుడు జంతువులు ఉన్నట్లయితే వాటి నిర్వహణ సంరక్షణ బాధ్యత వారికే ఉంటుందని స్పష్టం చేశారు. పెంపుడు జంతు వులను యజమానులు బహిరంగ ప్రదేశంలో వదిలినప్పుడు అవి ఎవరికై నా హాని తలపెట్టిన, మలమూత్ర విసర్జన చేసిన, వాటి వలన ఇతరు లకు ఇబ్బంది కలిగిన ఆ జంతువుల యజమానులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జంతువుల వలన ఏదైనా జరిగితే వాటి యజమానులకు మున్సిపల్ చట్టం 2019 ప్రకారం జరిమానా విధించడమే ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయమునకు విరాళం



కొడిమ్యాల డిసెంబర్ 12.( తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు తిర్మలాపూర్ వాస్తవ్యులు వోడ్నాల రాజు - లావణ్య కూతురు పార్థివి మాతృశ్రీ ఎల్లవ్వ (తండ్రి కీ" శే"మల్లయ్య)ల కుటుంబం ఆలయానికి శాశ్వత చందాదారులు గా 25,016=00/-ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ, భక్తులు, గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. స్వామివారి అనేక అనేక మంగళ శాసనములు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు- దుబ్బాక ఏడిఏ మల్లయ్య




దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్12(తెలంగాణ పత్రిక):ఫర్టిలైజర్ దుకాణ యజమానులు, డీలర్లు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్ప వని దుబ్బాక ఏడిఏ మల్లయ్య అన్నారు. గురువారం దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ లో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాలకు సంబంధించిన లైసెన్సులు, ధరల పట్టికనుఅందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గొడుగుపల్లి గ్రామంలో రైతుల వ్యవసాయ పొలాలను పరిశీలించారు. వరి కోతల అనంతరం కొయ్యలను కాల్చితే భూసారం దెబ్బతింటుందని పాటు సూక్ష్మజీవులు నశిస్తాయని అన్నారు. భూమిలో ఉండే నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలు కాల్చడం వల్ల గాలిలో ఆవిరై పోతాయన్నారు. అలాగే నారుమడులను పరిశీలించి ప్రస్తుతం చలికాలంలో వాటిని రక్షించుకోవడానికి సస్యరక్షణ చర్యలను చేపట్టాలని పరు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఏఈవోలు సంతోష్ కుమార్, బాబురాజు, ఫర్టిలైజర్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

### - కాంగ్రెస్ నాయకులు బైరి ప్రవీణ్ కుమార్

సిద్దిపేట, డిసెంబర్12(తెలంగాణ పత్రిక):ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను సిద్ధిపేట పట్టణ కేంద్రంలో గురువారం ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యంతో 38వ వార్డులో ప్రారంభించారు. సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది బైరీ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వార్డు ప్రజలు ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే ఇప్పుడు జరుగుతుందన్నారు. సర్వే ఈ నెల 30 వరకు జరుగుతుందన్నారు. ఈ సర్వేలోఎవరి పేర్లు లేకున్నా ఆందోళన చెందవద్దని. తదుపరి విడతలో అర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇళ్లు రావడం జరుగుతది అన్నారు. వార్డు ప్రజలందరూ ప్రభుత్వ ఉద్యోగులకు సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండబోయిన రాజు, భూమిరాజు, బైరి బాలమణి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం

**- అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ అధ్యక్షతన**
**-10 తీర్మానాలను ఏకగ్రీవంగా**
**ఆమోదించిన సమావేశం,**

మేడ్చల్ జిల్లా (ప్రతినిధి / ఉప్పల్, డిసెంబర్ 12( తెలంగాణ పత్రిక)తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం గురువారం సాయంత్రం ఖైరతాబాద్ లోని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ బిల్డింగ్ మీటింగ్ హాల్ లో హైదరాబాద్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఎం. బి. కృష్ణ యాదవ్ అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ప్రారంభించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టి.జి.ఒ. రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాసరావు, ఏ సత్యనారాయణ హాజరయ్యారు. పలు తీర్మానాలను ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను వెంటనే విడుదల చేస్తూ సదరు బకాయిలను నగదు రూపంలో చెల్లించాలని, ప్రభుత్వం ఉద్యోగుల పెన్షనర్ల సమస్యల సహకారంతో అనగా కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తి లో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇ. హెచ్.ఎస్) ను వెంటనే అమలు పరచాలని ఏకగ్రీవంగా ఆమోదించారు. అదేవిధంగా ట్రస్ట్ లో ఉద్యోగులకు సమాన భాగస్వామ్యం కల్పించాలని,రాష్ట్రంలో సిపిఎస్, యుపిఎస్ లు రద్దు చేసి పాత పెన్షన్ ఓ పి ఎస్ ను పునరుద్ధరణ చేయాలని తీర్మానించారు.తెలంగాణ రెండవ పి.ఆర్.సి. రిపోర్ట్ ను వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు మెరుగైన ఫిమెంట్ తో పి.ఆర్.సి. ని వెంటనే అమలు చేయాలని,పెండింగ్ బిల్లులు జి.పి.ఎఫ్, మెడికల్ బిల్లులు, అన్నీ రకాల ఎరియర్స్ వెంటనే చెల్లించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.జిల్లా స్థాయి జాయింట్ స్టాఫ్ జోనల్ ఆఫీసర్స్ కమిటీ పునరుద్ధరించాలని, కొత్త జిల్లాలు మాత్రమే ఏర్పాటు చేసి అందుకు సరిపడు ఉద్యోగులను నియమించకుండ హైదరాబాద్ లో ఉన్న ఉద్యోగులను వేరే జిల్లాలకు డిప్యూటేషన్ లో పంపడం వలన హైదరాబాద్ లో జిల్లా కార్యాలయాల్లో ఉన్న ఉద్యోగులకు పని భారం పెరిగినందున వెంటనే నూతన నియామకాలు చేపట్టాలి.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన తో ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా హైదరాబాద్ జిల్లాలో పని చేస్తున్న అధికారులకు మరింత మెరుగైన నైపుణ్యం పెంపొందించుటకు ఇతర దేశాలకు పంపించే ఏర్పాటు చేయాలి,టిజి హైదరాబాద్ జిల్లా శాఖ సంఘ భవన నిర్మించుకొనుటకి 1000 గజాలకు తక్కువ కాకుండ హైదరాబాద్ జిల్లా పరిధిలో స్థలం కేటాయించాలి,ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా శాఖ డైరీ, క్యాలెండర్ లను డిసెంబర్ 31 లోపే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింప చేయాలని ఆమోదించడం జరిగినది.పై తీర్మానాలను కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించనైనది. ఈ కార్యవర్గ సమావేశంలో కేంద్ర సంఘ కోశాధికారి ఎం. ఉపేందర్ రెడ్డి, మహిళా ప్రతినిధి దీపా రెడ్డి, టి జి . హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షులు జి. అశిన్న, ట్రెజరర్ ముదుగూరి వెంకట రమణ, వైస్ ప్రెసిడెంట్స్ డా. ఎస్ సురేందర్, అలువాల రాజేందర్, పంజాల రెడ్డి, జాయింట్ సెక్రేటరీస్ మహమ్మద్ గౌస్, వి. శ్రీరామ, డా. శ్రీమతి, సునీత జోషి, ఆర్గనైజింగ్ సెక్రటరీ క్రమత పూనమ్, పబ్లిసిటి సెక్రెటరీ మంచాల రమందర్ ఆఫీసు సెక్రెటర్ గోపాల కృష్ణ, కల్చరల్ సెక్రెటరీ రమేశ్, స్పోర్ట్స్ %౦% గేమ్స్ సెక్రెటరీ డా ఎం సందీప్ కుమార్ ఎక్సిక్యూటివ్ కమిటి మెంబర్స్ జూపల్లి నరసింహ రామ్, శ్రావణ్ కుమార్ రెడ్డి, పావని శ్రీ శ్రావణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన సహాయకురాలు కు ఉపాధ్యాయుల ఆర్థిక సాయం...




**గంభీరావుపేట డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన సహాయకురాలుగా పనిచేస్తున్న కందుకుల వరలక్ష్మి కుమారుడు కందుకుల నవీన్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ ప్రమాదానికి గురై హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించాడు ఆమె ఆర్థిక పరిస్థితికి చేయూతగా మల్లారెడ్డిపేట జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం తమ వంతు సహాయంగా 10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఆర్థిక సాయం చేసిన వారిలో ప్రధానోపాధ్యాయులు జె వి నర్సింగరావు ఉపాధ్యాయులు పి శంకర్ ఎం కనకయ్య డి సత్యనారాయణ జె రజని బి లక్ష్మీనారాయణ సిహెచ్ పుష్పలత ఎల్ ప్రమీల ఎన్ ప్రవంతి ఎల్ శ్రీనివాస్ జి మనోహర్ తోపాటు ఓఎస్ శ్రీనువాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ లకు కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామిలపై అసెంబ్లీలో చర్చించాలి

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు డిబిఎఫ్ వినతి**

**దుబ్బాక (ప్రతినిధి, డిసెంబర్12(తెలంగాణ పత్రిక)**:కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ,ఎస్టీ లకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని అసెంబ్లీ లో చర్చించాలని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు దళిత బహుజన ఫ్రంట్ విన్నవించింది.సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీ రాములుతో కలిసి డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ లు గురువారం తన నివాసంలో హరీష్ రావును కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ అధికారం లోకి రాగానే ఎన్నికల హామిలనువిస్మరించినదన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామనె హామి నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు.బడ్జెట్లో మొక్కుబడిగా నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు .ఎస్సీల రిజర్వేషన్ లను 18 శాతం పెంచుతామని హామిని సైతం మరిచారన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ను మాల,మాదిగ ,ఉపకులాల కార్పొరేషన్ లుగా విభజిస్తామనె హామి పట్టించుకోవడం లేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించినప్పటికి కొత్త యాక్షన్ ప్లాన్ విడుదల చేయడం లేదన్నారు.గతంలో ని పెండింగ్ సబ్సిడీ లను విడుదల చేయడం లేదని తెలిపారు.ఉపాధి హామి కార్మికులకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయ పథకం కార్యరూపం దాల్చలేదని,కౌలు రైతులకు రైతు భరోసా అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.అంబేద్కర్ విదేశీ విద్యానిధికి నిధులు ఇవ్వడం లేదనిగురుకులాలు,సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహార అందించకపోవడంతో కలుషిత ఆహారం వల్ల ఆసుపత్రుల పాలై మరణిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం సైతం వికటిస్తు విద్యార్థులు ఆసుపత్రులపాలవుతున్నారన్నారు.పేదలకు భూపంపిణీ ని అటకెక్కించారన్నారు.దాడులకు గురవుతున్నఎస్సీ,ఎస్టీ అట్రాసిటి బాధితులకు తక్షణ సహాయం, నష్టపరిహారం అందించడం లేదు.పునరావా సంకల్పించడలేదని41 సిఆర్పిసి పేరుతో నిందితులకు స్టేషను బెయిల్ ఇస్తుండటంతో దాడులు మరింత పెరుగుతున్నాయన్నారు. ఎస్సీ,ఎస్టీల పై దాడులను సమీక్షించి అరికట్టెందుకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టం ప్రకారం సంవత్సరంలో రెండుసార్లు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగాల్సిన హైపవర్ కమిటి సమావేశం జరగలేదన్నారు.ఎస్సీ,ఎస్టీ ఎస్డిఎఫ్ చట్టం ప్రకారం నిధుల కేటాయింపు లు జరగడం లేదని,చట్టం అమలు కావడం లేదన్నారు.దళితులసంక్షేమం,అభివృద్ధి రక్షణలు సమగ్ర అభివృద్ధి పై అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కొరగా మాజీ మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించారని శంకర్ తెలిపారు.



## రైతులకు నాణ్యమైన ఎరువులను విత్తనాలను అందించాలి

**జిల్లా వ్యవసాయ అధికారి రాధిక**



**తొగుట, డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక)**:తొగుట మండల కేంద్రంతో పాటు తొగుట మండల పరిధిలోని వెంకట్రావుపేటలోని ఎరువుల దుకాణములను జిల్లా వ్యవసాయ అధికారి రాధిక గురువారం తనిఖీ చేయారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రాధిక మాట్లాడుతూ డీలర్స్ అందరు రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలని సూచించారు. ఎరువులు విధిగా ఈ పాస్ మెషిన్ ద్వారానే అమ్మాలని సూచించారు, రికార్డులు పరిశీలించారు. ఈ యాసంగి పంటలకు రైతులకు అవసరం అయిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ తనిఖీలో తొగుట వ్యవసాయ అధికారి మోహన్, డీలర్లు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో జరిగే ప్రజామహ సభలో గద్దర్ పుస్తకాల అవిష్కరణ

**ఎండిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్**

**దుబ్బాక (ప్రతినిధి, డిసెంబర్12(తెలంగాణ పత్రిక)**:ఈ నెల 15 న సిద్దిపేట విపంచి కళా నిలయం లో గద్దర్ ఫౌండేషన్ అధ్వర్యంలో జరిగే ప్రజా మహసభలో ప్రజా యుద్ద నౌక గద్దరన్న రచించిన నాలుగు పుస్తకాలను అవిష్కరించనున్నట్లు ఎండిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్, రేషన్ డీలర్ల అసోసియేషన్ మండల అధ్యక్షుడు బిక్షపతి లు తెలిపారు.గురువారం దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలం లింగుపల్లి లో గద్దర్ ప్రజామహసభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా మండిర దళిత సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ ఈ నెల 15 న ఆదివారంనాడు ఉదయం పది గంటలకు సిద్దిపేట బైపాస్ రొడ్డులోని విపంచి కళా నిలయం లో జరిగే ప్రజా మహసభ కు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ మహ సభ కు ముఖ్య అతిథి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ప్రెస్ అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాహిత్య అకాడమి మాజి చైర్మన్ నందినిసిధారెడ్డి,కవి,గాయకులు , ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ సాంస్కృతిక సారధి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్,గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి,గద్దర్ కుమారుడు జి.వి.సూర్యకిరణ్ , డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ మహ సభ లో గద్దర్ రాసిన పుస్తకాలైన పాటల జీవకణం,తరగని గని,లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను అవిష్కరించనున్నామన్నారు.ఈ మహసభ ను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు,ప్రజా సంఘాలు దళిత,బహుజన సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నవీన్, బాల్ నర్సు, శంకర్, స్వామి, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.




# సిద్దిపేటలో జరిగే ప్రజామహ సభలో గద్దర్ పుస్తకాల అవిష్కరణ


**డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్**

**దుబ్బాక (ప్రతినిధి, డిసెంబర్12(తెలంగాణ పత్రిక)**:ఈ నెల 15 న సిద్దిపేట విపంచి కళా నిలయం లో గద్దర్ ఫౌండేషన్ అధ్వర్యంలో జరిగే ప్రజా మహసభలో ప్రజా యుద్ద నౌక గద్దరన్న రచించిన నాలుగు పుస్తకాలను అవిష్కరించనున్నట్లు డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ తెలిపారు. గురువారం అక్బర్ పేట భూ%శ%పల్లి లో గద్దర్ ప్రజామహసభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ మాట్లాడుతూ ఈ నెల 15 న ఆదివారంనాడు ఉదయం పది గంటలకు సిద్దిపేట బైపాస్ రొడ్డులోని విపంచి కళా నిలయం లో జరిగే ప్రజా మహసభ కు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ మహ సభ కు ముఖ్య అతిథి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ప్రెస్ అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాహిత్య అకాడమి మాజి చైర్మన్ నందిని సిధారెడ్డి,కవి,గాయకులు ,ఎమ్మెల్సీ దేశపతి శ్రీ నివాస్, మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ సాంస్కృతిక సారధి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్,గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి,గద్దర్ కుమారుడు జి.వి.సూర్యకిరణ్ , డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ మహ సభ లో గద్దర్ రాసిన పుస్తకాలైన పాటల జీవకణం,తరగని గని,లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను అవిష్కరించనున్నామన్నారు.ఈ మహసభ ను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు,ప్రజా సంఘాలు దళిత,బహుజన సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్**
**రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజు యాదవ్**

**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 12**సూర్యాపేట హుజూర్ నగర్ పట్టణంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజు యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రైవేట్ టీచర్లందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో అర్హులైన ప్రైవేట్ టీచర్లందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, సూర్యాపేట కలెక్టర్ కి, హుజూర్ నగర్ ఆర్డీవో కి, హుజూర్ నగర్ ఎమ్మార్వో కి, హుజూర్ నగర్ కమిషనర్ కి, మరియు మున్సిపాలిటీ చైర్మన్ గెల్లి అర్చన రవికి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డికి మరియు 28 వార్డు కౌన్సిలర్లకు అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వినతి పత్రాలు ఇవ్వామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పుడు యాప్ తయారుచేసి అర్హుల కోసం కమిటీ వేయడం జరిగింది. ఆ ఇందిరమ్మ కమిటీలో అర్హులైన ప్రైవేట్ టీచర్ల పేర్లు వచ్చేలా అధికారులను, చైర్మన్ ను, వైస్ చైర్మన్ ను, 28 వార్డ్ కౌన్సిలర్లను మరియు వార్డ్ ఆఫీసర్లను, ఇందిరమ్మ కమిటీ సభ్యులను పేరుపేరున కోరుచున్నామని అన్నారు. అర్హులైన ప్రైవేటు టీచర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గొట్టె నాగమణి, మన్నెం నాగరాజు, చికాకోళ్ల శ్రీనివాస చారి, గొట్టె అంజనేయులు, ఏ విజయ్ కుమార్, సునీత, రఘునాథ్, హేమలత,షబానా,మరియు కోటేశ్వర తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అభినందనలు తెలిపిన మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు

**మద్దూరు, డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక)**:మద్దూరు మండలంలో నిర్వహించిన సిఎం కప్పు క్రీడా పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేబర్తి విద్యార్థిని, విద్యార్థులు వివిధ క్రీడలలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులను మద్దూరు మండల ఎంఈఓ వరదరాజు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు చంద్రభాను, పాఠశాల ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. మండలంలో నిర్వహించిన క్రీడలలో పురుషుల విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానాన్ని గెలుపొందారు. అదేవిధంగా కోకోలో ద్వితీయ స్థానం, మహిళా విభాగం కోకోలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారని తెలిపారు. అట్టి విద్యార్థులను జిల్లాలో జరిగే సిఎం కప్పు పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని, భవిష్యత్తులో బాగుగా చదువుకుంటూ మంచి క్రీడాకారులుగా రూపుదిద్దుకోవాలని ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, సంపత్, చంద్రారెడ్డి, రవి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు, ప్రశాంత్, కవిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కార్తీక్, దుర్గాప్రసాద్, సాత్విక్, రోహిత్ రెడ్డి, మల్లికార్జున్, నందకిషోర్, రమేష్, రుచిత, నిహారిక, భార్గవి, మంగ, జోష్ణ తదితరులు అందరూ వారిని అభినందించారు.




# సిద్దిపేట జిల్లాకు పూర్తి స్థాయి ఈడిని నియమించండి

**-ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్**
**ప్రీతం ను కోరిన కాంగ్రెస్ నాయకులు**

**చేగుంట (ప్రతినిధి డిసెంబర్ 12:తెలంగాణ పత్రిక**:తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం తో హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయినా మండల కాంగ్రెస్ నాయకులు అనంతరం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కు పూర్తి స్థాయి ఈడి ని నియమించాలని కోరారు.దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు త్వరితగతిన అందించేవిధంగా చొరవ చూపాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన దుబ్బాక నియోజకవర్గ ఎస్సీ కుటుంబాలకు లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సింధం శశికాంత్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తదితరులు ఉన్నారు.



# శ్రీకాలభైరవ ఆలయ బ్రహ్మోత్సవాలులి

**మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ,**
**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని బ్రహ్మోత్సవాలకు**
**ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు.**

**మేడ్చల్ జిల్లా (ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)**ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లే అవుట్లోని శ్రీ స్వయంభు కాలభైరవ దేవాలయం బ్రహ్మోత్సవాలకు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు.డిసెంబరు 22, 23 తేదీలలో ఆలయ బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సర్వేను పరిశీలించిన తహసిల్దార్

**తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా (డిసెంబర్ 12)** మున్సిపాలిటీలో జరుగుతున్న సర్వేను తహసిల్దార్ శ్రీనివాసరావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్దిదారుల ఇంటి వద్దనే ఉండాలని అధికారులకు సహకరించాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలని సిబ్బందిని సూచించారు ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వేణు వార్డ్ ఆఫీసర్లు ఉన్నారు



# కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు
- తుమ్మల నాగేశ్వర రావు పారిశుధ్య సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి
- మంచి నీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి వర్షాకాలం కంటే ముందు ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి కావాలి
- మునిసిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

(తెలంగాణపత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 12)ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:ఖమ్మం నగర పరిధిలో కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ,మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పోరేషన్ లో విలీనమైన పంచాయతీలలో కార్మికుల కొరత, త్రాగు నీటి సమస్యలు, ఫాగింగ్ యంత్రాలు, పనిముట్లులేవనిక్షేత్రస్థాయినుంచిఫిర్యాదులుఅందుతున్నాయని, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మొదటి ప్రాధాన్యతగా పనిముట్లు, ఫాగింగ్ యంత్రాలు కొత్తవి కొనుగోలు చేసి సంబంధిత విలీన ప్రాంతాలకు సరఫరా చేయాలని మంత్రి అన్నారు. ప్రతి డివిజన్ కు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ లు తయారు చేసి సంబంధిత డివిజన్ ఇంజనీర్ అధికారులు, డివిజన్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు ఉండేలా చూడాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది కొరత ఉందని, అటెండెన్స్ తప్పుగా నమోదు అవుతుందని, నీటి లీకేజీ సమస్యలు వేగంగా పరిష్కారం కావడం లేదని మంత్రి అన్నారు. నగరంలో విద్యుత్ కనెక్షన్లు సంబంధించి దరఖాస్తులు వెంటనే డిస్పోజ్ చేయాలని, అనర్హత ఉంటే వెంటనే ఆ దరఖాస్తుదారు లకు తెలియజేయాలని అన్నారు. పార్కు, జంక్షన్ ల నిర్వహణ సరిగ్గా లేదని, దీనిని మరింత మెరుగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని మంత్రి అన్నారు. కుక్కల జనాభా నియంత్రణ ఆపరేషన్ లక్ష్యాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా మొక్కల పెంపకం పర్యవేక్షించాలని అన్నారు.ప్రైవేట్ స్థలాల్లో ఫెన్సింగ్ వేసుకోవాలని, అక్కడ చెత్త చేరడానికి వీలు లేదని, రెండు, మూడు సార్లు నోటీసు ఇచ్చిన తరువాత కూడా యాజమాన్యుల నుంచి స్పందన రాకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, నగరంలో ప్రభుత్వ సంస్థల్లో ముందస్తుగా ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా ఇంకుడు గుంతల నిర్మాణం జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. రాబోయే 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని అన్నారు. స్లాటర్ హౌస్ కు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి ఆర్డీవో ను ఆదేశించారు. ఖమ్మంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని, కొత్తగా త్రాగునీటి కోసం ఏ పనులు చేపట్టాలి, అమృత్ క్రింద ఎలా చేపట్టాలి వివరాలతో నివేదిక అందించాలని అన్నారు.ప్రతి డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య, త్రాగు నీరు పరిశీలించి రోజు రిపోర్ట్ అందించేలా అబ్జర్వర్లను నియమించుకోవాలని మంత్రి మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా బల్క్ నీటి సరఫరా అందించే ప్రైవేట్ పరిశ్రమలు, సంస్థల వివరాలు అందించాలని అన్నారు. వర్షాకాలం వచ్చే లోపు నగరంలో వరదల నియంత్రణకు చేపట్టాల్సిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంపుల నిర్మాణం జరుగుతుంటే సిబ్బంది సైలెంట్ గా ఉండటం ఏంటని మంత్రి ప్రశ్నించారు. రోడ్లను ఆక్రమించి నిర్మాణం జరిగే ర్యాంపులను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్స్, వైన్ షాపుల ముందు వాహనాల పార్కింగ్ విపరీతంగా ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటిని పరిష్కరించాలని అన్నారు. గంజాయి విక్రయాలు చేసే వారిపై పి.డి యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. మన నగరానికి ఎట్టి పరిస్థితుల్లో గంజాయి, మాధక ద్రవ్యాల సరఫరా రావడానికి వీలు లేదని, యువత భవిష్యత్తు దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత అంశంగా డ్రగ్స్ అంశాన్ని పరిశీలించాలని అన్నారు. రాబోయే వర్షాకాలం కంటే ముందు రాజమండ్రి రహదారి పూర్తి కావాలని, దీని కోసం ధంసలాపురం ఫ్లై ఓవర్ తో సహా పూర్తి కావాలని అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ కు క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చర్యలు చేపట్టామని, ప్రతి వాహనాన్ని జిపిఎస్ ట్రాకర్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నామని అన్నారు. ప్రతి డివిజన్ అధికారి పరిధిలో నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త వేర్వేరుగా వచ్చే విధంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది కేటాయింపు ప్రతి డివిజన్ కు ఒకే విధానంలో కాకుండా శాస్త్రీయ పద్దతిలో చేస్తున్నామని అన్నారు. డివిజన్ ప్రతి స్ట్రెచ్ కు పారిశుధ్య సిబ్బంది విధులను పక్కాగా కేటాయించి, పారిశుధ్య ప్రణాళిక అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. డివిజన్ లో ఎటువంటి చెత్త వస్తుంది గమనించి పారిశుధ్య ప్రొఫైల్ ప్రతి డివిజన్ కు తయారు చేస్తున్నామని అన్నారు. నగరం కార్పొరేషన్ పరిధిలో జ్యూస్ షాపులు, హోటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్, మొదలగు వాణిజ్య కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నాయి, అక్కడి నుంచి ఎటువంటి చెత్త వస్తుంది, రోడ్డుపైన ఆ చెత్త పడకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేసి, ప్రతి నెలా కార్పొరేషన్ పరిధిలో హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెడ్తున్నామని కలెక్టర్ తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త సెగ్రిగేషన్ పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ బ్యాన్ అమలు ప్రణాళిక ప్రకారం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ప్రతి డివిజన్ కు పారిశుధ్య ప్రణాళిక తయారు చేశామని, ప్రతి డివిజన్ సంబంధించిన వాటర్ మ్యాన్, లైన్ మ్యాన్, పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు సంబంధిత ప్రజలకు తెలిసే విధంగా గోడలపై రాశామని, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించామని, పారిశుధ్య వాహనాల్లో జిపిఎస్ ఏర్పాటు చేసి ఆ వాహనాల మూమెంట్ ను మానిటరింగ్ చేస్తున్నామని అన్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య కంట్రోల్ రూమ్ శుక్రవారం నుంచి ప్రారంభిస్తామని, పారిశుద్ధ్య కార్మికులకు షూస్, మొదలగు సేఫ్టీ మేటిరియల్ సరఫరా చేశామని, పోస్టాఫీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారిశుధ్య సిబ్బంది జీవిత బీమా కల్పనకు చర్యలు చేపట్టామని, పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య సమస్యల నిమిత్తం 5 లక్షల రూపాయల రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేశామని అన్నారు.యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి రోజూ 15 నుంచి 20 ఆపరేషన్లు చేస్తున్నామని, కోతులు, పందుల సమస్య పరిష్కారం కోసం సంబంధిత ప్రైవేట్ ఏజెన్సీలతో సంప్రదింపులు జరుగుతున్నాయని, సమస్య ఉన్న వీధిలైట్ల రిప్లేస్మెంట్ కు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కార్పొరేషన్ కార్పోరేటర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ గడ్డపై సమర శంఖారావం బీసీల ధర్నా

**నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:13( తెలంగాణ దినపత్రిక )** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు అవార్డు గ్రహీత రాష్ట్ర బీసీ నాయకులు బండారి గంగాధర్ గారు ఢిల్లీలో బీసీ నాయకులతో కలిసి జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేపట్టారు చట్టసభల్లో బీసీల వాటకై మేమెంతో మాకంత నినాదంపై జన గణలో కులగన జరపాలని నినాదంపై వారు ఢిల్లీ గడ్డపై ప్రసంగించడం జరిగింది 77 ఏళ్ల స్వతంత్ర పోరాటం లో కులగలను పోరాటంలో భాగంగా బీసీల హక్కులకై పోరాటం చట్టసభల్లో నిర్వహించి బీసీలకు అన్యాయం జరగకుండా ఎవరు వాటా వాళ్లకు ఇవ్వాలని వారు ప్రసంగించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు చిరంజీవి. హిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్ధిశ్వర్ ఆజాద్.తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదనాచారిఓయూ స్టూడెంట్ ఆర్గనైజర్ కిరణ్.బిసి సోషల్ ఆర్గనైజర్ పిడికిలి



రాజుమున్నూరు కాపుఅధ్యక్షులు పుట్టం పురుషోత్తం.తెలంగాణ మాజీమంత్రిశ్రీనివాస్ గౌడ్.ఎంపీ రవిచంద్ర.కె.వి గౌడుమీరు బీసీరాష్ట్ర నాయకులు స్వామి బీసీ నాయకులు శంభుని రాజకుమార్ గౌడ్ . బీసీ నాయకులు కుమ్మరి నాగరాజు.తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## అఖిలపక్ష పార్టీ నేతలతో సమావేశమైన ఎంపీడీవో

**కొండపాక, డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక):**ఉమ్మడి కొండపాక మండల వ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలని కొండపాక ఎంపీడీవో వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలోని సమీకృత మండల కార్యాలయ భవన సముదాయంలో చేసిన అఖిలపక్ష పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో ఏర్పాటు చేయబోయే పోలింగ్ కేంద్రాల వివరాలను తెలియపరిచారు. అభ్యంతరాలను నివేదికగా రూపొందించి ఉన్నతాధికారులకు పంపిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, బిఆర్ఎస్



రాష్ట్ర నాయకులు అంబటి బాలచంద్రంగౌడ్, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ పిష్కె అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతి ప్రధానం

**కొండపాక, డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక):**కొండపాక మండల కేంద్రంలోని వేద ఇంటర్నేషనల్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో గడిచిన మూడు రోజులుగా నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు గురువారం ముగించేశారు. క్రీడల చివరి రోజు బాలుర, బాలికల విభాగంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మహిళల విభాగంలో బందారం గ్రామ క్రీడాకారులు ప్రథమ స్థానంలో నిలువగా, సిరిసినగండ్ల క్రీడాకారులు ద్వితీయ బహుమతి పొందారు. ఇదిలా ఉండగా బాలుర విభాగంలో మొదటి బహుమతి లకుడారం క్రీడాకారులు కైవసం చేసుకోగా, రన్నరప్ జట్టుగా అంకిరెడ్డిపల్లి క్రీడాకారులు నిలిచారు. విజేత జట్టు క్రీడాకారులకు ఎంపీడీవో వెంకటేశ్వర్లు చేతుల మీదుగా



సిఎం కప్పులను అందజేశారు. కార్యక్రమంలో పిడి నర్ర భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొలోస్ట్రమ్.. గొప్ప ఫుడ్ సప్లిమెంట్!



కొలోస్ట్రమ్ పేరు మనకు అంతగా పరిచయం లేకపోవచ్చు. కానీ, ఆవు ముర్రుపాలు లేదా జున్నుపాలనే ఇంగ్లిష్‌లో కొలోస్ట్రమ్ అంటారు. దూడకు జన్మనిచ్చిన తర్వాత ఆవు పొదుగు నుంచి కొన్ని రోజులపాటు విడుదలయ్యే ముర్రుపాలను 'ద్రవరూప బంగారం' (లిక్విడ్ గోల్డ్)గా భావిస్తారు. ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, యాంటిబాడీస్ పుష్కలంగా ఉండే ఆవు ముర్రుపాలు మన శరీర కణాల మరమ్మతు, గాయాలు మాన్పడం, రోగ నిరోధక వ్యవస్థ, పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయని వివిధ అధ్యయనాల్లో వెల్లడైంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ముర్రుపాలను భారతదేశంలో వేల సంవత్సరాల కిందటే ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించారు. వీటిపై శాస్త్రీయ అధ్యయనం 1799లో క్రిస్టఫ్ విల్‌హెల్మ్ హూఫ్‌లాండ్ నిర్వహించాడు. మన ఆరోగ్యానికి అండగా నిలిచే ఆవు ముర్రుపాలు ఇప్పుడు పొడి, ట్యాబ్లెట్ల రూపంలో సప్లిమెంట్లుగా దొరుకుతున్నాయి. వీటి మేలు గురించి తెలుసుకుందాం.

అథ్లెట్ల ప్రదర్శన మెరుగుపడటానికి, వాళ్లు గాయాల నుంచి త్వరగా కోలుకోవడానికి కొలోస్ట్రమ్ సాయపడుతుంది. కొలోస్ట్రమ్‌లో ఇమ్యునోగ్లోబ్యులిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన రోగ నిరోధక వ్యవస్థకు గొప్పశక్తినిస్తాయి. దీంతో మనం ఇన్ఫెక్షన్ల బారినపడే ముప్పు తగ్గుతుంది. రోజుకు ఒకటి చొప్పున కొలోస్ట్రమ్ సప్లిమెంట్ తీసుకునే 79 శాతం మంది లాలాజలంలో యాంటి బాడీస్ మోతాదు పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు. అలా ఈ సప్లిమెంట్లు మన శ్వాసనాళాన్ని ఇన్ఫెక్షన్ల బారినపడకుండా నివారిస్తాయట. అంతేకాదు.. కొలోస్ట్రమ్‌లో లాక్టోఫెరిన్, లైసోజైమ్ అనే యాంటిమైక్రోబియల్ (సూక్ష్మజీవి నిరోధక) ప్రొటీన్లు ఉంటాయి. ఇవి ఎన్నో ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి మనకు రక్షణను ఇస్తాయి. అయితే కొలోస్ట్రమ్ సప్లిమెంట్లను పాలంటే అలర్జీ ఉన్నవాళ్లు కొంచెం ఆలోచించి తీసుకోవాల్సి ఉంటుంది. పైగా వీటికి అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) నుంచి అనుమతులు కూడా రాలేదు. ఇక ఈ సప్లిమెంట్లు మోతాదు మించితే కడుపు ఉబ్బరం, డయేరియా లాంటి జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. చిన్నపిల్లలు, బాలింతలు వీటిని తీసుకోకూడదు. ఎవరైనా సరే డాక్టర్ల సలహా మేరకే సప్లిమెంట్లను తీసుకోవాలి. కొలోస్ట్రమ్‌కు ఇదే నియమం వర్తిస్తుంది.

## ఇప్పటికైనా మార్పు వచ్చేనా?

గోదావరిఖని:విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంతో నగరపాలిక నిర్వహణ మెరుగుపడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేస్తానని, నిర్వహణ తీరు మెరుగు పరచుకోకుంటే చర్యలు తప్పవని శనివారం నిర్వహించిన నగరపాలిక సమీక్షలో కలెక్టర్ పేర్కొన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడంటూ పారిశుద్ధ్య తనిఖీ అధికారిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు. సుదీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతున్న బిల్ కలెక్టర్‌ను సస్పెండ్ చేశారు. నగరపాలక ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించేందుకు ముగ్గురు అధికారులతో పాటు వారికి సహాయకులుగా 12 మంది పారిశుద్ధ్య పర్యవేక్షకులున్నారు. క్షేత్రస్థాయిలో సహాయ పర్యవేక్షకులు మాత్రమే పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపడుతుండగా పర్యవేక్షకులు మాత్రం అప్పుడప్పుడు క్షేత్రస్థాయి పర్యవేక్షణకు వెళుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు గుప్పించుకోవడం మినహా పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇంటింటా చెత్త సేకరణ మొదలుకొని సేంద్రియ ఎరువు తయారీలో ఒకప్పుడు రామగుండం నగరపాలిక ముందంజలో ఉండగా ఇప్పుడు పూర్తిగా గాడి తప్పింది. రహదారుల వెంట చెత్తకుప్పలు దర్శనమిస్తూనే ఉన్నాయి. నగరపాలక కార్యాలయంలో తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశించడంతో సమయపాలన కొంత మెరుగు పడే అవకాశమున్నట్లు పలువురు భావిస్తున్నారు. పారిశుద్ధ్య విభాగంలోని కొందరు కార్మికులు ఒకరికి బదులుగా ఒకరు విధులకు వస్తుండగా కొందరు విధులకు రాకుండానే వేతనాలు పొందుతున్నారనే ఆరోపణలున్నాయి. కొందరు తాజా, మాజీ ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో పనిచేస్తున్నట్లు సమాచారం. నగరపాలక కమిషనర్‌గా శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టిన వెంటనే వీటిపై దృష్టి సారించి ఇళ్లల్లో పనిచేసేవారిని వెనక్కి పిలిపించడంతో పాటు హాజరులో అక్రమాలను అరికట్టేలా నిరంతరంగా క్షేత్రస్థాయి పర్యటన చేపట్టడంతో కొంత మేరకు ప్రయోజనం చేకూరుతోంది. తమకు బిల్లుల చెల్లింపుల్లో సంబంధిత విభాగానికి చెందిన ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ గుత్తేదారులు స్వయంగా జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేయడం గమనార్హం.

## హాలీవుడ్ రేంజ్ లో పాస్టర్.. ఎట్టకేలకు అరెస్ట్...

న్యూఢిల్లీ, : స్వయం ప్రకటిత దేవుళ్లుగా చలామణి అయ్యేవారిని మనం చాలా మందిని చూస్తూనే ఉంటాం. బాబాలు, పాస్టర్ల పేర్లతో తాము దేవుళ్లు పంపిన దూతలు అని.. తామే దేవుళ్లమని.. ప్రజలను నమ్మించి అడ్డంగా దోచుకునే దొంగల లోగుట్టు ఇప్పటికి ఎంతోమం దిది బయటపడింది. అమాయక ప్రజలను మోసం చేస్తూ.. వారి నుంచి డబ్బులు దండుకుని.. ఒక సామ్రాజ్యమే ఏర్పాటు చేసుకున్న వారు చాలా మంది ఉన్నారు. భక్తి, దేవుడి ముసుగులో అక్రమ కార్యకలాపాలు సాగిస్తూనే ఉంటారు. డబ్బు, డ్రగ్స్, అమ్మాయిలు, ఆయుధాలు, ఉగ్రవాదులు.. ఇలా చట్టవ్యతిరేక పనుల్లో భారీగా డబ్బులు దండుకుంటూ ఉంటారు. ఇలాగే ఓ పాస్టర్ చేస్తున్న అరాచకాలను తట్టుకోలేని ప్రభుత్వం అతడ్ని అరెస్ట్ చేయాలని ఆదేశించింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు 2వారాలపాటు అనేక రకాల ప్రయత్నాలు చేసి ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన ఫిలిప్పీన్స్‌లో చోటు చేసుకుంది.ఫిలిప్పీన్స్‌లోని దావోవ్ నగరంలో తన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని అనేక అరాచకాలకు పాల్పడుతున్న పాస్టర్ అపోలో క్విబోలాయ్‌ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విశ్వం మొత్తానికి తాను యజమానిని అని.. అంతేకాకుండా దేవుడు ఎంపిక చేసిన బిడ్డను అని ప్రకటించుకున్న అపోలో.. ఏకంగా ఒక సామ్రాజ్యాన్నే ఏర్పాటు చేసుకున్నాడు. ది కింగ్‌డమ్ ఆఫ్ జీసెస్ క్రైస్ట్ పేరుతో 75 ఎకరాల్లో ఒక పెద్ద సామ్రాజ్యాన్ని స్థాపించుకున్నాడు. ఇందులో 75వేల సీట్ల కెపాసిటీ ఉన్న ఒక భారీ స్టేడియంతోపాటు ఓ ప్రార్థనా మందిరం, మరో 40 బిల్డింగ్‌లు ఉన్నాయి. ఇక అతడికి 70 లక్షల మంది భక్తులు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారుఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటెర్టోకు అపోలో క్విబోలాయ్ బాగా దగ్గరి వ్యక్తి. అంతేకాకుండా రోడ్రిగో డ్యూటెర్టోకు ఆధ్యాత్మిక సలహాదారుడిగా కూడా ఈ అపోలో క్విబోలాయ్ పనిచేశారు. అయితే రోడ్రిగో ఫిలిప్పీన్స్ అధ్యక్ష పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి అపోలోకు కష్టాలు ప్రారంభం అయ్యాయి. ఈ క్రమంలోనే 2021లో అపోలో క్విబోలాయ్‌పై అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ పలు అభియోగాలను మోపింది. చిన్న పిల్లలను సెక్స్ రాకెట్‌లోకి దింపడం.. ప్రజలను మోసం చేయడం.. భారీగా డబ్బును స్మగ్లింగ్ చేయడం వంటి అనేక కేసులను అపోలో క్విబోలాయ్‌పై మోపారు. ఫిలిప్పీన్స్ నుంచి అతడు బాలికలు, మహిళలను అమెరికాకు తరలిస్తున్నట్లు అమెరికా ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎఫ్‌బీఐ పేర్కొంది. అంతేకాకుండా చారిటీ రూపంలో డబ్బును అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించింది. తన వ్యక్తిగత మహిళా సహాయకురాళ్లతో అతడు లైంగిక వాంఛలను తీర్చుకున్నట్లు కూడా అపోలో క్విబోలాయ్‌పై అనేక అభియోగాలు నమోదయ్యాయి. దుబాయ్‌లో చిక్కుకున్నవారికి గుడ్‌న్యూస్అతడిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎలాగైనా సరే అపోలో క్విబోలాయ్‌ని అరెస్ట్ చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఏకంగా 2 వారాల పాటు సాగిన హైడ్రామా అనంతరం ఆదివారం అతడ్ని అరెస్ట్ చేశారు. 'ది కింగ్‌డమ్ ఆఫ్ జీసెస్ క్రైస్ట్' సామ్రాజ్యాన్ని దాదాపు 2వేలమంది పోలీసులు ముట్టడించారు. అది తెలుసుకున్న అపోలో మద్దతుదారు లు.. దాని చుట్టూ ఒక కవచంలా ఏర్పడి భద్రతా దళాలు లోపలికి రాకుండా అడ్డుకున్నాయి. దీంతో పోలీసులు హెలికాప్టర్లను రంగం లోకి దించారు. ఈ క్రమంలోనే 2 వారాలపాటు ఈ ఆపరే షన్ జరిగింది. ఈ క్రమంలోనే అపోలో క్విబోలాయ్.. ఆ ప్రాంగణంలోని ఓ బంకర్‌లో దాక్కున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్‌ను తీసుకువచ్చి.. అతడు భూమి లోపల ఉన్నట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే అపోలో నుంచి ప్రభు త్వానికి ఒక సమాచారం అందింది.